RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:21 హైదరాబాద్, బుధవారం, 2 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00

## పాశమైలారం ప్రమాద మృతుల కుటుంబాలకు కోటి పరిహారం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జులై 1: ఉమ్మడి రాష్ట్రంలో గానీ తెలంగాణ రాష్ట్రంలో గానీ ఇంత భారీ ప్రమాదం జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( అన్నారు. ఈరోజు (మంగళవారం) పాశమైలారం చేరుకున్న సీఎం.. ప్రమాదస్థలిని పరిశీలించి, ఈ ఘటనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పాశమైలారం ఘటన అనంతరం మంత్రులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మృతుల్ని తరలించడం, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడం వంటివి అధికారులు దగ్గరుండి మరీ చూసుకుంటున్నారన్నారు. ఈ ప్రమాదం చాలా మంది ప్రాణాలు బలిగొందని.. ప్రమాదం దురదృష్టకరమని ఆవేదన చెందారు.

దుర్ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించామని.. ప్రభుత్వ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రమాదంలో మృతులు.. క్షతగాత్రులు బీహార్, ఒడిశా, మధ్య ప్రదేశ్, ఆంధ్ర, తెలంగాణకు చెందిన వారు ఉన్నారన్నారు. ఈ ప్రమాదంలో 36 మంది ప్రాణాలు కోల్పోగా.. 17 మంది మిస్ అయ్యారని తెలిపారు. ఇంకా మరికొంతమంది ఆచూకీ లభించడం లేదన్నారు. ప్రమాద సమయంలో 143




మంది కార్మికులు ఉన్నారని.. ప్రమాదం అనంతరం 53 మంది ఆచూకీ తెలిసిందని సీఎం పేర్కొన్నారు. ఇంకా కొంతమంది శిథిలాల కింద ఉన్నారా.. లేక భయంతో ఎక్కడికైనా వెళ్ళిపోయారా అన్నది తెలియాల్సి ఉందని వెల్లడించారు.

సిగాచి పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన మృతులకు కోటి రూపాయల పరిహారం అందిస్తామని ప్రకటించారు. తీవ్ర గాయాలపాలైన వారికి, పని చేసుకోలేని స్థితిలో ఉన్న వారికి పది లక్షలు ఇస్తామన్నారు. స్వల్ప గాయాలు అయినవారికి ఐదు లక్షల రూపాయలు పరిహారం అందజేస్తామని తెలిపారు. క్షతగాత్రులకు వైద్య సహాయం ప్రభుత్వం, పరిశ్రమ వర్గాలు కలిసి అందిస్తామని చెప్పారు. ప్రమాదంపై ఒక కమిటీని వేసామని.. కమిటీ బాధ్యులను గుర్తించిన అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సీఎం అన్నారు.

పరిశ్రమలకు సూచనలు ఇచ్చే విధంగా, ఆ సూచనలను పరిశ్రమలు అమలు చేసే విధంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఫార్మా యజమానులు కార్మికుల భద్రతపై చర్యలు తీసుకోవాలని... అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధితుల పిల్ల చదువుల బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందని.. మృతదేహాలను సొంత గ్రామాలు తరలించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## శివకాశిలోని బాణసంచా కర్మాగారంలో పేలుడు.. నలుగురి సజీవ దహనం

**మరికొందరికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు**
**సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**
**ప్రమాద కారణాలపై దర్యాప్తు ప్రారంభం**



తమిళనాడులోని శివకాశిలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఉదయం ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.దేశవ్యాప్తంగా టపాసుల తయారీకి కేంద్రంగా ఉన్న శివకాశిలోని ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ఫ్యాక్టరీ ప్రాంగణంలో దట్టమైన పొగ, మంటలు అలుముకున్నాయి. ఏం జరిగిందో తెలుసుకునే లోపే నలుగురు కార్మికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. మరికొందరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ప్రస్తుతానికి ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ లేదా రసాయనాల మిశ్రమంలో జరిగిన పొరపాటు వల్ల పేలుడు జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అధికారులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. శివకాశిలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

## ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం

ములుగు: ములుగు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ( భారీగా నిధులు మంజూరు చేసింది. దేవాలయాల అభివృద్ధి కోసం రూ.1.42 కోట్లు మంజూరు చేసింది. మంత్రి సీతక్క విజ్ఞప్తితో నిధులు మంజూరయ్యాయి. సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1.42 కోట్లు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గోవిందరావు పేట మండలం బుస్సాపూర్ జానకి రామాలయానికి రూ.12 లక్షలు, కొత్తగూడ మండలం గుంజేడులోని ముసలమ్మ ఆలయానికి రూ. 50 లక్షలు మంజూరు చేసింది తెలంగాణ ప్రభుత్వం.






ములుగు మండలం జగ్గన్నపేట పుట్టా మల్లిఖార్జున స్వామి దేవాలయానికి రూ.30 లక్షలు, మల్లంపల్లిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, ములుగు పట్టణంలోని నాగేశ్వరస్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, రామాలయానికి రూ.10 లక్షలు మంజూరు చేసింది. త్వరలో టెండర్లు పిలిచి ఆలయ అభివృద్ధి పనులను నిర్వాహకులకు దేవదాయ శాఖ అధికారులు అప్పగించనున్నారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

హైదరాబాద్, జులై 01: ప్రముఖ ఇంద్రజాలికుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూశారు. ఇవాళ (మంగళవారం) ఖైరతాబాద్‌లోని స్వగృహంలో గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం పట్టాభిరామ్ వయస్సు 75 సంవత్సరాలు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. పట్టాభికి భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు.

1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లోనూ నటించారు.

దాదాపు అర్ధశతాబ్దంపాటు ఇంద్రజాలికుడిగా, సైకాలజిస్టుగా సమాజానికి సేవలందించారు పట్టాభిరామ్. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా సైతం పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం



అందుకున్నారు.

స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం..

ప్రముఖ ఇంద్రజాలికులు, హిప్నాటిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మృతిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆయన కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఇంద్రజాల ప్రదర్శనల ద్వారా వినోదాన్ని పంచడమే కాకుండా మూఢ నమ్మకాలు పారద్రోలేలా ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. వ్యక్తిత్వ వికాసంతోపాటు మనస్తత్వ శాస్త్రంపై ఆయన పలు రచనలు చేశారని వివరించారు. డా. పట్టాభిరామ్ కుటుంబానికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నా తరఫున ఎవరూ మాట్లాడొద్దు: డీకే శివకుమార్

కర్ణాటక (లో ముఖ్యమంత్రి మార్పు అంశం చర్చనీయాంశంగా మారింది. రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న డీకే శివకుమార్ ) సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మద్దతుగా 100 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీకే ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు.

“నా తరఫున ఎమ్మెల్యేలు మాట్లాడాలని కోరుకోవడం లేదు. 2028లో రాష్ట్రంలో జరిగే ఎన్నికలపైనే నేతల దృష్టి ఉండాలి. నేను తొలుత పార్టీ కార్యకర్తను. అన్నింటికంటే పార్టీనే ముఖ్యం. అధిష్ఠానం ఆదేశాలు, పార్టీ మ్యానిఫెస్టో ఆధారంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల్లో పనిచేయాలి. పార్టీలో ఎలాంటి వర్గాలు లేవు. మల్లికార్జున ఖర్గే నేతృత్వంలోని ఒక కాంగ్రెస్ మాత్రమే ఉంది” అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను బట్టి సీఎం కలను మరొకసారి వెనక్కి తీసుకున్నారని తెలుస్తోంది.

రాష్ట్రంలో నాయకత్వ మార్పులేదని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సూర్జేవాలా కూడా వెల్లడించారు. ఈ ఊహాగానాల వెనక భాజపా కుట్ర ఉందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు నిలిచిపోవాలని ఆ పార్టీ కోరుకుంటోందన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లో వినిపిస్తోన్న అసమ్మతి స్వరాల వేళ అధిష్ఠానం ఆయన్ను రాష్ట్రానికి పంపింది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ



నాయకత్వ మార్పు ఉండదని స్పష్టం చేశారు.

సిద్ధూకు లాటరీ తగిలింది..

రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతా ఓకే అని సూర్జేవాలా, డీకే ప్రకటించిన తరుణంలో ఓ వీడియో వెలుగులోకి వచ్చింది. అందులో సీనియర్ నేత బీఆర్ పాటిల్ ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడటం కనిపించింది. “సిద్ధరామయ్యకు లాటరీ తగిలింది. ఆయన్ను సోనియాగాంధీకి పరిచయం చేసింది నేను. ఆయన అదృష్టం బాగుండి సీఎం అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను సూర్జేవాలను కలిశాను. చెప్పాల్సిందంతా చెప్పాను. ఏం జరుగుతుందో చూద్దాం” అని ఫోన్ మాట్లాడారు. ఇప్పుడు ఇది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ట్రంప్ మాటలు సరికాదు.. అప్పుడు మోదీతో నేనూ ఉన్నాను

న్యూఢిల్లీ: భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని తాను ఆపానంటూ




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తోసిపుచ్చారు. అందులో వాస్తవం లేదన్నారు. న్యూయార్క్‌లోని ‘న్యూస్‌వీక్’కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జైశంకర్ మాట్లాడుతూ, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోనులో ప్రధాని మోదీతో మాట్లాడేటప్పుడు తాను అక్కడే ఉన్నానని, భారత్‌కు సంబంధించినంత వరకూ ట్రేడ్‌కూ, కాల్పుల విరమణకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.

‘మే 9వ తేదీ రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వాన్స్ ఫోను చేసినప్పుడు ప్రధానితో పాటు నేను కూడా ఉన్నాను. భారత్‌పై పాక్ పెద్దఎత్తున దాడి చేసే అవకాశం ఉందని వాన్స్ చెప్పారు. పాక్ దాడి చేస్తే దానికి దీటుగా సమాధానం ఇస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారు’ అని జైశంకర్ తెలిపారు. అదే రోజు రాత్రి భారత్‌పై పాక్ పెద్దఎత్తున దాడి చేసిందని, ఆ దాడులను భారత బలాలు అంతే వేగంగా, సమర్ధవంతంగా తిప్పికొట్టాయని వివరించారు.

# వివాదంలో రాయుడు మిలటరీ హోటల్

విశాఖపట్టణం, జూలై 1,

విశాఖపట్నం హైవే రోడ్డుపై ఓ మిలిటరీ హోటల్ తిరుమల శ్రీవారి ఆలయ గర్భగుడి నమూనాతో నిర్మించబడి ఉండటమే కాకుండా, జయ ? విజయలు, బంగారు వాకిలి, రాములవారి మెడ, కులశేఖర పడి లాంటి కీలక ప్రాంతాల నమూనాలతో సెట్ వేయడంపై కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోటల్ లో నాన్ వెజ్ వంటలు వడ్డించడంతో శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను కించపరచినట్లు భక్తులు మండిపడుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తిరుమల గర్భాలయ నమూనా.. అది కూడా హోటల్ రూపంలో? తిరుమల శ్రీవారి గర్భాలయం అంటే ప్రతి హిందువు గుండె లోతుల్లో భక్తితో నిలిచే పవిత్ర స్థలం. అలాంటి ఆలయ నమూనాను ఉపయోగించి ఓ హోటల్ నిర్మించడం, అందులో మాంసాహార వంటకాలను వడ్డించడం నిజంగా శ్రద్ధా సంపన్న భక్తుల మనసును కలచివేస్తోందన్నది అసలు ఆరోపణ. ఇది సాధారణ వ్యాపార చర్యగా కాకుండా, భక్తుల మత భావనలపై అవమానకరంగా ఉందంటూ భక్తులు మండిపడుతున్నారు. రాయుడు మిలిటరీ హోటల్ విశాఖపట్నం హైవే పక్కనే ఉన్న ఈ హోటల్ పేరు రాయుడు మిలిటరీ హోటల్. హోటల్ నిర్మాణం మొత్తం తిరుమల ఆలయ నిర్మాణ శైలిలోనే తీర్చిదిద్దబడినట్లు వైరల్ అవుతోంది. హోటల్ గేటు వద్ద జయ, విజయుల విగ్రహాలు, ఆలయ సుదర్శన చక్రం గుర్తులు, స్వామివారి మెడలో కనిపించే అలంకరణలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తీర్థక్షేత్ర గౌరవాన్ని వ్యాపారానికి వాడకూడదన్నది పలువురి భక్తుల వాదన. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం కేవలం ఆలయం ఒక్కటే కాదని, అది కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక కేంద్రం. అలాంటి గర్భాలయ నమూనాను ఓ మాంసాహార హోటల్ కు ఉపయోగించడమేంటని ప్రశ్నిస్తున్నారూ భక్తులు. ఇది భక్తుల మనోభావాలను గాయపరచడమే కాకుండా, తిరుమల ఆలయం గొప్పతనాన్ని, గౌరవాన్ని తక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీటీడీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్ ఈ హోటల్ వ్యవహారాన్ని గుర్తించిన తిరుపతికి చెందిన కిరణ్ రాయల్ అనే భక్తుడు తక్షణమే టీటీడీ ఈఓ, చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు. ఫోటోలు, వీడియోలతో సహా పూర్తి సమాచారం అందజేశారు. ఇదే కాకుండా హోటల్ ఎదుట నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించారు. తిరుమల గౌరవాన్ని ఈ స్థాయిలో తక్కువ చేస్తూ ఎవరు వ్యాపారం చేసినా సహించేది లేదని స్పష్టంగా హెచ్చరించారు ఇలా శ్రీవారి గర్భాలయ నమూనాలతో నాన్ వెజ్ హోటళ్లు పెరిగిపోతే ఇది భక్తుల మనోభావాలపై ఘాతుకమే అవుతుంది. దీని పట్ల చర్యలు తీసుకోకపోతే, రాయుడు హోటల్ ఎదుట భక్తులంతా పెద్ద సంఖ్యలో ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నామని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. ఆయన మాటలకు సోషల్ మీడియాలోను భారీ స్పందన లభిస్తోంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి టీటీడీ దృష్టి పెట్టాలని కిరణ్ రాయల్ అభిప్రాయపడుతున్నారు. కిరణ్ రాయల్ చేసిన ఫిర్యాదులో మరో కీలక అంశం ఉందని కొందరు భక్తులు వాదిస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విజిలెన్స్ స్పెషల్ వింగ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయ నమూనాలు, గుర్తులు ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో పర్యవేక్షించే ప్రత్యేక బృందం అవసరం అన్నది ఆయన అభిప్రాయం. మండిపడుతున్న భక్తులు ఈ ఘటనపై సోషల్ మీడియా ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి ప్రతిష్ఠను బిజినెస్‌కు వాడుకోవడం ఎంతవరకు న్యాయం? ఇది కేవలం అలంకరణ కాదు.. మతసంబంధిత గౌరవాన్ని తృణప్రాయంగా తీసుకునే చర్య అంటూ స్పందిస్తున్నారు. కొన్ని సంఘాలు ఇప్పటికే హోటల్ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటివి ఒకసారి తలెత్తితే భవిష్యత్‌లో మరిన్ని ఉదంతాలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందుకే టీటీడీ ఈ విషయంలో తక్షణమే స్పందించి, న్యాయపరంగా, పరిపాలనా పరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. తిరుమల గర్భాలయ నమూనా పేరుతో మాంసాహార హోటల్ నడిపిన వ్యవహారం పునరావృతం కాకుండా.. టీటీడీ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. మొత్తం మీద ఈ విషయంపై టీటీడీ దృష్టి సారించినట్లు సమాచారం. అయితే చివరగా కొసమెరుపు ఏమిటంటే.. భక్తి కొద్ది ఆ నమూనాను తయారు చేసి ఉండవచ్చని, మరికొందరు నెటిజన్స్ హోటల్ యాజమాన్యానికి మద్దతుగా కామెంట్స్ చేయడం విశేషం

# బనకచర్లకు బ్రేక్...

కర్నూలు, జూలై 1,

బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి షాక్ తగిలింది. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. అలాగే ఏపీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. 3000 టీఎంసీల గోదావరి జలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీలు ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది. పోలవరం – బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు కావాల్సిన పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నారని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది.బనకచర్ల ప్రాజెక్టు లో నీటి నిల్వపై కేంద్ర ప్రభుత్వంతో అధ్యయనం చేయించడం సహా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు, పర్యావరణంపై ఏ మేరకు ప్రభావం పడుతుందనే దానిపై అంచనా వేసిన తర్వాతే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం సాయంతో వరద నీటి లభ్యతపై అధ్యయనం చేయాలని సూచించింది. అలాగే గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీపై సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది.సముద్రంలో వృథాగా కలిసే గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. గోదావరి నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని.. ఇందులో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు కలుగుతుందని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తున్నారు. సముద్రంలో వృథాగా కలిసే మిగులు జలాలను రెండు రాష్ట్రాలూ ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రూ. 80,000 కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్, పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నారని.. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగిస్తుందని అభ్యంతరం తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది.

# కొత్త ఎమ్మెల్యేలకు ఫుల్ క్లాస్

విజయవాడ, జూలై 1,

రాబోయే 2029 ఎన్నికలకు టీడీపీ ఇప్పుటి నుంచే రెడీ అవుతోందా? పదే పదే నేతలతో సమావేశాలు అందుకేనా? ఓ వైపు సర్వేలు.. మరోవైపు సమావేశాలు పెట్టి హెచ్చరికల వెనుక కారణం అదేనా? కొందరు నేతలు తీరు మారడం లేదా? అందులో పాతవారితోపాటు కొత్తవారు ఉన్నారా? పార్టీ ఆఫీసులో ఆదివారం జరిగిన సమావేశానికి 56 మంది డుమ్మా కొట్టడంపై ఆయా నేతలు సీఎం చంద్రబాబు లిస్టులో ఉన్నట్టేనా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో దాదాపు ఏడు గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం.. సాయంత్రం 6 గంటలకు సాగింది. ఏడాది పాలన గురించి నేతలు, కార్యకర్తలకు వివరిస్తూనే.. అమలు చేసినవాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యర్థుల వ్యూహాలు.. గతంలో జరిగిన కొన్ని పరిణామాలను వివరించారు. సుమారు రెండు గంటలు మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు చురకలు అంటించారు. రాబోయే రెండు, మూడు దశాబ్దాల నాటికి అవసరమైన నాయకత్వాన్ని తీసుకురావాలనే ఆలోచనతో అవకాశం ఇచ్చానని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పని చేయకుండా సలహాలకే పరిమితమైన ఎమ్మెల్యేలు రాబోయేది కష్టకాలమని స్పష్టంగా చెప్పేశారు. నిత్యం ప్రజల్లో ఉండి వారి మద్దతు ఉన్నవారికే పదవులైనా, టికెట్లయినా ఇస్తామని మరోసారి క్లారిటీ ఇచ్చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సర్వేలను విశ్లేషించి బేరీజు వేస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. రోజుకు నలుగురు ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మాట్లాడుతున్నానని వెల్లడించారు. మీరు చెప్పింది వింటానని, తాను సలహాలు ఇస్తానని అన్నారు సీఎం చంద్రబాబు. నేతలు మారితే ఓకేనని.. మారకుంటే ఆ విధంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కాస్త నవ్వుతూ సున్నితంగా హెచ్చరించారు. ఎలాంటి మొహమాటానికి తావు లేదని తేల్చి చెప్పేశారు. కేవలం ఎమ్మెల్యేలకు మాత్రమేకాదని, సొంత నియోజకవర్గంలో ఎవరు తప్పుచేసినా పక్కన పెడతానని అన్నారు. ఇప్పుడు గెలిచిన వాళ్లు మళ్లీ మళ్లీ గెలవాలన్నదే నా ఆశ అని, పార్టీలో నేతలంతా ఆ విధంగా ఆలోచన చేయాలని సూచన చేశారు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలుస్తామనే ధీమా వద్దని, గత ఎన్నికల్లో ఎక్కువ ఖర్చు పెట్టిన వాళు కేవలం 11 సీట్లకు పరిమితమయ్యారని గుర్తు చేశారు. సమావేశానికి గైర్హాజరు కావడానికి కారణాలు తెలుసుకున్నారు అధినేత చంద్రబాబు. కొందరు విదేశీ పర్యటనలని చెప్పారు. మరికొందరు దేవుడి దర్శనానికి వెళ్తున్నామని సమాధానం ఇచ్చారని వివరించారు. నేతలు నియోజకవర్గాల ప్రజలకు దూరంగా ఉండటం సరికాదన్నారు. ఆహ్వానితుల్లో 56 మంది హాజరుకాలేక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. ఆదివారం సమావేశానికి ఎంతమంది వచ్చారు? సంతకాలు పెట్టి ఎంతమంది వెళ్లారు? చివరివరకు ఎంతమంది ఉన్నారో తన వద్ద జాబితా ఉందని హెచ్చరించారు. పార్టీ కార్యక్రమాలకు రానివారు నియోజకవర్గాల్లో ఏం తిరుగుతారు? ఏం పని చేస్తారని మండిపడ్డారు. మొత్తానికి కొందరు నేతలకు అధినేత రెండో హెచ్చరిక ఇచ్చారని అంటున్నారు.

# కంగువలో పాఠశాల భవనాలకు ప్రారంభించిన మంత్రి కొండపల్లి

విజయనగరం

విజయనగరం జిల్లా గజపతినగరం మండలం కెంగువ గ్రామంలో, ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన పి 4 విదానం లో రౌండ్ టేబుల్ ఇండియా , 55 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాథమికోన్నత పాఠశాల భవనాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేసారు . ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ , కెంగువ లో విద్యార్థులు పడుతున్న బాదలు , ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తాను ఎలాగైనా వారి సమస్య పరిష్కరించాలనే లక్ష్యం తో రౌండ్ టేబుల్ 77 కు చెందిన వ్యక్తులతో మాట్లాడి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు . ఈ భవనాలు నిర్మాణం చేపట్టడం బావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# శివకాశిలో పేలుడు.. ఐదుగురు మృతి

చెన్నై

తమిళనాడులోని శివకాశిలో భారీ పేలుడు చోటు చేసుకుంది. బాణసంచా గోడౌన్లో మంటలు చెలరేగి పేలుడు జరగడంతో ఇద్దరు మహిళలతో సహా ఐదుగురు వర్కర్లు మరణించారు. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# పాయకరావుపేట బీసీ బాలికల హాస్టల్ ను తనిఖీ చేసిన మంత్రి అనిత

అనకాపల్లి

అనకాపల్లి జిల్లా పాయ కరావుపేటలోని బీసీ బాలికల కాలేజ్ హాస్టల్ ను హోం మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల యోగక్షే మాలను అడిగి తెలుసుకున్న మంత్రి, హాస్టల్ లోని సమస్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు లేకపోవడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ కూడా గైర్హాజరు కావడం తో మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి, ఆహార నాణ్యత తక్కువగా ఉండడంతో అధికా రులపై సీరియస్ అయ్యారు. మెను లో ఉన్న పదార్థాలను సరైన విధంగా అమలు చేయకపోవడాన్ని గుర్తించారు. ప్రభుత్వ హాస్టల్స్ లో కూడా సన్న బియ్యాన్ని వాడాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత విద్యార్థులను ధైర్యంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తక్షణమే హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హాస్టల్ పై సమగ్ర విచారణ జరిపి, రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి అనిత ఆదేశించారు.

# పాయకరావుపేటలో మంత్రి అనిత పర్యటన

అనకాపల్లి పాయకరావుపేట నియోజకవర్గం,కోటఉరట్ల మండలంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. హోం మంత్రికి బాపిరాజు కొత్తపల్లి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు. తరువాత మంత్రి బి.కె పల్లిలో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజులు చేసారు. గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. బి.కె పల్లి గ్రామంలో ఫించన్ లు పంపిణీ చేసారు.

ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు, కాలువలను ప్రారంభించారు.హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ బి.కె పల్లి అభివృద్ధి కోసం సర్పంచ్ లింగంనాయుడు ఎంతో కృషి చేస్తున్నారు. తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఎన్డియే పాలనలో గ్రామ సర్పంచ్ లకు పునరుజ్జీవనం వచ్చింది. ఒకటో తేది ఉదయమే ఇంటింటికి ఫించన్ లు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో ఫించన్ పేరుతో ఏమీ చేసారో ప్రజలకు తెలుసని అన్నారు.రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా,సకాలంలో ఫించన్ లు ఇస్తున్నాం. ఒకటో తేది ఆదివారం వస్తే,ముందు రోజే ఫించన్ లు ఇస్తున్నాం. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఉచిత బస్సు కూడా ఆగస్టు 15 నుండి అమల్లోకి వస్తుంది. తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉన్నా ఇస్తున్నాం. సంవత్సర కాలంలోనే బి.కె పల్లి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. గత ఐదు సంవత్సరాలు జల్లూరు బ్రిడ్జిని ఎవ్వరు పట్టించుకోలేదు? ఎన్డియే పాలనలో జల్లూరు బ్రిడ్జిని ప్రారంభించాం. వందూరు బ్రిడ్జ్ కూడా త్వరలోనే పూర్తి అవుతుంది. పాయకరావుపేట నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయి. కోటఉరట్ల మండలంలో కూడా ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ వచ్చేలా ఆలోచన చేస్తున్నాం. టాయ్ పార్క్ కోసం నావంతు ప్రయత్నం చేస్తున్నాను. టాయ్ పార్క్ వస్తే 25 వేల మంది మహిళలకు ఉద్యోగాలు రానున్నాయి. అత్యధిక మెజార్టీతో గెలిపించిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నాయపి అన్నారు.

భారత శక్తి

VOICE OF INDIAN

# కో లివింగ్ వల్ల నేరాలు పెరుగుతున్నాయా,

తెలుగు రాష్ట్రాల్లో కో లివింగ్ కల్చర్‌పై ఆందోళన వ్యక్తమౌతోంది,అమెరికా, కెనడా లాంటి దేశాల్లో కో లివింగ్‌కు, హైదరాబాద్, బెంగళూరు, భారత్‌లోని ఇతర నగరాల్లో కో లివింగ్‌కు తేడా ఏంటి?భారత్‌లాంటి దేశాల్లో ఒకప్పుడు పరిచయంలేని అమ్మాయిలు, అబ్బాయిలు రోడ్డు మీదో, ఇంకెక్కడైనా బహిరంగ ప్రాంతాల్లోనో కలిసి కనిపించడాన్నే తప్పుగా భావించేవారు.కో ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చదువుకున్నా...అమ్మాయిలు, అబ్బాయిల మధ్య స్నేహానికి, కలిసి తిరగడానికి సమాజం ఓ విభజన రేఖను ఏర్పరిచింది. ఆ పరిధిలోనే మనుషుల ఆలోచనా విధానం ఉండేది.కానీ కాలక్రమేణా పరిస్థితులు మారాయి. దిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ సిటీల్లో జీవన విధానంలో మార్పులొచ్చాయి. ఐటీ రంగం విస్తృతితో గతంలోలా ఆడ, మగ మధ్య పెద్దగా భేదాలుండటం లేదు. ఒకేచోట కలిసి పని చేయాల్సి రావడం, యువతీ యువకుల ఉద్యోగ విధులు ఒకే తరహాలో ఉండడంతో వారి ఆలోచనా విధానంలోనూ మార్పులొచ్చాయి.ఆఫీసు అవసరాల రీత్యా కలివిడిగా ఉండడం తప్పనిసరైంది. అదే సంస్కృతి జీవన విధానంలోనూ ప్రతిబింబిస్తోంది రెండు దశాబ్దాలుగా సామాజికపరంగా వచ్చిన మార్పు ఇదైతే, అదే సమయంలో ఓ మోస్తరు పట్టణాల నుంచి భారీ నగరాల దాకా అన్నిచోట్లా భారీ స్థాయిలో పెరిగిన జీవన వ్యయం.. జీవన విధానాలపై పెను ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యం నుంచి ఆవిర్భవించిందే కో లివింగ్ కల్చర్.రక్తసంబంధం, బంధుత్వం, వివాహ బంధం వంటివేవీ లేని ఓ అమ్మాయి లేదా అబ్బాయి, కొందరమ్మాయిలు లేదా అబ్బాయిలు ఒకే ఇంట్లో కలిసి ఉండడమే కో లివింగ్.ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు కలిసి ఉన్నట్లుగా, ఇద్దరు ముగ్గురు అబ్బాయిలు కలిసి ఉన్నట్లుగానే, ముగ్గురు నలుగురు అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉండటం అత్యంత సహజమని, దాన్ని శారీరక సంబంధాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని కో లివింగ్ సంస్కృతి గురించి తెలిసిన వాళ్లు అంటున్నారు.కలిసి ఉన్నంత మాత్రాన వారు శారీరక సంబంధాలు ఏర్పరుచుకుంటారన్న భావన సరికాదని, ఒకవేళ అలా ఏర్పరుచుకున్నా అది వ్యక్తిగత విషయంగా చూడాలని వారు అంటున్నారు.అయితే, పెళ్లి కాని అమ్మాయి, అబ్బాయి ఒక ఇంట్లో కలిసి ఉండడం తప్పన్న అభిప్రాయం మన సమాజంలో ఉంటుంది. ఈ కోణంలో చూసి, ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని వీహెచ్ కోరారు.పెళ్లిచేసుకుని విడిపోవడం కన్నా, ఒక చోట కొంతకాలం కలిసి జీవించడం ద్వారా వివాహ బంధంలోకి అడుగుపెట్టాలా లేదా అన్నదానిపై నిర్ణయం తీసుకోవచ్చని భావించేవారు, హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్‌ల వంటి ఖర్చులు భరించలేనివారు కో లివింగ్ స్పేసెస్‌కు ప్రాధాన్యమిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ సహా అనేక ప్రాంతాల్లో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లు, బాయ్స్ పీజీలకు చాలా డిమాండ్ ఉంటుంది. ఇలాంటి నివాస సదుపాయాలు అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా ఉంటాయి. వాళ్లు వెచ్చించగలిగే మొత్తాన్ని బట్టి సౌకర్యాలు అందిస్తుంటారు.యువతీ యువకులు, స్టూడెంట్లు, ఉద్యోగాలు చేసేవారు పీజీల్లో ఉండేందుకు ఎక్కువగా మొగ్గు చూపిస్తారు. భోజన సదుపాయంతో పాటు పీజీల్లో భద్రత ఉంటుందని భావించడం దీనికి మరో కారణం.అయితే పీజీల్లో ఉండడం ఇష్టం లేనివారు, మరింత సౌకర్యవంతంగా ఉండాలని భావించే కొందరు... ముగ్గురు, నలుగురు కలిసి సొంతంగా గదులు అద్దెకు తీసుకుని ఉంటుంటారు.ఇవి కాకుండా ఇప్పుడు కొత్తగా వ్యాప్తి చెందుతున్న సంస్కృతి కో లివింగ్.వారు ఒకే ఇంట్లో నివసించడానికి వీలుగా అవసరమైన సదుపాయాలను నిర్వాహకులు కల్పిస్తారు. ఇది సరైన విధానం కాదని, నేరాలు పెరిగే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు.సైబరాబాద్ కేంద్రంగా ఈ సంస్కృతి విస్తరించిందని వీహెచ్ చెబుతున్నారు. ఐటీ రంగం ప్రభావం హైటెక్‌సిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గడచిన 20ఏళ్లుగా బాగా పెరిగింది. రియల్ ఎస్టేట్ ప్రభావంతో ఇళ్ల స్థలాల ధరలు, ఇళ్ల ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి హైటెక్ సిటీ చుట్టుపక్కల పీజీల సంఖ్యా బాగా పెరిగింది. అయితే పీజీలు సౌకర్యవంతం కాదని భావించేవారికి, స్థోమత ఉన్నవారికి, ఇంట్లోనే ఉంటున్నామన్న భావన కల్పించడానికి, మరింత మెరుగైన సౌకర్యాలతో కో లివింగ్ హాస్టళ్లు అందుబాటులోకొచ్చాయి. లగ్జరీ హోటళ్లలో దొరికే సౌకర్యాలు, సేవలను ఈ పీజీల్లో కల్పిస్తున్నారు."ఆఫీసులో కొంచెం లైక్‌మైండెడ్ అనుకున్న వాళ్లమంతా కలిసి ఒకే ఇల్లులాంటి స్పేస్‌లో ఉండటం బాగుంది. ఖర్చులూ కలిసొస్తాయి. బయట ఎక్కడో హాస్టల్లోనో, రూమ్ తీసుకుని ఒంటరిగానో ఉంటున్నామన్న ఫీలింగ్ కూడా ఉండదు" అని వరంగల్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో తన స్నేహితులతో కలిసి ఒక ఫ్లాట్‌లో ఉంటున్న ఓ యువతి చెప్పారు. ఆమె తన పేరు ప్రచురించడానికి ఇష్టపడలేదు.పెద్దగా ఖర్చుపెట్టే ఆర్థిక స్థోమత లేనివారికీ ఇది సదుపాయంగా ఉంది. కొందరు భోజన సదుపాయం కల్పిస్తుంటే మరికొందరు కామన్ కిచెన్, కామన్ లివింగ్ రూమ్, సెపరేట్ బెడ్‌రూంలో ఆడా, మగా ఒకే చోట నివసించే సదుపాయం కల్పిస్తున్నారు..భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి చదువు, ఉద్యోగాల కోసం అమెరికా, కెనడా వంటి దేశాలకు వెళ్లేవారు ఇలా కో లివింగ్‌కే ప్రాధాన్యం ఇస్తారు. స్వదేశంలో ఉన్న పరిచయంతో పాటు, ఒకే దేశం, ఒకే ప్రాంతానికి చెందిన వాళ్లమన్న భావన కోసం, ఆర్థిక భారం తగ్గించుకోవడం కోసం నలుగురు లేదా ఐదుగురు అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉంటుంటారు.

# శ్రీశైలం లడ్డూ లో బొద్దింక బయటపడ్డ కుట్ర కోణం

అమరావతి

శ్రీశైలం లడ్డూ ప్రసాదంలో బొద్దింక వచ్చిందన్న ఆరోపణల వెనుక కుట్ర బట్టబయలు అయింది. దేవస్థానం సీసీ టీవీ ఫుటేజీ పరిశీలనతో కుట్ర కోణం వెలుగులోని వచ్చింది. శ్రీశైలం దేవస్థానంపై దుష్ప్రచారం చేసేలా కుట్రకు పాల్పడ్డారని ప్రభుత్వానికి ఈవో నివేదిక ఇచ్చచారు. లడ్డూ ప్రసాదం విషయంలో కుట్రకు పాల్పడ్డ అంశంపై ప్రభుత్వం సీరియస్ అయింది. వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. సున్నితమైన అంశాల్లో రెచ్చగొట్టే విధంగా కుట్రలకు పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం స్పష్టం చేసింది. కుట్రలకు పాల్పడిన వారినే కాకుండా.. వారి వెనుక ఎవరున్నారనే అంశం పైనా ఆరా తీయాలని స్పష్టం చేసింది. లడ్డూ ప్రసాదంలో బొద్దికంటూ కావలికి చెందిన శరస్ చంద్ర కుట్రపూరితంగా గొడవకు దిగాడు. ఈ కుట్రపై శ్రీశైలం పోలీసులకు ఈవో ఫిర్యాదు చేసాడు.

శ్రీశైలం ఈవో నివేదిక:

లడ్డూ ప్రసాదంలో బొద్దింక లేదు...కావాలని ఓ మిడతను చొప్పించారు.

సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన ద్వారా లడ్డూ ప్రసాదంలో బొద్దింక అంశం వెనుక కుట్ర ఉందని తేలిందని ఈవో నివేదికలో పేర్కొన్నారు. లడ్డూలు కొనుగోలు చేసి అందులో మిడతను పెట్టినట్టు ఆధారాలు లభ్యం అయ్యాయి. మిడతను కలిపిన లడ్డూ ప్రసాదాన్ని చూపుతూ బొద్దింక వచ్చిందంటూ గొడవ పెట్టుకున్నట్టు గుర్తించాం. ఫిర్యాదు చేసిన వ్యక్తి గొడవ పడుతుంటే అతనితో పాటు ఉన్న వేరే వ్యక్తులు సెల్ ఫోన్లల్లో రికార్డు చేశారు. సెల్ ఫోన్లను ముందుగానే అందుబాటులో ఉంచుకోవడం.. ముందుగా ప్రసాదం కొనుగోలు చేసిన దాంట్లో మిడతను చొప్పించినట్టుగా సీసీ టీవీ కెమెరాల పరిశీలనతో అర్థమైందని అయన పేర్కొన్నారు.

# వైభవంగా వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం

విశాఖపట్నం

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

తిరుమల

తిరుమలలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారి దర్శనం కోసం కాలినడకన పాదయాత్రగా వచ్చి తలనీలాలు సమర్పించాను. స్వామి వారి ఆశీర్వాదం అందరికి ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ సపోర్ట్ తో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి వైపు అడుగులేస్తుంది. రాయలసీమలో నీరు పాలించాలని సీఎం కృషి చేస్తున్నారు. పోలవరం - మడకచర్ల ప్రాజెక్టు పూర్తి కావడానికి స్వామి వారి ఆశీస్సులు కావాలని కోరుకున్నానని అన్నారు.

# కాకినాడ శరవణ ఆధ్వర్యంలో జేఎన్టీయూకేలో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

ఇవాళ ప్రపంచ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రాణం పోసే వైద్యుడు దైవంతో సమానమని అందుకే వైద్యో నారాయణో హరి అన్నారని పలువురు వక్తలు కొనియాడారు. వైద్యులను సత్కరించారు. నేషనల్ డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా అలయెన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఏజెఐజఐ క్యాంపస్లోని డిస్పెన్సరీలోఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా అలై. డా. డి.వి.వి. సత్యనారాయణ, డా. ఎన్. సుదీప్తి, చార్టర్డ్ అకౌంటెంట్ అలై. నంబూరి సతీష్ గార్లను శాలువా, స్మృతి చిహ్నాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నారావు నిర్వహించగా, క్లబ్ సభ్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నారావు డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ల సేవలను అభినందిస్తూ వారి పాత్రను ప్రశంసించారు. అలై. డా. డి.వి.వి. సత్యనారాయణ ధన్యవాదాలు తెలుపుతూ వైద్య వృత్తిలో నిబద్ధత అవసరమని పేర్కొన్నారు. డా. ఎన్. సుదీప్తి ఆరోగ్య సూత్రాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియచేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ అలై. నంబూరి సతీష్ మాట్లాడుతూ ఆర్థిక పారదర్శకతలో అంల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ అలై. యాదవిలి మురళీధర్, పూర్వ గవర్నర్ అలై. కోవ్వూరి మునిరెడ్డి గారు క్లబ్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అలై. సి.హచ్. కుతుంబరావు, అలై. యల్లా పద్మ, అలై. కుడిపూడి వెంకటేశ్వరరావు, అలై. చిత్తూరి వీరవర ప్రసాద్, అలై. కోల సాయిబాబా, అలై. డి.ఎల్. శాస్త్రి, అలై. గోపీ కృష్ణ, జేఎన్టీయూకే డిస్పెన్సరీ సిబ్బంది శిరోమణి బొద్దుకొళ్ల, వసుంధర, ఫార్మసిస్ట్ పి. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# యాక్షన్ లోకి దువ్వాడ శ్రీ వాణి

శ్రీకాకుళం, జూలై 1,



శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో దువ్వాడ కుటుంబం పేరు మార్మోగకుండా ఉండదు. కొన్ని నెలల క్రితం వరకూ దువ్వాడ శ్రీనివాస్, ఆయన భార్య దువ్వాడ వాణి, వేరే పక్కన వార్తల్లో నిలిచిన మాధురి.. ఈ ముగ్గురి పేర్ల చుట్టూ నిత్యం చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మాధురితో దువ్వాడ శ్రీనివాస్ పెళ్లి వార్త బయటకు వచ్చాక, దువ్వాడ వాణి ఎమోషనల్‌గా స్పందించి దీక్ష చేపడుతున్నారని అనుకుంటే పొరపాటే. అయితే ఫ్యామిలీ వివాదం సమయంలో వాణి చేసిన మాటలు ఎంత సంచలనంగా మారాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయినా కాలం గడిచింది, రాజకీయాలు నిశ్శబ్దంగా మారాయి. అయితే ఇప్పుడు అదే వాణి.. మళ్లీ ఒక బిగ్ యాక్షన్‌కు సిద్ధమవుతున్నారు. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఇప్పుడు దువ్వాడ వాణి ఏం చేయబోతున్నారు అంటే.. ఆమె ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతున్నారు. రాజకీయంగా పునరుజ్జీవించేందుకు కాదు, ప్రజాప్రయోజనాల కోసం. టెక్కలి మండలంలోని సర్పంచ్‌ల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, తన నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె ప్రకటించారు. దివ్వెల మాధురితో దువ్వాడ శ్రీనివాస్ వివాహం జరిగినప్పటికీ, వాణి మాత్రం రాజకీయాల్లో నిలబడటం, పబ్లిక్ ఫోరమ్స్‌లో తన హక్కును వినిపించుకోవడం ఆపలేదు. ఒక మహిళగా, ఒక నాయకురాలిగా ఆమె తన స్థానం కోల్పోకుండా ముందుకెళ్తుండటం గమనార్హం. ప్రస్తుతం వాణి టెక్కలి జెడ్పీటీసీగా కొనసాగుతుండగా, పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో, సర్పంచ్‌లు చేస్తున్న అభివృద్ధి పనులను అధికారులు అడ్డుకుంటున్నారని, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తున్నారని, నిధులు విడుదల చేయడంలో అన్యాయం జరుగుతోందని, మౌలిక వసతుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, ఆమె వాదిస్తున్నారు. టెక్కలిలోని ప్రధాన పంచాయతీలో పారిశుద్ధ్యం దారుణంగా ఉందని, 196 హుదూద్ ఇళ్లకు ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవని వాపోయారు. ఈ పరిస్థితుల్లో అధికారులు స్పందించకపోతే, తాను టెక్కలిలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు. దీనిపై వాణి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టెక్కలి నియోజకవర్గం నుంచే కాక, జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. మరీ ముఖ్యంగా ఆమె గతంలోని వ్యక్తిగత సంఘటనలు.. దువ్వాడ శ్రీనివాస్, మాధురితో వివాహం అంశాలు పక్కన పెట్టుకొని, ఇప్పుడు పూర్తిగా ప్రజాప్రయోజనాల కోసం బాటపడినట్టు కనిపిస్తుండటమే చర్చనీయాంశంగా మారింది. వైసీపీ నేతలుగా దువ్వాడ శ్రీనివాస్, వాణిలకు గతంలో మంచి ప్రజాదరణ ఉండేది. అయితే వ్యక్తిగత విభేదాల కారణంగా ఇద్దరూ వేర్వేరుగా రాజకీయంగా కొనసాగుతున్నారు. ఇప్పుడు వాణి తిరిగి రాజకీయంగా పట్టు సాధించేందుకు ప్రజల సమస్యలను ముందుకు తెచ్చి పోరాట పథకంలోకి వెళ్లినట్టు కనిపిస్తోంది. ప్రజలే ఈ వ్యవహారాన్ని ఎలా స్వీకరిస్తారన్నది వేచి చూడాలి. దివ్వెల మాధురితో దువ్వాడ శ్రీనివాస్ పెళ్లి వ్యవహారం వల్ల రాజకీయంగా ఆమె నష్టపోయారా? లేక అదే సంఘటన ఆమెను మరింత బలంగా మార్చిందా? అన్న ప్రశ్నలకు సమాధానం ఈ ఆమరణ దీక్షతో తేలే అవకాశం ఉంది. ఒకవేళ వాణి దీక్షతో ఏదైనా సమస్య పరిష్కార దిశలో కదలిక వస్తే, అది ఆమెకు రాజకీయంగా మరింత ఊపిరిగా మారనుంది

# పొలిటికల్ కేసు స్టడీగా రావెల స్టోరీ

గుంటూరు, జూలై 1,

ఆంధ్రప్రదేశ్ లో 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూటమి పార్టీల నుంచి అనేక మంది కొత్త వారు ఎన్నికయ్యారు. దాదాపు ఎనభై మందికి పైగా ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన వారున్నారు. అయితే వీరు మాజీ మంత్రి రావెల కిశోర్ బాబును చూసి నేర్చుకోవాలి. అలాగే తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన వారు సయితం రావెల కిశోర్ బాబును చూసి తమ నడవడికను మార్చుకోవాలి. ఎందుకంటే రావెల కిశోర్ బాబు రాజకీయ జీవితం కొత్తతరం నేతలకు ఒక పాఠంగా చెప్పొచ్చు. ఎలా ఉండకూడదో ఆయనను చూసి నేర్చుకోవాలి. గెలుపు తర్వాత గర్వం తలెకెక్కితే రావెలకు పట్టిన గతి భవిష్యత్ లో పట్టక తప్పదన్నది ఆయనను చూసి నేర్చుకోవాలి. 2014లో రావెల కిశోర్ బాబు రాజకీయ రంగంలోకి కాలు మోపారు. మచి టైం చూసుకుని ఐఆర్ఎస్ అధికారిగా ఉన్నప్పటికీ సామాజికవర్గం కోణంలో రావడంతోనే తెలుగుదేశం పార్టీలో చేరి ప్రత్తిపాడు టిక్కెట్ ను కొట్టేశారు. తొలి ఎన్నికలోనే గెలుపు రుచి చూశాడు. దానికి తోడు ఐఆర్ఎస్ మాజీ అధికారి కావడంతో 2014మంత్రివర్గంలో చంద్రబాబు రావెల కిశోర్ బాబుకు తన కేబినెట్ లో చోటు కల్పించారు. కుదురుగా ఉండాల్సిన రావెల గెలుపు తర్వాత మైండ్ సెట్ మారిపోయింది. ఇక నియోజకవర్గంలో తనకు తిరుగు లేదని భావించారు. కార్యకర్తలు తన వెంట తిరుగుతుండటాన్ని బలహీనతగా భావించి కష్టాలను కొని తెచ్చుకున్నారు. ఫలితంగా మంత్రి పదవిని పోగొట్టుకున్నారు. 2019 ఎన్నికలకు ముందు జనసేన పార్టీలో చేరి మళ్లీ ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి చేరి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. తర్వాత 2022 లలో భారతీయ జనతా పార్టీలో చేరారు. తర్వాత 2024 ఎన్నికలకు ముందు రావెల కిశోర్ బాబు బీజేపీకి రాజీనామాచేసి వైసీపీలో చేరిపోయారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏపీ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. 2024లో వైసీపీ ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన కనిపించడం లేదు. వైసీపీకి కూడా రాజీనామా చేశారు. ఇలా దాదాపు అన్నిపార్టీలను చుట్టివచ్చిన రావెల కిశోర్ బాబు 2014 లో ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన వేసినతప్పటుడుగులతో ఇప్పటి వరకూతిరిగి కోలేదు. ఆయన కెరీర్ ఫస్ట్ టైం ఎమ్మెల్యేలకు కేస్ స్టడీస్ గా చెప్పాలి.

# ఆళ్ల నానికి అండ ఎవరు...

ఏలూరు, జూలై 1



మాజీ మంత్రి ఆళ్లనాని తెలుగుదేశం పార్టీలో చేరి కొన్ని నెలలవుతుంది. అయినా సరే తెలుగు తమ్ముళ్లు మత్రం ఆయనను తమ నేతగా పరిగణించడం లేదు. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆళ్ల నానికి ఆహ్వానం లేదు. ఇంతోటి దానికి పార్టీ మారడం ఎందుకు? టీడీపీలో చేరడం ఎందుకు ? అని నాని అనుచరులే ప్రశ్నిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఆళ్ల నాని అనుచరులుగా ఉన్న వారిని కూడా టీడీపీ కార్యాలయం దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదట. ఏలూరు నియోజకవర్గం నేతలు ఎంతగా వ్యతిరేకిస్తున్నారో ఇప్పటికే ఆళ్ల నానికి అర్థమయి ఉంటుంది. అయితే ఆళ్ల నాని పార్టీని ఎందుకు వీడినట్లు? జగన్ ఇచ్చిన ప్రాధాన్యతను మరిచి అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళ్లింది ఎందుకు? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి.నిజానికి కి ఆళ్లనానికి ఇప్పటికిప్పుడు పార్టీ మారాల్సిన అవసరం లేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం చర్యలకు కూడా దిగదు. ఎందుకంటే ఆయన సామాజికవర్గంతో పాటు ఆళ్లనాని అధికారంలో ఉన్నప్పుడు కూడా వివాదాలకు దూరంగా ఉండటమే కారణం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంచి పదవులే లభించాయి. అసలు ఆళ్లనానిని ఎమ్మెల్సీ చేసింది జగన్. తర్వాత 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత తొలి మంత్రివర్గంలోనే కీలకమైన వైద్య ఆరోగ్యశాఖను అప్పగించడమే కాకుండా ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా అప్పగించారు. రెండో విడత విస్తరణలో మాత్రం ఆళ్ల నాని మంత్రి పదవిని కొనసాగించకపోవడంతో కొంత అసంతృప్తికి గురయ్యారు.అందువల్లనే పార్టీ మారినట్లు అనిపిస్తుందని భావించాల్సి వస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆళ్ల నానికి ఏలూరు జిల్లాలో కూడా కీలక బాధ్యతలను జగన్ అప్పగించారు. కాపు సామాజికవర్గం నేత కావడంతో మంచి ప్రయారిటీ ఇచ్చారు. అయితే అదే అదనుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు పెట్టించడంలో ఆళ్ల నాని అత్యుత్సాహం చూపించారన్న విమర్శలున్నాయి. అయితే అది దిగువ స్థాయి నేతలపైనేనని అంటారు. ఆళ్ల నాని టీడీపీలో చేరే సమయంలోనే అనేక మంది అభ్యంతరాలు నేరుగా అధినాయకత్వానికి తమ అసంతృప్తిని తెలియజేశారు. అయినా నాయకత్వం అనేక అవసరాల దృష్ట్యా నాని మెడలో కండువా కప్పేసింది. ఇప్పుడు టీడీపీ నేతలంతా ఒక్కటయ్యారు. అందరూ దూరం పెట్టడటంతో ఏకాకిగా మారారు. నిజానికి పశ్చిమ గోదావరి జిల్లాలో ఆళ్ల నాని అవసరం టీడీపీకి లేదు. సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. కాపు సామాజికవర్గ నేతలతో పాటు అనుభవమున్న లీడర్లు కూడా అక్కడ ఎన్నాళ్ల నుంచో ఉన్నారు. మరో వైపు జనసేన పార్టీ నుంచి కూడా బలమైన నేతలున్నారు. టీడీపీ, జనసేన నేతలను దాటుకుని టీడీపీలో రాజకీయంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఎదగడం అంత సులువు కాదు. కానీ ఆళ్ల నాని సాహసం చేశారనే చెప్పాలి. పార్టీ మారిన తర్వాత ఆళ్ల నానిని పట్టించుకునే వారు లేరు. జనాలతో పాటు ఏ పార్టీ నేతలు ఆయనను కలవడానికి కూడా రాకపోవడంతో ఆయన ఒంటరిగానే కాలం వెళ్లబుచ్చుతున్నారు. అందుకే పార్టీ మారేటప్పుడు భవిష్యత్ ను చూసుకుని అడుగులు వేయాలంటారు. కానీ నాని మాత్రం ఏ ఆశించి మారారో కానీ, ప్రస్తుతం ఆయన సింగిల్ అయ్యారు.

# రామచంద్రరావుకు శుభాకాంక్షలు ఎంపి ఈటల

హైదరాబాద్ మనందరి ఆమోదయోగ్యంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు కి శుభాకాంక్షలని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మనందరి కర్తవ్యం.. యావత్ తెలంగాణ జాతి మన పట్ల ఏం కోరుకుంటుందో కిషన్ రెడ్డి సవివరంగా చెప్పారు. దానిని సాధించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుల మీద ఉంది. రామచంద్ర రావు నాకంటే చాలా పెద్దవారు కానీ.. నాకు ఆయనకు చాలా రోజుల నుంచి మంచి స్నేహితం ఉంది. మా అన్న తో పాటు వెళ్ళినప్పుడల్లా ఆయనని కలిసేవాన్ని. చదువుకునేటప్పుడు కూడా విద్యార్థి సంఘాల్లో పనిచేశాము. 35 ఏళ్లుగా ఆయన్ను దగ్గర నుంచి చూసాము. సౌమ్యుడు.కమిట్మెంట్ ఉన్న కార్యకర్త. అనేక విషయాలపట్ల సంపూర్ణ అవగాహన ఉన్న నాయకుడు. శాసనమండలిలో మేము మంత్రులుగా ఉన్నప్పుడు బీజేపీ నుంచి ఒక్కరే ఎమ్మెల్సీగా ఉ న్నా..

# ఎన్టీఆర్ యూనివర్సిటీ విద్యార్థులు రెండవ రోజు కూడా కొనసాగిన నిరాహార దీక్ష

విజయవాడ

ఎన్టీఆర్ యూనివర్సిటీ విద్యార్థులు నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత ఒకటిన్నర సంవత్సరం నుండి ఏపీఎంసీ చుట్టూ తిరుగుతూ మా సమస్యను పరిష్కరించండి, మా పి ఆర్ లు మాకు ఇవ్వండి, అని అడుగుతున్న పట్టించుకోకుండా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రిజిస్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

ఏ రాష్ట్రంలో లేనటువంటి నిబంధనలు మన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్లో పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

మరి ముఖ్యంగా విద్యార్థులే స్వయంగా వెళ్లి మా సమస్యను పరిష్కరించండి అంటూ ఎన్ఎంసి నీ కోరగా విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లను పరిశీలించి తిరిగి పిఆర్లు ఇవ్వచ్చని మెయిల్ ద్వారా రిజిస్టర్ రమేష్ పంపించారు. ఏమాత్రం ఎన్ఎంసి చెప్పినటువంటి నిబంధనలను పాటించకుండా నా సొంత నిర్ణయాలు ఏపీఎంసీలో అమలు చేస్తాను. నన్ను ఎవరు ఆపేది అన్నట్టుగా అధికారి తీరు ఉంది. దేశమంతటా అమలు చేస్తున్న ఎన్ఎంసి రూల్స్ కానీ ఆంధ్ర రాష్ట్రానికి లేవని ఏపీఎంసీ రిజిస్టర్ అంటున్నారని ఆరోపించారు.

# పిడుగురాళ్ల లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల,

పిడుగురాళ్ల పట్టణంలోని 1వ వార్డు (చంద్రపాలెం) నందు మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# సచివాలయం లో"గ్రామ సభలు సమస్యలు పరిష్కారించడమే గ్రామ సభ ధ్యేయం

కౌతళం

ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వరంలో సర్పంచ్ పాల్ దినకర్ అధ్యక్షతన మరియు పంచాయతీ కార్యదర్శి జి. ప్రకాశం ప్రభుత్వ అధికారుల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జూలై 1 వ తేదీ మంగళవారం "గ్రామ సభ" ఏర్పటు చేయడం జరిగింది. ఈ సభ లో గత సంవత్సరంలో జరిగిన పనుల మరియు ఎన్ ఆర్ఈజీఎస్ నిధుల కేటాయింపు గురించి మరియు రాబోయే రోజుల్లో జరగబోయే పనుల గురించి చర్చించడం జరిగింది. మరియు ఆరోగ్యశాఖ అధికారి వారి ద్వార ఆరోగ్యపరమైన సూచనలు వినివించడం,శానిటేషన్, ప్రభత్వపరంగా వస్తున్న పథకాలు అమలు విధానం గురించి చర్చించడం, నీటి సమస్య , వివిధ రకాల సమస్యల గురించి చర్చించడం.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, వివిధ సంబంధించిన అదికారులు , మెడికల్ ఆఫీసర్లు, జూనియర్ సహాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# షాట్ సర్క్యూట్ తో ఇంట్లో సామగ్రి దగ్ధం

జయశంకర్ భూపాలపల్లి

షాట్ సర్క్యూట్ తో ఇంట్లో సామగ్రి దగ్ధం అయింది. భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని కారల్ మర్క్స్ కాలని లో షాట్ సర్క్యూట్ తో.. జలిగాపు రమేష్ ఇంట్లో ఘటన చోటు చేసుకుంది. ఫ్రిజ్ లో షాట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో 20 వేల నగదు... విలువైన పత్రాలు బట్టలతో పాటు సామగ్రి పూర్తిగా దగ్దం అయింది.

# చిట్యాల ఎస్సై పై రైతుల పిర్యాదు

చిట్యాల

సమస్యలను పరిష్కరించాలని పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే ఎస్సై తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిట్యాల మండలానికి చెందిన రైతులు మంగళవారం జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు..

చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి కి చెందిన అబ్బెంగుల రాజయ్య ,కైలాపూర్ కు చెందిన బూదారపు మార్కండేయ, చల్లగరిగే కు చెందిన ఇంచర్ల లక్ష్మీ అనే ముగ్గురు రైతులు చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కు ఫిర్యాదు చేశారు..అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు...భూ సమస్యలు ఉ న్నాయంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా ఎస్సై తమని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు...ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులు వేడుకుంటున్నారు...

## తలమడుగు లో యూరియా కొరత

ఆదిలాబాద్తలమడుగు మండలం లో రైతులను యూరియా కొరత వేధిస్తోంది. పల్లి(బి) ఏఏసీఎస్ లో ఎరువుల కొరత కారణంగా పల్లి(బి), పల్లి(కె) గ్రామస్థులు ఆధార్కార్డులను క్యూలో పెట్టి వేచి చూస్తున్నారు. చేనులో పనులకు వెళ్లాల్సిన రైతులు గంటల తరబడి ఇక్కడే ఉంటున్నారు. అలాగే ఒక రైతుకు 2 యూరియా బ్యాగులను మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## క్రీడా పాఠశాలను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

మేడ్చల్ శామీర్పేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలను మంత్రి వాకిటి శ్రీహరి సందర్శించారు. క్రీడాకారులకు అందుతున్న వసతులను పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై అసంతృప్తి, క్రీడాకారుల శారీరక ధృఢత్వంపై అసహనం వ్యక్తం చేసారు. కోచ్ ల కొరతపై సమీక్షనిర్వహించారు. పిండి లేకుండా రొట్టె ఎట్లా వస్తాడంటూ ఎద్దేవ చేసారు. ప్రతీ ఏటా ఎంతమంది అంతర్జాతీయ క్రీడల్లో విజయం సాధించారంటూ ఆరా తీసారు. క్రీడా పాఠశాల నిర్వాహణలో లోపాలను ఎత్తి చూపారు. తెలంగాణ కోచ్ లు ఉన్నారా అంటూ ప్రశ్నించారు. చాలా మార్పులు అవసమంటూ సూచించారు. నెలకోసారి పాఠశాలకు వస్తానని మంత్రి అన్నారు

## మంత్రి పొన్నం కు వినతి పత్రం ఇచ్చే యత్నం ఐదుగురిని అదుపులో తీసుకున్న పోలీసులు

రాచకొండ: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూర్ గ్రామంలో ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల భవనం శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి పోన్నం ప్రబాకర్ హాజరవుతున్నారు.సర్వే నెంబర్ 44 లో మా ప్లాట్ ఉన్నాయని కొంతమంది ప్లాట్ల యజమానులు వచ్చారు. మా ఫ్లాట్లలో శంకుస్థాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కి వినతిపత్రం ఇస్తామని కొంతమంది ప్లాట్లు యజమానులు ఇక్కడికి వచ్చారు.. ముందుస్తు గా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

# క్వాంటంతో మారనున్న ఏపీ...

విజయవాడ, జూలై 1,

క్వాంటం వ్యాలీ.. సిలికాన్ వ్యాలీ తరహాలో ఏపీలో ఒక సరికొత్త సాంకేతిక విప్లవం! చంద్రబాబు నాయుడు ఆలోచనలతో, దేశంలోనే మొదటిసారిగా అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరిశోధన కేంద్రాలతో, స్టార్టప్లతో నిండిన ఈ వ్యాలీ.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ను ప్రపంచ పటంలో నిలుపుతుందనడంలో సందేహం లేదు. దీని ద్వారా రాష్ట్రానికి ఎలాంటి లాభాలు చేకూరనున్నాయో చూడాలి.క్వాంటం వ్యాలీ.. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నోట పదే పదే వినిపించే మాట. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీ తయారు చేస్తామని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తుంటారు. రాబోయే రోజులన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్వే నంటున్న చంద్రబాబు.. హైదరాబాద్ హైటెక్స్ సిటీ నిర్మాణ సమయంలో ఐటీకి భవిష్యత్తు అని చెప్పానని.. ఇప్పుడు ఏఐదే భవిష్యత్తు అని అంటున్నారు. అప్పట్లో ప్రతి ఇంటికి ఓ ఐటీ ఉద్యోగి అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఓ ఎంట్రపెన్యూయర్, ఓ ఏఐ ఉద్యోగి అని పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే తొలిసారిగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026 జనవరి నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో ఐటీ, ఫార్మా, నిర్మాణ రంగం, వాణిజ్య రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ టెక్ పార్కు అమరావతిలో ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఏపీ ప్రభుత్వం ఉంది.భారతదేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ హబ్.. అమరావతి క్వాంటం వ్యాలీ. 2026 జనవరి 1వ తేదీన అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించాలని భావిస్తున్నారు. 2031 నాటికి క్వాంటం టెక్నాలజీలో భారతదేశాన్ని గ్లోబల్ లీడర్గా నిలపడమే లక్ష్యంగా 6,000 వేల కోట్లతో జాతీయ క్వాంటం మిషన్ ఏర్పాటైంది. అందులో భాగంగానే అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కు ఏర్పాటు చేయనున్నారు.అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్లో దేశంలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ అయిన.. 156-క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్తో పనిచేసే ఎ:ఓ క్వాంటం సిస్టమ్ టూ ఏర్పాటు చేయనున్నారు. ఇదే గనుక వాస్తవ రూపం దాల్చితే భారతదేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ కానుంది. ఎల్ అండ్ టీ, ఐబీఎం, టీసీఎస్ సహకారంతో అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్కు ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో విద్యా సంస్థలు, స్టార్టప్లు, పరిశ్రమల కోసం ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయనున్నారు.. ఎఆూ సహకారంతో లైఫ్ సైన్సెస్, క్రిప్టోగ్రఫీ, మెటీరియల్స్ సైన్స్, ఎనర్జీ ఆప్టిమైజేషన్ వంటి రంగాలలో క్వాంటం అల్గారిథమ్లు, అప్లికేషన్లను అభివృద్ధి చేయనున్నారు.అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్, ఏఐ రీసెర్చ్ కోసం కేంద్రాలు, స్టార్టప్స్, ఐటీ కంపెనీల ఆవిష్కరణల్లో సహకారానికి ఇంక్యుబేషన్ సెంటర్లు, ఏఐ నిపుణుల తయారీకి ట్రైనింగ్ కేంద్రాలు, హైటెక్ ల్యాబ్స్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల కోసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ద్వారా.. క్వాంటం రీసెర్చర్స్, సైంటిస్టులు, ఇంజనీర్లను రాష్ట్రానికి ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అలాగే క్వాంటం రీసెర్చ్, డెవలప్మెంట్లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, ఫైనాన్సియల్ మోడలింగ్, హెల్త్ కేర్, ఎన్విరాన్మెంటల్ టెక్నాలజీస్లో అడ్వాన్స్ క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్లు తీసుకురానుంది.

మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీని రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. తొలివిడతలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యారంగం, పైలెట్ ప్రోగ్రాముల మీద దృష్టిపెట్టనున్నారు. రెండో దశలో క్వాంటం టెక్నాలజీ కమర్షియలైజేషన్, ఎక్స్పోర్ట్స్ మీద దృష్టి సారించనున్నారు. క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ కోసం ఏపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.4000 కోట్లు కేటాయించనుంది. దీనితో పాటుగా జాతీయ క్వాంటం మిషన్ నుంచి కూడా కేంద్రం సహకారం అందించనుంది.

## ఉమిలాడ లో పించన్ల పంపిణి పాల్గోన్న మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం

టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం ఉమిలాడ గ్రామంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పించన్లు పంపిణీ చేసారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసారు.

అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పేదల సేవకు మా ప్రభుత్వం అంకితమైంది ఎన్నిఆర్థిక ఇబ్బందులున్నా హామీలన్నీ అమలు చేస్తున్నాం. దేశంలో అత్యధిక పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం . రాష్ట్రంలో ఉన్న భూతాన్ని వెయ్యి అడుగులు గొయ్యి తీసి అందులో కప్పి మల్ల లేవకుండా చేస్తామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో రూ.10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ముందు వచ్చాయి. పేదవాడికి సహాయం చేస్తే వచ్చే సంతోషం ఏ పనిలోనూ ఉండదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వచ్చే నెల 15న ప్రారంభిస్తున్నాం, రూ 2,400 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం. గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ మోహన్ ఎప్పుడైనా గ్రామాల్లో కి వచ్చి మీటింగ్ లు పెట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నాడు.

గతంలో పరిపాలించే నాయకులు ఆలోచన విధానం సరిగా లేక పరిపాలన మీద పట్టులేక అస్థవ్యస్థమైన నిర్ణయాలు తీసుకొని చాలా సమస్యలు సృష్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ 10 లక్షల కోట్లు అప్పు వుండేది. లక్షా ముప్పై వేలకోట్లు బకాయిలు ఉన్నాయి. ఏ శాఖ లో చూసిన అప్పులు తప్ప చేయడానికి ఏమీ లేని సమయంలో మనం రాష్ట్రం లో పాలన ప్రారంభించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలన. దీనికి మోడీ సపోర్ట్ తో సంవత్సర పాలన సంతృప్తిగా చేశామని అన్నారు.

# తాడిపత్రిలో టెన్షన్.. టెన్షన్

అనంతపురం, జూలై 1,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కాయి. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అందుకు కారణం కేతిరెడ్డి రాక. దీంతో పోలీసులు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఏడాది తర్వాత ఆయన తిరిగి రావడంతో జేసీ వర్గీయులు వ్యతిరేకించారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులతో ఆయన ఇంటికి వెళ్లారు. శాంతి భద్రతల దృష్ట్యా కేతిరెడ్డిని పోలీసులు అనంతపురం తరలించారు. ఎన్నికల సమయంలో కేతిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆంధ్రప్రదేశ్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా హీటెక్కింది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో తీవ్ర ఉత్కంఠకర పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు సంవత్సరం తర్వాత.. కేతిరెడ్డి తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగానే కేతిరెడ్డి రాక గురించి తెలుసుకున్న జేసీ వర్గీయులు ఆయన తాడిపత్రి రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కేతిరెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్రెడ్డి.. తన అనుచరులతో కలిసి పెద్దారెడ్డి ఇంటికి బయలు దేరారు. మరోవైపు కేతిరెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల టీడీపీ కార్యకర్తలు ఆయన ఇంటికి వద్దకు చేరుకున్నారు. కేతిరెడ్డి ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో కేతిరెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసాల దగ్గర తీవ్ర ఉద్రిక్త పరిణామాలు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కేతిరెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆయనను అదుపులోకి తీసుకుని అనంతపురం తీసుకెళ్లారు.కేతిరెడ్డికి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఉంది. అయితే న్యాయస్థానం ఆదేశాలు పాటించకపోవడంతో.. కొన్నిరోజుల క్రితమే ఆయన కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉండగానే కేతిరెడ్డి తన ఇంటికి రావడంతో తాడిపత్రిలో టెన్షన్ నెలకొంది. కేతిరెడ్డి తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా తాడిపత్రి రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తాడిపత్రిలోని ఆయన నివాసంలోనే కేతిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి అనంతపురం తరలిస్తున్నారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో తాను విజయం సాధించినా లేక ఓడిపోయినా సరే.. తాడిపత్రిలో మాత్రం ఫ్యాక్షనిజం చేస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈక్రమంలోనే టీడీపీ నేతలు గత కొంత కాలంగా కేతిరెడ్డిని తాడిపత్రి రాకుండా అడ్డుకుంటున్నారు. దీనిలో భాగంగానే టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి.. ఎట్టి పరిస్థితుల్లోనూ కేతిరెడ్డిని తాడిపత్రికి రానివ్వబోనని గతంలో హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీనిపై కేతిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారుఇక న్యాయస్థానం ఆదేశాల మేరకే తాను తన నివాసానికి వచ్చానని.. కొద్ది సేపటికే పోలీసులు తనను అదుపులోకి తీసకున్నారని కేతిరెడ్డి తెలిపారు. ఇక ఆదివారం నాడు ఆయన తన నివాసంలో ప్రత్యక్ష్యం కావడంతో.. తాడిపత్రిలో పొలిటికల్ టెన్షన్ రాజుకుంది. పోలీసులు తాడిపత్రి పట్టణంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా చూడటం కోసం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# చికెన్, మటన్ లను మించిపోయిన కాకర..

అదిలాబాద్, జూలై 1,

ఆదిలాబాద్ జిల్లా మార్కెట్ లోకి బోడా కాకర కాయలు తొందరగానే వచ్చేసాయి. ఈ సీజన్ లో బోడ కాకరకాయలకు అధిక డిమాండ్ ఉంది. బోడ కాకరను ఆగాకర.. అడవి కాకర, స్పైని గార్డ్ లేదా జంగ్లీ కరేలా అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా మహారాష్ట్ర ఆదిలాబాద్ సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఎక్కువగా మరాఠీ భాషను మాట్లాడుతుంటారు కాబట్టి వారి భాషలో బోడ కాకరను "కర్టూలే" అని పిలుస్తారు.ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్లో బోడ కాకర ప్రస్తుతం కిలో ధర రూ.300 కు విక్రయిస్తున్నారు. ఇది చికెన్ ధర కంటే ఎక్కువగా ఉంది. చికెన్ ధర కిలోకు 210 వరకు ఉంది. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ లో బ్రాండ్పై దాని ధర ఆధారపడి ఉంటుంది. చాలా మంది ప్రజలు బోడ కాకర అత్యధిక పోషక విలువలు కలిగి ఉంటుందని, ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సీజన్ లో వచ్చే బోడ కాకరకాయల కూర తినడానికి ఇష్టపడతారు. ప్రకృతి సహజ సిద్ధమైన పోషక విలువలు కలిగిన ఈ బోడ కాకర అడవి రకం (జంగ్లీ కరేలా) అడవులు మరియు వ్యవసాయ క్షేత్రాలలో చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ముందు మొహమ్మద్ జబీ అనే వ్యక్తి ఈ బోడ కాకరకాయలను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం బోడ కాకరకాయల సీజన్ ప్రారంభమైంది. మార్కెట్ లో కిలో ధర రూ.300 ఉందన్నారు. మహారాష్ట్రలోని పాండ్రకవడలోని వ్యవసాయ క్షేత్రాలు మరియు అడవులలో బోడ కాకరను సేకరించే వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఆదిలాబాద్ మార్కెట్ లో విక్రయిస్తున్నారని అన్నారు. దిగుబడి మెరుగుపడినప్పుడు జూలై మరియు ఆగస్టులో ధరలు తగ్గుతాయన్నారు. ఆర్టీసీ డిపో ముందు అరటి పండ్లు కూరగాయలు ఇలా అమ్ముకుంటూ తాను జీవనం కొనసాగిస్తున్నానన్నారు. ప్రతిసారి ఈ సీజన్ లో బోడ కాకరకాయలతో మంచి ఉపాధి ఉంటుందని, ప్రస్తుతం అడవుల్లో గ్రామాల్లో సేకరించి తీసుకువచ్చిన వారి వద్ద బోడ కాకరకాయలను కిలో రూ.260 కి కొనుగోలు చేసి మార్కెట్లో రూ.300 వరకు విక్రయిస్తున్నానని, రోజు కూలి రిత్యా మంచి లాభం ఉందన్నారు. బోడకాకరలను సేకరించి తీసుకువచ్చే వారికి, మార్కెట్ లో విక్రయించే తమకు ఈ సీజన్ లో మంచి ఉపాధి అన్నారు.బోడ కాకరకాయల్లో పోషక విలువలు కలిగి ఉంటాయని, వీటి విలువ మరియు ఆరోగ్యానికి తగినట్లుగా, ముఖ్యంగా అధిక రక్తపోటు, డయాబెటిస్, ఒబ్సీ టై మరియు ఇతర ఆరోగ్య కాండి-టయ్స్లతో బాధపడుతున్న రోగులు, ప్రజలు సాధారణంగా బోడా కాకర కాయల కూరను తింటే ఆరోగ్యం బాగుంటుందని, జీర్ణ క్రియ మెరుగుపడుతుందని, ఈ బోడ కాకరకాయ కూర రుచి చాలా బాగుంటుందని అతి ఇష్టంగా ప్రజలు తింటారు. తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దులోని పేన్ గంగానది పరివాహక ప్రాంతాల్లో ఈ బోడ కాకరకాయలు అత్యధికంగా లభ్యమవుతాయి. పస్సి పార్ది తెగకు చెందిన వారు వీటిని ఈ సీజన్ లో ఉపాధిగా ఎంచుకుంటారు. అదనంగా, కొంతమంది రోజువారీ వేతన కార్మికులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అడవుల్లో అలాగే ఎక్కువగా బేల, సాత్నాలతో పాటు సరిహద్దులో ఉన్న పాఠన్ బోరీ, మాండ్వికి దగ్గరగా ఉన్న ఉన్కేశ్వర్ సమీపంలో ఉన్న అడవుల నుండి బోడ కాకరకాయలను సేకరిస్తారు. ఈ సీజన్లో పేన్ గంగానది పరివాహక ప్రాంతాల్లో అడవుల్లోకి వెళ్లి ఈ బోడకాకరకాయలను సేకరించి ఆదిలాబాద్ మార్కెట్లోకి తీసుకొచ్చి విక్రయిస్తారు. పోషక విలువలు రుచికరమైనటువంటి ఈ బోడ కాకరకాయల కూర చాలా బాగుంటుందని, ఈ సీజన్లో అత్యధికంగా అందరూ తింటుంటారు. చికెన్ మటన్ కంటే ఎక్కువగా పోషక విలువలు కలిగి ఉండడంతో పాటు ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, ప్రజలు ఈ సీజన్ లో దొరికే బోడ కాకరకాయలను ఎక్కువగా తింటారు.

# బీహార్ లో ఇదేమి చోద్యం... 100 కోట్ల రహదారి...

పాట్నా, జూలై 1,

బీహార్లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటికి వచ్చింది. జెహానాబాద్ జిల్లాలో రూ.100 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో దారుణమైన నిర్లక్ష్యం వెలుగు చూసింది. కొత్తగా రోడ్డు వేసిన అధికారులు.. దాని మధ్యలో చెట్లను తొలగించకుండానే వాటి చుట్టూ రోడ్డు వేయడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నడిరోడ్డుపై చెట్లు తొలగించకుండానే కొత్త రోడ్డు వేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని.. స్థానికులు, ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు.పాట్నా-గయా ప్రధాన రహదారిపై జెహానాబాద్ జిల్లాలో ఈ రోడ్డును నిర్మించారు. ఇక్కడ 7.48 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్డును విస్తరించారు. సాధారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపడితే.. వాటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలి. ఆ తర్వాతే రోడ్డును విస్తరించాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం అలా చేయలేదు. రోడ్డు విస్తరణకు ముందు అటవీశాఖను అనుమతుల కోసం సంప్రదించారు. అయితే చెట్లను తొలగించడానికి 14 హెక్టార్ల భూమిని పరిహారంగా అటవీశాఖ కోరింది. అందుకు అధికారులు ఆ 14 హెక్టార్ల భూమిని ఇవ్వలేకపోయారు. దీంతో అటవీశాఖ చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వలేదు.అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు చెట్లను తొలగించకుండానే అలాగే రోడ్డు వేశారు. రోడ్డు మధ్యలో పెద్ద చెట్లు ఉండగా.. వాటి చుట్టూ రోడ్డును వేశారు. దూరం నుంచి చూస్తే ఆ రోడ్డు పచ్చగా అందంగా కనిపిస్తోంది. కానీ దగ్గరికి వెళ్తే మాత్రం అసలు ప్రమాదం తెలుస్తోంది. ఆ రోడ్డు "జిగ్జాగ్ గేమ్" లా ఉందని వాహనదారులు వాపోతున్నారు.ఆ రోడ్డుపై చెట్లు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.100 కోట్లతో ప్రమాదకరమైన రోడ్డును నిర్మించిన అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏదైనా జరగరాని పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారుఙఇంత జరుగుతున్నప్పటికీ ఇంకా అధికారులు మాత్రం ఆ సమస్యను పరిష్కరించలేదు. రోడ్డు మధ్యలోనే సమస్యను ఉంచారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తోందని.. కానీ ఇలాంటి నిర్లక్ష్యపు పనులతో ప్రజల పణాలను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు. వెంటనే చెట్లను తొలగించి రోడ్డును మంచిగా వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ఈ రోడ్డుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. అధికారులపై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం రోడ్ల కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోందని.. మరోవైపు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## .జోరు వర్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర.

అరకులోయ పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు.

అరకులోయ మండలం పెదలబుడు, చినలబుడు పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలను బోరున వర్షంలో దొన్నుదొర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పంపిణీ అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 3000కు పెంచుతానని చెప్పి 2000 నుండి 3000 పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే పెన్షన్ను రూ.4,000 కు పెంచిందన్నారు. వికలాంగులకు రూ.6000 మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలను పెంచి తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేదల పక్షాన ఒకపక్క సంక్షేమాన్ని అమలు చేస్తూనే మరోపక్క అభివృద్ధి అన్నారు. 20 వేల కిలోమీటర్ల రోడ్లకు మరమ్మతులు చేపట్టిన ప్రభుత్వం మిగిలిన రహదారులు కూడా త్వరలో మరమమ్మతులు పనులు పూర్తి చేస్తుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేసిన విధ్వంస పాలన నుంచి బయటపడడానికి ఏడాది సమయం పట్టిందన్నారు. వికలాంగులకు రూ.3000 ఉన్న పెన్షన్ రూ.6000 కు పెంచింది కూడా కూటమి ప్రభుత్వమేనన్నారు. ఆగస్టు 15 తారీకు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. మహిళలందరూ జిల్లాలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి అయినా సరే వెళ్లి రావచ్చని ఏపీఎస్ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కూటమి ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, మేజర్ పంచాయతీ పెట్టెలి దాసుబాబు, వైస్ ప్రెసిడెంట్ పాడి చందు, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్. మాదగడ మాజీ ఎంపిటిసి బోరి బోరి లక్ష్మి, ఎంపీటీసీ ఎల్బి భీమరాజు, మాదల పంచాయతీ సర్పంచ్ వంతల శ్రీనివాసరావు, పెదలబుడు పంచాయతీ టిడిపి అధ్యక్షుడు బోయి దామోదర్, చిన్నలబుడు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పాంగి భరత్ రామ్, టిడిపి యువ నాయకుడు కిల్లో శ్యామ్, గొల్లోరి రాజు, మాదగడ పంచాయతీ సీనియర్ జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యం బీజేపీ కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు ఎన్.రామచంద్రరావు

హైదరాబాద్

నేను పేరుకే అధ్యక్షుడిని నేనెప్పటికీ కార్యకర్తను మీ సేవకుడినే

కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రారావు అన్నారు. మంగళవారం అయన ఎన్నికల తరువాత మాట్లాడారు.

ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు. ఇయాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నాం. పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని అన్నారు.

బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే..ఎంతో మంది కార్యకర్తల, నాయకులు త్యాగాలున్నాయి. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉంది. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాలవల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ సిద్ధాంత బలమున్న పార్టీ. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే. యువకులారా మహిళలారా బీజేపీలోకి రండి. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయ్. తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

## సినీ నటి వాసుకి (పాకీజా)కి పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం? నటి దీనస్థితికి చలించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి

విజయవాడతీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సినీ నటి వాసుకి (పాకీజా)కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రు ఆప్త హస్తం అందించారు. ఆమె దీన స్థితి తెలిసి చలించిన పవన్ కళ్యాణ్ రూ. 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళగిరి మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాకీజాకు అందజేశారు.

# వచ్చేస్తున్న అగ్ని 5

ముంబై, జూలై 1

భారత్ బంకర్–బస్టర్ బాంబుల తయారీని వేగవంతం చేసింది. భవిష్యత్తులో జరిగే యుద్ధాలకు సిద్ధమయ్యేందుకు శక్తివంతమైన క్షిపణి వ్యవస్థను నిర్మిస్తోంది. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ( డీఆర్‌డీఓ ) అగ్ని–5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి కొత్త వెర్షన్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని పరిధి 5 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉంటుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్తగా రూపొందించే క్షిపణి 7500 కిలోల బరువు ఉన్న బంకర్–బస్టర్ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదని చెబుతున్నారు. ఈ క్షిపణి 80 మీటర్ల నుంచి 100 మీటర్ల వరకు భూమిలోకి చొచ్చుకుపోయి పేలే సామర్థ్యం ఉందని సంబంధిత నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో భాగంగా జూన్ 22వ తేదీన ఇరాన్‌లోని ఫోర్డో అణు కర్మాగారంపై అమెరికా బంకర్–బస్టర్ బాంబులను వేసింది. బీ–2 బాంబర్ విమానాల ద్వారా జీబీయూ–57/ఏ మాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్స్ బాంబులను జారవిడిచింది. ఈ దాడిలో ఇరాన్ అణు కర్మాగారం తీవ్రంగా ధ్వంసం కావడంతో ప్రపంచం దృష్టి దానిపైనే పడింది. ఇరాన్ తన అణు కర్మాగారాన్ని పర్వతాల మధ్య, భూమికి 100 మీటర్ల లోతులో నిర్మించింది. అయితే సాధారణ బాంబులతో ఈ అణు కర్మాగారాన్ని నాశనం చేయడం చాలా కష్టం. అందుకే అమెరికా బంకర్–బస్టర్ బాంబులను ఉపయోగించింది. ఈ బాంబులు 60 మీటర్ల నుంచి 70 మీటర్ల రంధ్రం చేసి మరీ భూమిలోకి చొచ్చుకువెళ్లి పేలే గుణాన్ని కలిగి ఉంటాయి. శత్రువుల భూగర్భ బంకర్లను కూడా నాశనం చేసేందుకు ఈ బంకర్ బ్లస్టర్ బాంబులను ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ.. భారత్ కూడా వీటిపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే రెండు కొత్త రకాల అగ్ని–5 క్షిపణులను భారత్ అభివృద్ధి చేస్తోంది. ఒకటి ఎయిర్‌బర్స్ట్ వార్‌హెడ్‌తో, మరొకటి లోతైన–ఛేదక వార్‌హెడ్‌తో తయారు చేస్తున్నారు. హైపర్‌సోనిక్ వేగంతో దూసుకెళ్లేలా ఈ రెండు అగ్ని–5 క్షిపణులను తయారు చేస్తున్నారు. భూగర్భ లక్ష్యాలను ఛేదించగల శక్తివంతమైన కొత్త క్షిపణి వ్యవస్థను నిర్మించడం ద్వారా భారత్ భవిష్యత్ యుద్ధాలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోందని అధికారులు వెల్లడించారు. దీని ద్వారా దేశ రక్షణ మరింత పటిష్టంగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

==================

# భారత్ ఖతర్నాక్ ప్లాన్

శ్రీహరికోట, జూలై 1,

దేశ భద్రత కోసం 2029 చివరిలోపు 52 ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగాలు చేపట్టేలా పనులు వేగంగా పూర్తిచేయాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), మూడు ప్రైవేట్ కంపెనీలను కేంద్ర సర్కారు ఆదేశించింది. ఇందులో భాగంగా మొదటి ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రయోగించనున్నారు. 52 ఉపగ్రహాల్లో 21 శాటిలైట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించే బాధ్యత ఇస్రోపై ఉంది. మిగతా ఉపగ్రహాలను మూడు ప్రైవేట్ కంపెనీలు తయారు చేస్తాయి. ఆయా ఉపగ్రహాలను త్వరగా లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టేందుకు గడువులను కుదించే పనిలో ఉన్నామని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి. ఉపగ్రహాల తయారీ కోసం ఒప్పందం చేసుకున్న మూడు ప్రైవేటు కంపెనీలకు కూడా ఈ మేరకు ఆదేశాలు అందాయని చెప్పాయి. ఉపగ్రహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆ మూడు కంపెనీలను చెప్పినట్లు తెలిపాయి. రూ.26,968 కోట్ల వ్యయంతో చేపట్టిన స్పేస్ బేస్డ్ సర్వేలెన్స్ (ఎస్‌బీఎస్) ప్రోగ్రాం 3వ దశలో భాగంగా ఈ ప్రాజెక్ట్ జరుగుతోంది. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ 2023 అక్టోబర్‌లో దీనికి ఆమోద ముద్ర వేసింది. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఆధ్వర్యంలో డిఫెన్స్ స్పేస్ ఏజెన్సీ ఈ ఉపగ్రహాలను లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టే మిషన్‌కు నేతృత్వం వహిస్తోందిఎస్‌బీఎస్–3 ద్వారా చైనా, పాకిస్థాన్, హిందూ మహాసముద్ర పరిధిలోని ప్రాంతాలను విస్తృతంగా కవర్ చేస్తారు. తక్కువ రివిజిట్ టైం, మెరుగైన రిజల్యూషన్ దీని లక్ష్యం. అంతరిక్ష వ్యూహాన్ని సైతం మెరుగుపరిచే పనిలో భారత్ ఉంది. ఉపగ్రహాల ప్రాజెక్టుతో పాటు, సైనిక అవసరాల కోసం సమగ్ర అంతరిక్ష వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశీయ కార్టోసాట్ ఉపగ్రహాలు, విదేశీ కమర్షియల్ ఉపగ్రహాల సాయంతో పాకిస్థాన్ సైనిక చర్యలను ట్రాక్ చేశారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ మే 12న ఇంఫాల్‌లోని సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో మాట్లాడుతూ.. 10 ఉపగ్రహాలు 24 గంటలు వ్యూహాత్మకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. దేశ ప్రజల రక్షణ, భద్రతకు ఇవి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. భారత్‌కి ఉన్న 7,000 కి.మీ తీరరేఖ, ఉత్తర సరిహద్దులపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ కుమార్ గోయెన్‌కా కూడా భారత్ 5 ఏళ్లలో 52 ఉపగ్రహాల కన్స్టిలేషన్ ప్రవేశపెట్టే ప్రణాళికలో ఉన్నట్లు వెల్లడించారు. చైనా సైనిక అంతరిక్ష సామర్థ్యం వేగంగా పెరుగుతోంది. 2020లో 36 ఉపగ్రహాలు ఉండగా, 2024 నాటికి 1,000కు పైగా చేరాయి. వీటిలో 360 ఉపగ్రహాలు ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్, రీకానసెన్స్‌కు ఉపయోగపడుతున్నాయి

## ఎన్టీఎల్ ప్లాంట్ లో ప్రమాదం కార్మికుడి మృతి

సూర్యాపేట

మఠంపల్లి మండలం, యాతవాకిల్ల ఎన్టీఎల్ పవర్ ప్లాంట్ లో ప్రమాదం జరిగింది. నేరేడుచర్ల మండలం పీర్ల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ పవర్ ప్లాంట్ లో 15 రోజుల నుంచి పనిచేస్తున్నాడు. ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి పవర్ ప్లాంట్ గేటులో ఇరుక్కున్నాడు. షేక్ ఉస్మాన్ అక్కడికక్కడే మృతి చెందడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు ప్రయత్నించారుఏ. మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు

## యూరియా కోసం రైతుల బారులు

ఆర్మూరు

వర్షాలు కురుస్తుండటంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారారు. దీంతో యూరియా కు డిమాండ్ పెరిగింది. యూరియా బస్తాల కోసం సహకార సంఘాల వద్ద క్యూ ఆడుతున్నారు రైతులు. నిజామాబాద్

జిల్లా ఆర్మూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తెల్లవారు జామున నుంచే బారులు తీరారు. ఒకే ఒక్క లారీ లోడ్ రావడంతో రైతులు ఎగబడ్డారు. సొసైటీ పరిధిలో సుమారు 2 వేల మంది రైతులు ఉండగా చాలినంత యూరియా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు.

క్యూ లైన్ లో ఉన్న వారికి ఎకరానికి 5 బస్తాల యూరియా అవసరం ఉండగా కేవలం 2 బస్తాలు మాత్రమే ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరిపడా యూరియా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

## మాజీ ఎంపీ నందిగం సురేష్ కి పోలీసుల షాక్

గుంటూరు

మాజీ ఎంపి నందిగం సురేష్ కు పోలీసులు షాక్ ఇచ్చారు. బెయిల్ మంజూరు అయిన కొద్ది గంటలోనే మరో పీటీ వారెంట్ అమలు చేసారు. ఉద్దండరాయునిపాలెం కి చెందిన రాజు పై దాడి కేసులో రిమాండ్ లో ఉన్న సురేష్, సబ్ జైలు నుంచి విడుదలయ్యే లోపు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి కోర్టులో హాజరు పరిచారు. గతంలో కోర్టు వాయిదాలకు సరిగా హాజరు కాకపోవడంపై అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

==============================

# ఏమైంది రాజా...



హైదరాబాద్, జూలై 1,

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. ఈరోజు తనను పార్టీ పదవికి నామినేషన్ వేయనివ్వలేదని ఆయన తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు. తాను పార్టీ కోసం సర్వస్వం ధార పోశానని, అయినా తనను అణగదొక్కేందుకు కొందరు పార్టీ నేతలే ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి పోరాడుతున్నానని, అధికారంలోకి రాకూడదని ఎక్కువ మంది కోరుకుంటున్నట్లుందని రాజాసింగ్ తెలిపారు. వాళ్లు అనుకున్న వాళ్లకే అధ్యక్షపదవి ఇచ్చారని, తనను నామినేషన్ వేయడానికి కూడా అంగీకరించకపోవడానికి కారణాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజాసింగ్ మూడు సార్లు గోషామహల్ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. ఆయన గత కొంతకాలంగా పార్టీ లోని రాష్ట్ర నాయకుల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల కొందరు నేతలపై బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. అధినాయకత్వం కూడా వారికే వత్తాసు పలుకుతుందని తెలుసుకునితాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తున్నానని, కిషన్ రెడ్డి తనను ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయాలని స్పీకర్ కు లేఖ రాయాలని రాజాసింగ్ కోరారు. 2014 నుంచి తాను పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చాలా రోజుల తర్వాత వచ్చిన ఆయన నామినేషన్ వేయగడా అందుకు నేతలు అంగీకరించలేదు. . ముందుగానే రాష్ట్ర అధ్యక్షుడి పేరును నిర్ణయించుకుని నావాడు – నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే ఇక ఎన్నిక ఎందుకు? అని రాజాసింగ్ ప్రశ్నించారు. బీజేపీ నుంచి ఎనిమిది మంది శాసనసభ్యులు, ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు గెలవడానికి బూత్ లెవెల్ కమిటీ కార్యకర్తలే కారణమని, అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సింది వారేనని, నేతలు కాదని రాజా సింగ్ అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఖచ్చితంగా ఎన్నిక నిర్వహించాలని ఆయన డిమాండ్ చేసినా పట్టించుకోలేదన్నారు. 2014 నుంచి తాను పార్టీలో ఇబ్బందులు పడతున్నానని రాజా సింగ్ చెప్పారు. కాగా రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నేతలు ఎవరూ స్పందించకపోవడం కొసమెరుపు. ఆయనను బుజ్జగించేందుకు కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగే అవకాశం ఉంది..

మరో వైపు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరు ఖరారు అయింది. రామచందర్ రావు కూడా తొలి నుంచి బీజేపీ కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదిగారు. ఆయన ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన నేత కూడా. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థినేతగా ఎదిగి తర్వాత భారతీయ యువమోర్చా తొలి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ గా కూడా రామచందర్ రావు గతంలో న్యాయసేవలను అందించారు. రామచందర్ రావు 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి ఎమ్మెల్సీ అయ్యారు. పార్టీలో అనేక పదవులనుపొందిన ఎన్. రామచందర్ రావును పార్టీ అధ్యక్షుడిగాఎంపిక చేసింది. సీనియారిటీ,సిన్సియారిటీకి మాత్రమే రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసింది. ఇద్దరూ మాజీ ఎమ్మెల్సీలే కావడం విశేషం.

# బ్రాహ్మణ పరిషత్ క దారేదీ

హైదరాబాద్, జూలై 1

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరి షత్‌ను కష్టాలు వెంటాడుతున్నాయి. పాలకమండలి రద్దు, పథకాల అమలులో ఆల స్యంతో పేద బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు మొదలయ్యాయి. దానిలో భాగంగానే అప్పటి ప్రభుత్వం 2017 జనవరి 28న పేద బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ప్రారంభించింది. పరిషత్ ద్వారా పథకాల అమలు, నిర్వహణకు రూ.100కోట్లు కేటాయించింది. రాష్ట్రంలోని బ్రాహ్మణుల అభ్యున్నతికి బలమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలనే సదుద్దేశంతో దాదాపు 17పథకాలకు రూపకల్పన చేశా రు. అందులో బ్రాహ్మణ సమాజానికి చెం దిన వారికి వ్యాపార అవకాశాలను కల్పించడానికి బెస్ట్(తెలంగాణ బ్రాహ్మణ వ్యవ స్థాపకత పథకం–బ్రాహ్మిణ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కీమ్ ఇన్ తెలంగాణ) పథకా న్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రా ష్ట్రంలోని యువ వ్యవస్థాపకులు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. 'వివేకానంద' పేరుతో విదేశీ విద్యా పథకం, 'శ్రీ రామానుజ' పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, 'వేదహిత' పేరుతో వేద పాఠశాలలకు, వేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రతీ నెల వేద శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం, బ్రాహ్మణ యువతకు పోటీ పరీక్షల శిక్షణ వంటి పథకాలను పొందుపరిచారు. 2023 మే 31న బ్రాహ్మణుల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో రూ.12 కోట్లతో 10 ఎకరాల విస్తీర్ణంలో విప్రహిత పేరుతో బ్రాహ్మణసదన్ నిర్మించింది. ఈ విప్రహిత బ్రాహ్మణసదన్ వినియోగంలోకి వచ్చింది.

ఎదురుచూపులు..

రూ.5 లక్షలు అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో చదువుకోవాలనుకుంటే రూ. 20లక్షల ఆర్థిక సాయం అందజేస్తారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధి వ్యాపారాలకు సబ్సిడీతో కూడిన బెస్ట్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తారు. 2023 ఆగస్టు నుంచి బ్రాహ్మణ పరిషత్ ద్వారా స్కీంల నిర్వహణ అనుకున్నంత లేదని, బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఉపాధి, స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సాయం పొందుదామనుకుంటున్న లబ్ధిదారులు తమ అసంతృప్తిని వ్య క్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెస్ట్, విదేశీ విద్య పథకాలకు 2024–25 బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయిస్తే దీనిలో 2025 మార్చిలో రూ. 25 కోట్లు విడుదలయ్యాయి. అయితే విదేశీ పథ కం లబ్ధిదారులకు అందజేసేందుకు రూ.12.50 కోట్లు ఆర్థిక శాఖ క్లియరెన్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారుల ఖాతాలో జమచేయకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటివరకూ 788 మంది లబ్ధిపొందగా వీరిలో 350 సంపూర్ణంగా లబ్ధిపొందారని, దీనికోసం దాదాపు రూ.83 కోట్లు పరిషత్ అందజేసిందని అధికారులు అంటున్నారు. అయితే ఇంకా 288 మంది విద్యార్థులకు పరిషత్ ద్వారా ఆర్థిక సాయం అందుకోవాల్సి ఉందని, నిధులు ఎప్పుడు ఇస్తారని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు మోతుకూరి రాము ప్రశ్నించారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే..

బ్రాహ్మణ సామాజికవర్గ విశ్వాసం చూరగొనాలంటే ప్రభుత్వం పరిషత్ కార్యకలాపాలను మరింత వేగంగా, మెరుగైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సామాజిక సంఘాలు, లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్యాపథకం, బెస్ట్ పథకాల లబ్ధిదారుల్లో నెలకొన్న ఆందోళన గమనించి వెంటనే నిధుల మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్త పాలకమండలి ఏర్పాటుతో పాటు ఆశించిన స్థాయిలో నిధులు, సంక్షేమ పథకాల అమలు కోసం కొత్త దరఖాస్తులు ఆహ్వానించాలని కోరారు. ప్రభుత్వం మారిన తర్వాత పాలకమండలి రద్దు అయింది. దీంతో పరిషత్ కార్యకలాపాల నిర్వహణ సందేహాస్పదంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. బడ్జెట్ కేటాయింపులు అరకొరగా ఉండటంతో కొత్త దరఖాస్తులను ఆహ్వానించలేని పరిస్థితి నెలకొన్నది.

కొంతకాలంగా కార్యకలాపాలు అంతంత మాత్రంగా ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్‌ను పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమించడం, ఆమెకు చెక్‌పవర్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో బ్రాహ్మసంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. గతంలో పరిషత్ ఛైర్మన్‌గా కేవీ రమణాచారి పదవీకాలం పూర్తిచేసున్న తర్వాత.. ఛైర్మన్ పదవి ఖాళీగానే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు పరిషత్‌కు ప్రభుత్వం కేటాయించింది. మూడు నెలల కాలం గడిచినా దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. అయితే తాజాగా అందిన సమాచారం మేరకు నేడో రేపో తొలివిడతగా రూ. 25కోట్లు నిధుల మంజూరుకు ప్రభు త్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేర కు ఎప్పుడైనా నిధుల విడుదలకు ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నాయని అధికారులు చెప్తున్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

## ఏడాదిలో 75 శాతం హామీలు నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం మాది

## ఆగిరపల్లి మండలంలో 9425 మందికి గాను, సుమారు, రూ,4,12,9,950,కోట్ల పింఛన్లు పంపిణీ

ఆగిరపల్లి:జులై:01

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి లో సచివాలయ సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కొందరు లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి మంత్రి పింఛన్ సొమ్ము అందజేశారు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పెంచి అందచేస్తున్నామని అన్నారు రాష్ట్రంలో 65 లక్షల మంది కి ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరపల్లి మండలం చొప్పర మెట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పెన్షన్ మొత్తాన్ని 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి గత ప్రభుత్వానికి 5 సంవత్సరాల సమయం పడితే తాము 10 రోజుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచామన్నారు. ప్రతీ నెల మొదటి తేదీనే మొత్తం పెన్షనర్ల అందరికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందించడం జరుగుతుందని, ఆ సమయంలో ఇంట్లో లేని వారికి 2వ తేదీన పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఆ

# మళ్లీ యాక్షన్ లోకి హైడ్రా..

హైదరాబాద్, జూలై 1,

హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో మధురానగర్ మెట్రో స్టేషన్ దగ్గరలోని ఆక్రమిత పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. 60 ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాయి సారథినగర్ వాసులకు ఇది నిజంగా శుభవార్త. 1533 గజాల స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి విడిపించి, ప్రజలకు అంకితం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడ మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలో దశాబ్దాలుగా ఆక్రమణకు గురైన పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఇది సాయి సారథినగర్ నివాసితులకు 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి శుభప్రదం పలికింది. 1533 గజాల విస్తీర్ణంలోని ఈ పార్కు ఇప్పుడు స్థానిక ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ భూమి ఆక్రమణకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. 1961లో సాయి సారథినగర్ పేరుతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో 35 ప్లాట్లతో ఒక లేఅవుట్ను రూపొందించారు. ఈ లేఅవుట్ ప్లాన్‌లో 1533 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే.. లేఅవుట్ నిర్మించిన నారాయణ ప్రసాద్ వారసులు ఈ పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించుకున్నారు. అంతేకాకుండా.. వ్యవస్థలను ప్రభావితం చేసి, ఇంటి నంబర్ కూడా పొందినట్లు విచారణలో వెల్లడైంది. స్థానికులు పలుమార్లుకి ఫిర్యాదు చేసినప్పటికీ, 60 ఏళ్లుగా ఈ ఆక్రమణను తొలగించలేకపోయారు. దీంతో.. సాయి సారథినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ఆదేశాల మేరకు.. హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పార్కు స్థలం ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించారు. ఉదయం హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగి, పార్కు స్థలంలో ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. ఆ స్థలాన్ని పార్కుగా గుర్తించి, "ప్రొటెక్టెడ్ బై హైడ్రా" అనే బోర్డును ఏర్పాటు చేశారు. దశాబ్దాల తరబడి కొనసాగిన తమ పోరాటం హైడ్రా చొరవతో కేవలం కొద్ది రోజుల్లోనే పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చర్యతో.. ఆ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల పరిరక్షణకు, ప్రజల జీవన నాణ్యత మెరుగుదలకు హైడ్రా కట్టుబడి ఉందనడంలో సదేహం లేదు. భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా నిరోధించడానికి హైడ్రా నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉంది. స్థానిక ప్రభుత్వాలు, నివాసితుల భాగస్వామ్యంతో పార్కులు, బహిరంగ ప్రదేశాలను అభివృద్ధి చేసి, వాటిని కాపాడటం సమాజ ఆరోగ్యానికి, పచ్చదనానికి అత్యవసరం.

పాత అపార్ట్ మెంట్లకు గిరాకీ

హైదరాబాద్ లో పాత అపార్ట్ మెంట్లకు డిమాండ్ పెరుగుతుందా? అంటే అవుననే అంటున్నారు. నాలుగు దశాబ్దాల



క్రితం హైదరాబాద్ నగరం పెద్దగా విస్తరించలేదు. అయితే హైదరాబాద్ లో అప్పటికింకా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలేదు. మూడు దశాబ్దాల క్రితం అప్పుడప్పుడే ఐటీ రంగం ఊపందుకుంటుంది. దీంతోపాటు కార్పొరేట్ సిటీగా హైదరాబాద్ నగరం వృద్ధి చెందుతుందన్ననమ్మకం పెట్టుబడి దారుల్లో కలిగింది. అప్పటికే కేంద్ర ప్రభుత్వంలో నడిచే అనేక పరిశ్రమలు ఉన్నాయి. దీనికి తోడు మెడికల్ రంగానికి అడుగులు పడటంతో అపార్ట్ మెంట్ల సంస్కృతి విస్తరించింది. 1980వ దశకంలో అపార్ట్ మెంట్లు ప్రారంభమయినప్పటికీ 1990 నాటికి కొంత అపార్ట్ మెంట్లు ఊపందుకున్నాయి. అప్పట్లో నగరం విస్తరించకపోవడంతో పాత అపార్ట్ మెంట్లన్నీ ఇప్పుడు నగరం నడి బొడ్డున ఉన్నాయి. ఆబిడ్స్, లక్డీకాపూల్, అమీర్ పేట్ వంటి ప్రాంతాలతో పాటు తర్వాత ఐటీ రంగం బూమ్ తో ఏర్పడిన మాదాపూర్ లో కూడా అపార్ట్ మెంట్లు వెలిశాయి. అయితేఅప్పట్లో కొన్నిబడా సంస్థలు మాత్రమే అపార్ట్ మెంట్లు నిర్మించేవి. ఎక్కువగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టేవి. అప్పటికింకా ట్రిపుల్ బెడ్ రూమ్ ల సంస్కృతి రాలేదు. ఎక్కువగా సింగిల్, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు మాత్రమే జరిగాయి. అయితే అవి ఇప్పటికి పాత బడిపోయాయి. కానీ వాటి విలువ ఏ మాత్రం తగ్గలేదంటారు రియల్ నిపుణులు. ఆ అపార్ట్ మెంట్ ను కూల్చి తిరిగి నిర్మాణం చేపట్టి ఫ్లాట్ యజమానులకు కొత్తవి నిర్మించి ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. నిర్మాణ వ్యయం మాత్రం తామే భరిస్తామని అనేక మంది ముందుకు వస్తున్నారు. నాడు ఐదు నుంచి పది లక్షలు పెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లు ఒక సంవత్సరం నిర్మాణానికి వదిలేసినా తమ ఫ్లాట్ విలువ కోటి రూపాయలకుపైగానే పలుకుతుందని కొందరు అంగీకరిస్తున్నారు. అంతే కాదు కొత్త ఫ్లాట్ అప్పగించేంత వరకూ అప్పటి వరకూ అద్దెఇంట్లో ఉండాల్సి వస్తే వాటిని కూడా తాము చెల్లిస్తామని బిల్డర్లుముందుకు వస్తున్నారని అంటున్నారు. రీ కనస్ట్రక్షన్స్ ఇప్పుడు చాలా చోట్ల ప్రారంభయ్యాయని, పాత భవనంలో లీకేజీలు కూడా వస్తుండటంతో ఫ్లాట్ల యజమానులు కూడా ఎగిరి గంతేసి సంతకాలు పెడుతున్నారట. ఓల్డ్ అపార్ట్ మెంట్లకు ఇప్పుడు గిరాకీ పెరగడానికి కారణం అదే. స్థలం విలువ పెరగడంతో బిల్డర్ల దృష్టి వీటిపై పడిందంటున్నారు. సో.. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటే ఇదేనేమో.

# ప్రమాదాలను నివారించలేమా...

## నిర్లక్ష్యానికి భారీ మూల్యం...

మెదక్, జూలై 1,

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో 33మంది కార్మికులు చనిపోయారు. 20 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. తరచూ పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోవడం, వాటి వల్ల కార్మికులు చనిపోవడం లేదా తీవ్రంగా గాయపడిన సంఘటనలు ఇటీవలి కాలంలో బాగా పెరిగాయి. అయితే, ఈ పరిశ్రమల్లో ఎందుకు పేలుళ్లు జరుగుతాయన్న అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం. పరిశ్రమల్లో ఉత్పత్తి జరగాలంటే రసాయన పదార్థాలు వాడటం తప్పనిసరి. అందులో కొన్నిసార్లు ప్రమాదకరమైన రసాయనాలు కూడా వాడాల్సిన అవసరం ఉంటుంది. ఈ సందర్భంలో, రసాయన ప్రతిచర్యలు కొన్నిసార్లు నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. అంటే, రియాక్టర్లలో అధిక ఉష్ణోగ్రత, పీడనం పెరిగిపోయి నియంత్రణ కోల్పోయే పరిస్థితులు తలెత్తుతాయి. ఉష్ణాన్ని విడుదల చేసే ప్రతిచర్య సరిగా చల్లబడకపోతే, అవి పేలుడుకు దారితీస్తాయి.

రసాయన మిశ్రమాల వల్ల పేలుళ్లు

కొన్ని సందర్భాల్లో, పరిశ్రమల్లో ప్రమాదకర రసాయన పదార్థాలను వాడాల్సి వస్తుంది. వీటిని కార్మికులు తెలిసీ తెలియక కలిపినా, లేక పొరపాటున రెండు ప్రమాదకర రసాయన పదార్థాలు కలిసినా అవి తీవ్రమైన, వేగంతో ప్రతిచర్యకు దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రతిచర్యలు పేలుళ్లకు కారణం కావచ్చు. నిపుణులు చెప్పేది ఏంటంటే, కొన్ని రసాయనాలు సహజంగా అస్థిరంగా ఉంటాయి. ఉదాహరణకు, పెరాక్సైడ్‌లు వంటి రసాయన పదార్థాలు చిన్న మార్పులకు లోనైనా పేలుళ్లకు కారణం కావచ్చు. పరిశ్రమల్లో వినియోగించే రసాయనాల వల్ల, కొన్నిసార్లు ఉత్పత్తికి అవసరమైన వాయువులు వాడే సందర్భంలో ఈ పేలుళ్లు జరగవచ్చు. రసాయన ప్రక్రియ సందర్భంలో పెద్ద ఎత్తున వాయువులు జనించే అవకాశం ఉంది. వాటిని సరైన రీతిలో ఒత్తిడి లేకుండా బయటకు పంపించాల్సి ఉంటుంది. అలా వాటిని సరిగా బయటకు పంపకపోతే, రియాక్టర్లలో తీవ్రమైన ఒత్తిడి పెరిగి భారీ పేలుళ్లు జరిగే అవకాశం ఉంది. పైన చెప్పినవన్నీ రసాయన, వాయు పదార్థాల ప్రభావంతో జరిగే పేలుళ్లు. వీటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఈ ప్రమాదాలు జరగకుండా సంబంధిత యాజమాన్యం పర్యవేక్షణ జరపాల్సి ఉంటుంది. ఉద్యోగులకు, కార్మికులకు వీటిపై పూర్తి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అయితే, మానవ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలు, యంత్రాలలో లోపం, యంత్రాలను సరిగా వినియోగించకపోవడం వల్ల కూడా పేలుళ్లు జరిగే అవకాశం ఉంది. అవేంటో ఇప్పుడు చూద్దాం. పరిశ్రమల్లో వాడే పరికరాల్లో లోపాలు కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పాతబడిపోయిన పరికరాలు వాడటం, లేదా వాటి నిర్వహణ సరిగా ఉండకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. రియాక్టర్లు, బాయిలర్లు, పైప్‌లైన్‌లు, స్టోరేజ్ ట్యాంకుల అంతర్గత పీడనం, అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేక పేలిపోయే ప్రమాదం ఉంది. లీకేజీలు, తుప్పుపట్టడం, పూర్తిగా అరిగిపోవడం, సరిగా నిర్వహణ పనులు లేక మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల పరికరాలు బలహీనంగా మారి అధిక ఒత్తిడి లేదా ఉష్ణోగ్రత ఏర్పడినప్పుడు అవి పేలిపోతుంటాయని నిపుణులు చెబుతున్నారు. పరిశ్రమల్లో వాడే పంపులు, కంప్రెసర్‌లు, కూలింగ్ సిస్టమ్స్ వంటి కీలక యంత్రాలు సరిగా పనిచేయకపోయినా పేలుళ్లు జరుగుతాయి. ఈ యంత్రాలు సరిగా పని చేయకపోతే నియంత్రణ కోల్పోయి పేలుళ్లు జరిగే అవకాశం ఉంది. వీటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, సరిగా ఉందో లేదో సరి చూసుకోవాల్సి ఉంది.

సేఫ్టీ వాల్వ్‌లు పాడైనా ప్రమాదాలు

పరిశ్రమల్లో సేఫ్టీ వాల్వ్‌లు అత్యంత కీలకమైనవి. వీటిని బాయిలర్లు, రియాక్టర్లు, ప్రెషర్ వెసెల్స్, పైప్‌లైన్‌లు, రిఫ్రిజిరేషన్ సిస్టమ్స్ వంటి వాటిల్లో పీడనాన్ని తగ్గించేందుకు ఉపయోగిస్తారు. ఇవి అధిక పీడనం వల్ల ఏర్పడే ప్రమాదాల నుండి కార్మికులను, యంత్ర సామగ్రిని కాపాడటానికి ఉపయోగపడతాయి. ఇవి ఫెయిల్ అయితే అధిక పీడనం ఏర్పడి పేలుళ్లు సంభవించే అవకాశం ఉంది. పరిశ్రమలోని బాయిలర్లు, కంప్రెసర్‌లు, కూలింగ్ సిస్టమ్, రియాక్టర్లు వంటి యంత్రాలు గరిష్ట పీడనం ఎంతో అంతవరకు పని చేస్తాయి. అంతకన్నా పీడనం ఎక్కువైతే సేఫ్టీ వాల్వ్ తెరచుకోవాలి. ఇందుకోసం అవసరమైన సెన్సార్‌లు, ఇతర మెకానిజం ఏర్పాట్లతో వీటిని తయారు చేస్తారు. ఇవి ఫెయిల్ అయినప్పుడు ఆ అధిక పీడనం తట్టుకోలేక బాయిలర్లు, రియాక్టర్లు, ఇతర యంత్రాలు వాటి నిర్మాణం ఆ పీడన ఒత్తిడిని తట్టుకోలేక పేలిపోతాయి. పరిశ్రమల్లో విద్యుత్ లోపాల కారణంగా కూడా పేలుళ్లు జరుగుతాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల కొన్నిసార్లు అధిక విద్యుత్ ప్రవాహం జరగవచ్చు. దీని వల్ల వైర్లు కాలిపోయి మంటలు చెలరేగే అవకాశం ఉంది. ఈ మంటలు పక్కనే ఉన్న మండే అవకాశం ఉన్న రసాయన పదార్థాలు, వాయువులు లేదా ఇతర ద్రవాల ద్రమ్ములు అంటుకుని పేలే అవకాశం ఉంది. ఓవర్‌లోడింగ్, వైరింగ్ లోపాలు, పాత వైర్లు వాడటం, విద్యుత్ పరికరాలు ఫెయిల్ అవ్వడం కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వీటి వల్ల రసాయన పరిశ్రమల్లో, మండే స్వభావం ఉన్న ద్రవాలు, వాయువుల కారణంగా పేలుళ్లు జరిగే అవకాశం ఉంటుంది. మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగా పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. పరిశ్రమలో భద్రతా నియమాలు, అందుకు ఏర్పాటు చేసిన ప్రమాణాలను పరిశ్రమల్లో పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. బాయిలర్లు, రియాక్టర్లు, కూలింగ్ కంప్రెసర్‌లు వంటి చోట పని చేసే కార్మికులకు సరైన శిక్షణ లేకపోవడం కూడా ప్రధాన కారణం. దీంతో పాటు, యంత్రాలు, ఇతర పరికరాలను సరిగా వినియోగించకపోవడం, పాడైతే వెంటనే మార్చకపోవడం, పరిశ్రమల్లో వాడే రసాయన పదార్థాలను ఇష్టారీతిన ఎక్కడపడితే అక్కడ నిల్వ చేయడం, రక్షణ పరికరాలు వినియోగించకపోవడం వంటి అంశాలు కూడా పరిశ్రమల్లో భారీ ప్రమాదాలకు, పేలుళ్లకు కారణంగా చెప్పవచ్చు.

# రోడ్లపైనే విక్రయాలు..

# ముందుకు సాగేదెలా..

హైదరాబాద్, జూలై 1,

ఘట్ కేసర్ పట్టణంలో రైతు బజారు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు, చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుబజార్ ఏర్పాటుకు స్థల సేకరణ జరుపగా నిర్మాణ కార్య రూపం మాత్రం జరుగలేదు. ఇక్కడి రైతులు పండించిన కూరగాయలను ఉప్పల్ మా ర్కెట్ కు తరలించాల్సి వస్తోంది. రైతు బజా రు ఉన్నట్లయితే దళారులకు తావులేకుండా రైతులే నేరుగా వారు పండించిన కూరగాయలను అమ్ముకునే అవకాశం ఉంటుందిపట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి ఇరువైపులా అక్కడక్కడ కూరగాయల దుకాణాలు ఉన్నా, చిరువ్యాపారులు మాత్రం కాలనీలలోని రోడ్లపక్కనే సంతలు ఏర్పాటు చేసు కుని వారవారం అమ్ముకుంటున్నారు. ఘట్ కేసర్ అంబేద్కర్ కాలనీ ఎదులాబాద్ రోడ్డు లో ప్రతి శుక్రవారం, బుధవారం ఈడబ్ల్యూఎస్ కాలనీలో, గురువారం ఎన్ ఎఫ్ సి నగర్ లో, పోచారం మున్సిపల్ పరిధిలోని అ న్నోజిగూడ ఎస్ఐజీ కాలనీ రోడ్డు, బైపాస్ సర్వీస్ రోడ్డులో కూరగాయల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. చుట్టుపక్కల కాలనీల మహిళలు జాతీయ రహదారి వద్దకు వెళ్లడం కంటే తమ కాలనీ సమీపంలో విక్రయిస్తున్న కూరగాయల మార్కెట్లకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ధరలు ఎలా ఉన్నా పెద్ద సంఖ్యలో వచ్చి కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. రోడ్ల పక్కనే పెట్టి అమ్మకాలు జరుపడం వల్ల పూర్తిగా జనాలతో రోడ్లు నిండి ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదులాబాద్ రోడ్డులో భారీ వాహనాలు, బస్సులు, లారీలు, ఇతర వాహనాలు వేగంగా ప్రయాణిస్తుంటాయికూరగాయలు కొనుగోలులో నిమగ్నమైన మహిళలు, వారి పిల్లలకు ఎప్పుడు ఏప్రమాదం ముంచుకొస్తుందో తెలియకుండా ఉన్నది. సాయంత్రం నుండి రాత్రి 10 గంటల వరకు సాగే ఈకూరగాయల వ్యాపారాలకు తగిన సదుపా యాలు కూడా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. కూరగాయల వ్యాపా రుల వద్ద ఆయా మున్సిపాలిటీ వారు కొంత రుసుము వసూలు చేస్తున్నా వారికి ఎలాం టి సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం. అటు రైతులు, కూరగాయల వ్యాపారులు ఇటు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే కూరగాయలను ఒకే చోట అమ్ముకునే అవకాశం ఉండే రైతుబజార్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే రైతుబజార్ నిర్మించడంలో ఆలస్యం జరుగుతుందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యే క శ్రద్ధ తీసుకున్నట్లయితే రైతుబజార్ ఏర్పా టు త్వరలో నిర్మించడం కష్టమేమి కాదని పట్టణ, ఉమ్మడి మండల ప్రజలు చెప్పుకుంటున్నారు. గత జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి వెజ్, నాన్ వెజ్ బజార్ నిర్మాణాల కోసం ఘట్ కేసర్, పోచారం మున్సిపల్ ప్రాంతాలలో పలు స్థలాలను పరిశీలించిన విషయం తెలిసిందే. అదే కార్యరూపం దాల్చితే మాత్రం ఈప్రాంత రైతులకు, ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందన్నదినిజం.

## వాడపాలెం అడపా ప్రేమ్ చంద్ పై లోకేష్ ప్రజాదర్బార్ లో ఫిర్యాదు

ఉండవల్లి

ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేష్ మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్లో ప్రజల నుంచి మంత్రి విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితులు మోసం చేశారని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు మంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు. తమ కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అండతో తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట, వాడపాలెంకి చెందిన సజ్జల సన్నిహితులు అడపా ప్రేమ్చంద్, గుత్తుల అవినాష్, కట్టెవాటి బాలిరెడ్డి రూ.1.20 కోట్లు తీసుకుని మోసం చేశారని.. విచారించి తగిన న్యాయం చేయాలని బాధితుడు మన్నె సుబ్బారావు కోరారు. తాను మెడికల్ సీటు గురించి వారిని ప్రశ్నించగా.. అప్పటి సీఎంవో అధికారి ధనుంజయరెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తానంటూ రూ. 2 కోట్లు డిమాండ్ చేశారని లోకేష్కి బాధితుడు ఫిర్యాదు చేశాడు. అంత సొమ్ము చెల్లించలేమని చెప్పడంతో తాము కట్టిన నగదుకు బెంగుళూరులోని రామయ్య మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితులు తమను తీసుకెళ్లి సీట్ అలాట్మెంట్కు సంబంధించి నకిలీ లేఖను చేతిలో పెట్టి మోసం చేశారని మంత్రికి బాధితుడు ఫిర్యాదు చేశారు. నగదును తిరిగి ఇవ్వాలని కోరగా సజ్జల పేరుచెప్పి బెదిరిస్తున్నారని అన్నారు. తప్పుడు పత్రాలతో తమను మోసం చేశారని, తమకు రావాల్సిన నగదును తిరిగి ఇప్పించాలని బాధితుడు మన్నె సుబ్బారావు విజ్ఞప్తి చేశాడు. ఈ ఫిర్యాదుని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## జూలై 9న జరిగే దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయండి

నరసరావుపేట నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డు ఆయిల్ మిల్లు వద్ద మంగళవారం జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అందరికీ కరపత్రాలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన, నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ సంపదను ఆదానీ, అంబానీలకి తాకట్టు పెడుతూ అప్పనంగా దేశ సంపదని అప్పజెవటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, పెరిగినటువంటి ధరలను తగ్గించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, పార్టీ కార్యదర్శి సత్యనారాయణ రాజు, రోడ్డ అంజిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, తోట నరసింహారావు, కొవ్వూరి బాబు, సూర్యనారాయణ, అరుణ్ బాబు, జోజి, శ్రీను, గోవిందు, ఆదినారాయణ, మణికంఠ, శీను, అంజి,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నగళ్ళపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం

చాగలమర్రి

లఈ రోజు చాగలమర్రి మండలంలోని నగళ్ళపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు మొక్కజొన్న పంట అధికంగా సాగుచేస్తున్నారు. మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ కలుపు మొక్కలు పోషకాలు, నీరు మరియు ఇతర వనరుల కోసం పంటతో పోటీపడతాయి మరియు 35% వరకు దిగుబడి నష్టాన్ని కలిగిస్తాయి. అట్రాజిన్ మరియు సిమజైన్ అనేవి మొక్కజొన్నకు అత్యంత ప్రాచుర్యం పొందిన రెండు కలుపు సంహారకాలు, ఇవి విస్తృతమైన కలుపు మొక్కల ఆవిర్భావం మరియు పెరుగుదలను తనిఖీ చేస్తాయి.

# గౌడన్లలో మునుగుతున్న ఖరీఫ్ ధాన్యం

అదిలాబాద్, జూలై 1,

మంచిర్యాల జిల్లాలో 2024 వానా కా లం సీజన్‌కు సంబంధించి మిల్లుల్లో దిగిన సీఎంఆర్ ధాన్యం ఉందో..! లేదో..! తెలుసుకునేందుకు సివిల్ సప్లయ్ కమిషనర్ కార్యా లయం నుంచి ఆదేశాలిచ్చారు. వారం రోజుల్లోపు వానా కాలం సీజన్‌లో జిల్లాలోని 30 మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని తనిఖీ చేయనున్నారు. ఈ తనిఖీలతోనే మిల్లుల్లో ధాన్యం ఉందా! లేదా అనేది తేలడంతో పాటు, మిల్లుల్లో ఉన్న ధాన్యం ఆధారంగానే ఉన్నతాధికారులు వానా కాలం సీజన్ సీఎంఆర్‌కు ఎక్స్ టెన్షన్ ఇచ్చే అవకాశం ఉంటుం ది. తనిఖీల అనంతరం భయటపడనుందిజిల్లాలోని 30 మిల్లుల్లో ఎఫ్సీఐ అధికారులతో పాటు పౌరసరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ సభ్యులు జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ (జేపీవీ) చేయనున్నారు. సివిల్ సప్లయ్ కమిషనర్ ముజామ్మిల్ ఖాన్ నుంచి అందిన ఆదేశాల మేరకు ఈ నెల ఆరవ తేదీలోపు తనిఖీలు చేసి నివేధికను ఉన్నతాధికారులకు అందజేయాల్సి ఉంటుం ది. నివేధిక ఆధారంగానే సీఎంఆర్ పెట్టేందుకు మిల్లర్లకు గడువు ఇవ్వనున్నారు. 2024-వానాకాలానికి సీఎంఆర్ కింద జిల్లాలో 30 బాయిల్డ్, రా రైస్ మిల్లులకు 78,879 మెట్రిక్ టన్నులు కేటాయిం చారు. మిల్లింగ్ చేసి 53,120 మెట్రిక్ టన్ను ల (1832 ఏసీకేల) బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 32,891 మెట్రిక్ టన్నులు (1134 ఏసీకేలు) అందజేశారంటే 62 శాతం సీఎంఆర్ పెట్టినట్టు. ఇంకా 20,229 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాల్సి ఉంది. జేపీవీలో మిల్లుల్లో ధాన్యం ఉందో..! లేదో...! ఎంత ధాన్యం షార్టేజీ ఉందో భయటపడనుంది. 30 మిల్లుల్లో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండాలి కానీ ఇప్పటికే చాలా మిల్లుల్లో ఖరీఫ్ ధాన్యం మాయమైనట్టు సమాచా రం. జేపీవీలో అది నిర్ధారణ కానుందని కొం దరు మిల్లర్లే బాహాటంగా చెప్పుకొస్తున్నారు. సివిల్ సప్లయ్ కమిషనరేట్ కార్యాలయం నుంచి జూన్ 28వ తేదీన జిల్లాలోని మిల్లు ల్లో జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ చేయాల ని ఆదేశాలు వచ్చినా ఇప్పటి వరకు ఇంకా సంబంధిత అధికారులు మొదలే పెట్టలేదు. ఆరు రోజుల్లో 30 మిల్లుల్లో ఉండాల్సిన 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం బస్తాలను కౌంటింగ్ సాధ్యపడుతుందా..? మిల్లుల్లో ధాన్యం బస్తాలు కౌంటింగ్ కు అనుకులంగా నిలువ చేసి ఉండవు, ఇలాంటి సమయంలో ధాన్యం అమ్ముకున్న మిల్లర్లు ఈజీగా బయటపడే అవకాశం లేకపోలేదు. మిల్లుల్లో ధా న్యం బస్తాలను కౌంటింగ్ కు అనుకూలంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులు ఎన్ని సార్లు చెప్పినా ఏ ఒక్క మిల్లులో అలా ఉండవనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి తరుణంలో ఆరు రోజుల్లో కౌంటింగ్ తూతూ మంత్రంగానే జరుగనుందా..! వేచి చూడాలి మరి...

==================

# ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి: జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



వైయస్సార్ కడప జిల్లా,జూలై 01 : పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన పిర్యాదులు ఎర్రగుంట్ల మండలానికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ పీజీ వరకు చదువుకున్నానని ఎర్రగుంట్లలో బాలాజీ ఆశ్రమంలో టేక్ కేర్ ఉద్యోగం ఇప్పించి ఉపాధి కల్పించాలని అర్జీని సమర్పించారు. సిద్ధవటం మండలం ఎసవపేట గ్రామానికి చెందిన శాంతమ్మ అనే మహిళ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని ఇటీవల భర్త చనిపోయారని వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామానికి చెందిన వెంకట సుబ్బమ్మ అనే మహిళా మా గ్రామంలో మూడు సెట్ల స్థలం ఉందని మా స్థలం పక్కన ఉన్న రాస్తాతో కలిపి మా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారని భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసీ, ఇన్చార్జ్ డిఆర్ఓ వెంకటపతి, డ్వామా పిడి ఆది శేషారెడ్డి, , డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తిత్వం, మచ్చలేని సేవలు.. మనిషి జీవితాన్ని పరిమళింపజేస్తుంది : జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.





కడప, జూలై 01(భారత శక్తి) : మంచి వ్యక్తిత్వం, విధి నిర్వహణలో మచ్చలేని సేవలు ఒక ఉద్యోగి యొక్క జీవితాన్ని ప్రశంసల కుసుమాలతో పరిమళింపజేస్తాయని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. కలెక్టర్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ జి. శ్రీనివాసులు, తెలుగుగంగ ప్రాజెక్టు డివిజన్-1 డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్య, జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబారెడ్డి ల పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభకు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

విధి నిర్వహణలో ప్రజల జీవితంలోకి తొంగి చూసినపుడే.. వారి స్థితిగతులు, సాధక బాధలు అర్థం అవుతాయన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పని చేసినప్పుడే.. అధికారులకు అన్ని స్థాయిల నుండి గుర్తింపు, ప్రశంసలు అందుతాయన్నారు. 30 ఏళ్ళ పైబడిన తమ రెవెన్యూ సర్వీసులో శ్రీనివాసులు గారు స్పెషల్ కలెక్టర్, డిఆర్వో హెూదాల్లో పని చేశారని, అలాగే పుల్లయ్య గారు డిప్యూటీ కలెక్టర్ గా మరిన్ని హెూ, సుబ్బారెడ్డి గారు సీనియర్ అసిస్టెంట్ గా అనేక కీలకమైన బాధ్యతలను నిర్వహించారన్నారు. వీరందరూ ఒకే రోజు పదవీ విరమణ పొందడం రెవెన్యూ సర్వీసులో వారి బాధ్యతాయుతమైన సేవలను గుర్తు చేస్తుందన్నారు. జీవితంలో ప్రతి వ్యక్తికి కుటుంబం అనేది ఒక బాధ్యతాయుతమైన బంధం అని.. పదవీ విరమణ తర్వాత ఎలాంటి ఉద్యోగ ఒత్తిళ్ళు లేని.. ప్రశాంత శేష జీవనాన్ని కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రధాన్యతనివ్వాలన్నారు. అంతేకాకుండా.. సమాజంలో పేదరికాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పి-4 విధానంలో భాగస్వామ్యం అవుతూ.. విశ్రాంత జీవితంలో సమాజ సేవ చేస్తూ కూడా తరించవచ్చన్నారు. ఎంతో కాలం పాటు.. ఉద్యోగ జీవితంలో పై అధికారులకు సహకారం అందించిన ఉద్యోగులను జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి ఒక మధుర జ్ఞాపకం అని.. అలాంటి రోజును ఆనందంగా గడిపేలా.. ఉద్యోగులు అందరూ కూడా బాధ్యతాయుతంగా పనిచేసేయాలని, ఉద్యోగ కాలమంతా కర్తవ్య నిబద్ధతతో పని చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్.. శ్రీనివాసులు, పుల్లయ్య, సుబ్బారెడ్డిలను శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఆయా విభాగాల ఉద్యోగులు జ్ఞాపికలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, జిఎన్ఎస్ఎస్ నూతన స్పెషల్ కలెక్టర్ నీలమయ్య, సీపీవో హాజరతయ్య, డిప్యూటీ కలెక్టర్ శాంతమ్మ, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక పరిపుష్టి అవగాహనపై పోస్టర్లను ఆవిష్కరించిన జేసీ.




కడప, జూలై 01(భారత శక్తి): సంతృప్తి కరమైన ఆర్థిక పరిపుష్టిపై 3 నెలల పాటు నిర్వహించే క్యాంపెయిన్ కు సంబంధించి.. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, బ్యాంకింగ్ రంగం ప్రచురించిన పోస్టర్లను ఎల్డిఎం, బ్యాంకు అధికారులతో కలిసి సభాభవన్ లో జిల్లా జేసీ అదితిసింగ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె.మాట్లాడుతూ.. సమాజంలో ప్రతికుటుంబానికి ఆర్థిక పరిపుష్ఠి చేకూరేలా.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సి ఉందన్నారు. ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా యంత్రాంగం, బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# వైసీపీ కార్యకర్త ఇల్లు కూల్చివేతపై ఎంపీ అవినాష్ రెడ్డి గరం గరం





భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 1: బద్వేలు మండలం బయనపల్లెలో ఇటీవల కూల్చివేసిన వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని పరిశీలించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూల్చివేశారు.దీనిపై వైఎస్ అవినాష్ రెడ్డి మాటలాడుతూ ఎనిమిదేళ్లుగా అక్కడే నివాసం ఉంటుంటే ఇప్పుడు చెరువు భూమి అంటూ కూల్చివేయడం దారుణం కేవలం శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్సీపీ వ్యక్తి కావడంతోనే ఇలాంటి కక్షపూరిత చర్యలకు దిగారు.బడి, గుడి వద్దే మద్యం షాపులున్నాయని చెప్తే పట్టించుకోరు కానీ..రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రం అమలు చేస్తున్నారు,8 సంవత్సరాల క్రితం టిడిపి ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి ఇంటి పక్కనే సిసి రోడ్డు కూడా వేయడం జరిగింది. అప్పుడు చెరువుతట్టు అని తెలియదా ఈ ప్రభుత్వానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిగారు కూటమి రెడ్ బుక్ రాజ్యాంగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది.రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారు అని వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం: డాక్టర్ కాశీనాథ్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 01: నిర్మల్ భైంసా, డాక్టర్స్ డే సందర్భంగా నిర్మల్ జిల్లా భైంసాలో లయన్స్ క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలో భైంసా ఏరియా హాస్పిటల్‌లో వైద్యులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ ముత్యం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.లయన్స్ క్లబ్ సభ్యులు మోహన్ రావు, శేష రావు, కిషోర్ పటేల్, శివ కుమార్ బాచువర్, శేషారావు సోలంకిపటేల్ తదితరులు హాజరై వైద్య సిబ్బందికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆరోగ్య రంగంలో డాక్టర్ల సేవలు అమూల్యమైనవని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యుల పాత్రను గుర్తు చేస్తూ, లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కాశీనాథ్. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పద్మావతి బోస్లే.వైద్యుడు డాక్టర్ ముత్యం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.లయన్స్ క్లబ్ సభ్యులు మోహన్ రావు, శేష రావు, కిషోర్ పటేల్, శివ కుమార్ బాచువర్, శేషారావు సోలంకిపటేల్ తదితరులు హాజరై వైద్య సిబ్బందికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు.

# జాతీయ డాక్టర్స్ డే దినోత్సవం వేడుకలు మందమర్రిలో




మందమర్రి, జులై 01 (భారత శక్తి): జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు మందమర్రి పట్టణ ఓల్డ్ బస్టాండ్ ఆరోగ్య కేంద్రం వద్ద వేడుకలు జరుపుకున్నారు మందమర్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆర్ రమేష్, రెండు సంవత్సరములు నుండి వారి యొక్క సేవలు ప్రజలకు అందిస్తున్నారు వారికి స్టాఫ్ అందరూ కలిసి డాక్టర్ కి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వైద్యులను గౌరవిస్తూ వారు అందించే సేవలను గుర్తిస్తూ దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులుగా వారు సమాజానికి అందించే సేవలను గుర్తిస్తూ భారతదేశంలో జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం చేస్తున్నారు.వైద్యాన్ని వృత్తిగా కాకుండా దానినో బాధ్యతగా తీసుకుంటూ ప్రజలకు సేవలు అందిస్తోన్న వైద్యులను గుర్తిస్తూ వారికి థ్యాంక్యూ చెప్పేందుకు ఈ స్పెషల్ డే నిర్వహిస్తున్నారు.తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరి ప్రాణాలనో కాపాడుతున్న వారందరి సేవలు గుర్తించడమే లక్ష్యంగా దీనిని చేస్తున్నారు.జాతీయ వైద్యుల దినోత్సవ చరిత్ర

ఇండియాలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1991 నుంచి నిర్వహిస్తున్నారు. ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా జూలై 1వ తేదీన ఈ డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వైద్య, ప్రజా సేవ రంగంలో ఆయన చేసిన కృషికి గౌరవిస్తూ వైద్యుల దినోత్సవం చేయడమే కాకుండా.భారతరత్న కూడా ఇచ్చి భారతప్రభుత్వం గౌరవించింది అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం స్టాఫ్ స్థానికులు పాల్గొన్నారు.

# జాతీయ డాక్టర్స్ డే దినోత్సవం వేడుకలు మందమర్రిలో



మందమర్రి, జులై 01 (భారత శక్తి): జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు మందమర్రి పట్టణ ఓల్డ్ బస్టాండ్ ఆరోగ్య కేంద్రం వద్ద వేడుకలు జరుపుకున్నారు మందమర్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆర్ రమేష్, రెండు సంవత్సరములు నుండి వారి యొక్క సేవలు ప్రజలకు అందిస్తున్నారు వారికి స్టాఫ్ అందరూ కలిసి డాక్టర్ కి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వైద్యులను గౌరవిస్తూ వారు అందించే సేవలను గుర్తిస్తూ దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులుగా వారు సమాజానికి అందించే సేవలను గుర్తిస్తూ భారతదేశంలో జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం చేస్తున్నారు.వైద్యాన్ని వృత్తిగా కాకుండా దానినో బాధ్యతగా తీసుకుంటూ ప్రజలకు సేవలు అందిస్తోన్న వైద్యులను గుర్తిస్తూ వారికి థ్యాంక్యూ చెప్పేందుకు ఈ స్పెషల్ డే నిర్వహిస్తున్నారు.తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరి ప్రాణాలనో కాపాడుతున్న వారందరి సేవలు గుర్తించడమే లక్ష్యంగా దీనిని చేస్తున్నారు.జాతీయ వైద్యుల దినోత్సవ చరిత్ర

ఇండియాలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1991 నుంచి నిర్వహిస్తున్నారు. ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా జూలై 1వ తేదీన ఈ డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వైద్య, ప్రజా సేవ రంగంలో ఆయన చేసిన కృషికి గౌరవిస్తూ వైద్యుల దినోత్సవం చేయడమే కాకుండా.భారతరత్న కూడా ఇచ్చి భారతప్రభుత్వం గౌరవించింది అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం స్టాఫ్ స్థానికులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో చిన్నారులు వైద్యులైన వేళ.

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 01:

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు వైద్యుల వేషధారణలో పలు రకాల వైద్య సేవలు అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. వైద్యశాలలో డాక్టర్లు నిర్వహించే వివిధ రకాల వైద్య పరీక్షల నమూనాలను చిన్నారులు ప్రదర్శించారు. థర్మా మీటర్ తో జ్వరం పరీక్షించడం, ముక్కు చెవులను, నాడీని పరీక్షించి వైద్య సలహాలు ఇవ్వడం , ఆపరేషన్ థియేటర్లో వైద్యులు నిర్వహించే నమూనా పరీక్షలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను రక్షిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తాము ఇబ్బందులు పడుతూనే వేలాదిమంది రోగులను రక్షించి ప్రాణదాతలయ్యారని తెలిపారు. మనదేశ ప్రాచీన చరిత్రలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు ధన్వంతరి మొదలుకొని ప్రస్తుతం అత్యాధునిక వైద్యుల వరకు మన దేశ వైద్య కీర్తిని చాటి చెప్పున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చోరీకి గురైన మొబైల్ ఫోన్లను తిరిగి అందించిన మందమర్రి ఎస్ ఐ

మందమర్రి, జులై (భారత శక్తి ):

మందమర్రి ప్రజల ఆస్తుల పరిరక్షణే తమ ప్రథమ కర్తవ్యమని చాటుతూ, మందమర్రి పోలీసులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అద్భుతమైన ఫలితాలను సాధించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన %జజు×=% (సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 197 పోగొట్టుకున్న మరియు చోరీకి గురైన మొబైల్ ఫోన్లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.



ఇటీవల రికవరీ చేసిన ?1.2 లక్షల విలువైన 07 మొబైల్ ఫోన్లను మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి మంగళవారం నాడు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆస్తులను కాపాడటంలో నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...

“రామగుండం పోలీస్ కమిషనర్ , మంచిర్యాల డిసిపి మార్గనిర్దేశంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో %జజు×=% ఫిర్యాదుల కొరకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాము. మందమర్రి స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు %జజు×=% పోర్టల్‌లో 280 ఫిర్యాదులు నమోదు కాగా, మా బృందాల కృషితో 197 ఫోన్లను రికవరీ చేసి, వాటి యజమానులకు అప్పగించాము. మిగిలిన ఫోన్లను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకుంటాము. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగం. దానిని పోగొట్టుకున్నప్పుడు ప్రజలు పడే ఆవేదనను మేము అర్థం చేసుకోగలం. అందుకే, టెక్నాలజీ సహాయంతో వారికి సత్వర సేవలు అందించడమే మా లక్ష్యం,” అని తెలిపారు.

%జజు×=% – మీ ఫోన్‌కు పోలీస్ రక్షణ

%జజు×=% పోర్టల్ అనేది పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఫోన్లను గుర్తించడానికి అత్యంత శక్తివంతమైన సాధనం. ఈ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగానే, ఆ ఫోన్ %×వీజు×% నంబర్ బ్లాక్ చేయబడుతుంది. దీనివల్ల దేశంలో ఏ నెట్‌వర్క్‌లోనూ ఆ ఫోన్ పని చేయదు. ఇది దొంగలకు ఫోన్‌ను ఉపయోగించడం అసాధ్యంగా మార్చి, ఫోన్ల రికవరీని సులభతరం చేస్తుంది.ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా అది దొంగతనానికి గురైనా, ఏమాత్రం ఆందోళన చెందకుండా వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలి:

లి వెంటనే %ఙఙ.ఎవఅతీ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ ఫోన్‌ను బ్లాక్ చేయండి.అదేవిధంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తక్కువ ధరకు మొబైల్ ఫోన్లు అమ్మినట్లయితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని అటువంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.తమ మొబైల్ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, మందమర్రి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల నిబద్ధత మరియు కృషి తమకు ఎంతో భరోసాని ఇచ్చిందని వారు పేర్కొన్నారు.

ప్రజల భద్రత, వారి ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా మందమర్రి పోలీస్ పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

మొబైల్ రికవరీలో కీలకపాత్ర పోషించిన టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ని ఈ సందర్భంగా సిఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్తాలేని ప్రత్యేకాధికారులు..సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జులై 01:

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో ని గ్రామపంచాయతీలో గ్రామాల్లో పాలకవర్గాల గడువు 17నెలల క్రితం ముగియగా ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. అప్పటి నుంచి రాష్ట్రంలో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. పేరుకు ప్రత్యేకాధికారుల పాలనైనా పని ఒత్తిడితో అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడట్లేదు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నిధులు లేక, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ లేక పల్లెలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి.

ప్రత్యేకాధికారులు..

కుబీర్ మండలంలో మొత్తం 40 గ్రామపంచాయతీలు ఉండగా వాటికి ప్రత్యేకాధికారులుగా నియమితులైనారు.

నిధులు లేవు...అభివృద్ధి లేదు

గ్రామ పంచాయతీలకు నిధులు కరువయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గ్రాంట్లు రాకపోవడంతో అభివృద్ధి, పరిపాలన కుంటుపడింది. పాలకవర్గాలు ఉన్నంత కాలమే కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఆ తర్వాత నుంచి నిధుల విడుదలను నిలిపివేసింది. స్థానికంగా వచ్చే పన్నుల ఆధారంగానే జీత భత్యాలు చెల్లిస్తున్నారు. అత్యవసర పనులకు పంచాయతీల్లో ఒక్క రూపాయి లేక వాటి నిర్వహణ భారమైంది. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఈనెల 20 నుంచి 28వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు రాగా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.





ఒత్తిడిలో పంచాయతీ కార్యదర్శులు.

గ్రామ పంచాయతీలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు గ్రామాల్లో పనిచేస్తున్న కార్యదర్శులపై పనిభారం ఎక్కువైంది. పంచాయతీలకు నిధుల సమస్య ఉండడంతో తమకు ప్రభుత్వం నుంచి నెలనెలా వచ్చే జీతాలను సైతం గ్రామపంచాయతీ అవసరాలకు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇదే తీరు కనిపిస్తుంది. ప్రత్యేకాధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో భారమంతా తమపైనే పడుతుందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు లేక, జీతాలు చెల్లించలేక, గ్రామాలలలో సమస్యలను తీర్చలేక మానసిక ఒత్తిడి, ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చేసేదేమీ లేక అప్పులు తెచ్చి మరీ కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు.

రాష్ట్రంలోని సర్పంచుల పదవీ కాలం జనవరి 31, 2024వ తేదీన ముగిసింది. నాటి నుంచి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో పంచాయతీల పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలన్న నిబంధన ఉన్నా అది అమలు కాలేదు. గ్రామ పంచాయతీల్లో నిధులు లేక గ్రామాలలో పారిశుద్ధ్య పనులకు ఇబ్బందవుతుంది. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాల మేరకు తొందరలో స్థానిక ఎన్నికలు పూర్తి చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి:జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

### సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి

### మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 01

కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు.

పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు.

కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా జిల్లా

# “జులై 9 దేశవ్యాప్త కార్మిక సమ్మె” కు వామపక్షాల సంపూర్ణ మద్దతు.

–రాజ్యాంగ శాసనబద్ధ స్వేచ్ఛకు ఆటంకాలు సృష్టిస్తున్న పాలక ప్రభుత్వాలు.

–వామపక్షాల ఐక్య కార్యచరణ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 01: కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బాదుల్లా అధ్యక్షతన, జులై 9 దేశవ్యాప్త ఆల్ ట్రేడ్ యూనియన్ సమ్మెకు మద్దతుగా, కడప జిల్లాలోని ఏడు వామపక్ష పార్టీల



కార్యచరణ సమావేశం జరిగింది.

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి, ఎన్.డి.ఏ. ప్రభుత్వం 2014 నుండి 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తుందని, దేశంలో నెలకొని ఉన్న సంకీర్ణ రాజకీయాల యుగాన్ని మతతత్వేకరిస్తున్నదని ఆరోపించారు. బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘిక విధానాలు, దేశ ప్రజలను, పేదలను పీడించేవిగా ఉన్నాయని తెలిపారు. భారత రాజ్యాంగ శాసనబద్ధ స్వేచ్ఛకు ఆటంకాలు సృష్టిస్తూ, భారత రాజ్యాంగ పీఠికలోని లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, కార్మికుల హక్కులు, పౌరుల హక్కులు మంట కలుపుతోందని విమర్శించారు. భారత సమ్మిళిత సంస్కృతిపై బలవంతంగా కేంద్రీకరణ, వాణిజీకరణ, మతతత్వీకరణలను రుద్దుతోందని ఈ విధానాలు దేశ సమైక్యత సమగ్రతలకు భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశ ప్రజల ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్నాయని వీటిని కార్మిక వర్గం ప్రతిఘటించాలన్నారు. దేశవ్యాప్త జూలై 9 సార్వత్రిక సమ్మె సందర్భంగా వామపక్ష పార్టీలు ట్రేడ్ యూనియన్లకు బహటంగానే సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిజం–లేనినిజం) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఓబయ్య., భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ – లేనినిస్టు) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ.రాము., ఆర్.ఎస్.పి. జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు., ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి జయవర్ధన్., ఆర్.ఎం.పి.ఐ. జిల్లా కార్యదర్శి రమణయ్య., సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎం.ఎల్)లిబరేషన్, ఆర్.ఎస్.పి, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్.ఎం.పి.ఐ, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు ఏ.రామ్మోహన్, కే.శ్రీనివాసులు రెడ్డి, బి..దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జులై 9 దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి : బహుజన వామపక్ష కార్మిక సంఘాల,జెసి,రాష్ట్ర కమిటీ పిలుపు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 01: మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రం శివాజీ నగర్ లో, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,బిఎల్ టీయూ, రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, జిల్లా కమిటీ ఆద్వర్యంలో జూలై 9న జరిగే సమ్మె జయప్రదంకై జిల్లా సదస్సు నిర్వహించారు. దీనికి జిల్లా నాయకులు, సైయ్యద్ అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్ధిరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుజన వామపక్ష కార్మిక సంఘాల జెఎసి,భాగస్వామ్య కార్మిక సంఘాలు, ఎఐసిటీయు, బిఎల్ టీయూ, టీ యుసిఐ, ఎఐఎఫ్ టీయూ, ఐఎఫ్ టీయూ, టీయస్ పి యస్, కే హెచ్ పియస్, టీఎఫ్ టీయూ, బిఎఫ్ టీయూ,తదితర కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జులై 9న జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జూలై 9న జరిగే జాతీయ సమ్మె లో తెలంగాణ రాష్ట్రములోని అన్ని రంగాల కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

స్వాతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దుచేసి, పెట్టు బడి దారులకు అదాని, అంబనీ లకు ఉపయోగపడే చట్టాలను తీసుకరావడం కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బీడీ పరిశ్రమపై పెట్టిన ఆంక్షలు ఎత్తి వేయాలని, జి,యస్, టీ,కోష్టా చట్టం రద్దు చేయాలని, యావత్తు కార్మికలోకం ముక్తకంఠంతో నినదిస్తున్నా, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పోరేట్ పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం దేశ ప్రజలు,కార్మికుల పైన భారాలు వేస్తూ, ధరలు పెంచుతూ, కార్మికుల పనిగంటలు పెంచుతూ, కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రజల్ని కార్మికుల్ని హక్కులు లేకుండా కట్టు బానిసల్లాగ దిగజారుస్తూ ప్రజాస్వామ్య దేశంలో నియంత పరిపాలన లాగా మారుస్తూ, రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కుల్ని తొలగిస్తున్నారు. యావత్తు కార్మిక లోకం ప్రజా హక్కుల కోసం జరుగుతున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. జూలై 9న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు, వేణు,రవి, బీడీ కార్మికులు పాల్గొన్నారు,

# రైల్వే సూపర్ యాప్ వచ్చేసింది.. ఇక అన్ని సేవలూ ఒకేచోట




రైల్వేకు సంబంధించిన అన్ని సేవలూ ఒకేచోట అందించే సూపర్ యాప్ అందుబాటులోకి వచ్చింది. తొలుత స్వరైల్ పేరిట ఈ సూపర్ యాప్‌ను పరీక్షించిన రైల్వే శాఖ.. తాజాగా రైల్‌వన్ పేరిట పౌరులందరికీ అందుబాటులోకి తెచ్చింది. దీని సాయంతో రిజర్వ్‌డ్/ అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టికెట్లు, రైళ్ల ఎంక్వైరీ, పీఎన్‌ఆర్, జర్నీ ప్లానింగ్, రైల్ మదద్, ఫుడ్ ఆన్ ట్రైన్ వంటి సేవలు పొందొచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సూపర్ యాప్‌లో ప్రస్తుతానికి అందుబాటులోకి వచ్చిన సేవలన్నీ ఆన్‌లైన్‌లో, యాప్ రూపంలో వేర్వేరుగా అందుబాటులో ఉన్నాయి. ఒక్కో సేవకు ఒక్కో యాప్ ఉంది. వీటన్నింటినీ ఒకేచోట అందించడమే ఈ సూపర్ యాప్ లక్ష్యం. దీన్ని కొన్ని నెలలుగా పరీక్షించిన రైల్వేశాఖ.. ఎట్టకేలకు యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. మున్ముందు మరిన్ని సేవలను ఇందులో జోడించే అవకాశం ఉంది. ఈ యాప్‌ను అభివృద్ధి చేసిన సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లాంచ్ చేశారు.



# దశాబ్దాల కనిష్ఠానికి బ్యాంకుల మొండి బకాయిలు


ముంబయి: బ్యాంకింగ్ వ్యవస్థలో స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) ఈ ఏడాది మార్చిలో దశాబ్దాల కనిష్ఠమైన 2.3 శాతానికి చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) వెల్లడించింది. 2024 సెప్టెంబరులో ఇవి 2.6 శాతంగా ఉన్నాయి. 2027 మార్చికి 46 బ్యాంకుల ఎన్‌పీఏలు మళ్లీ 2.6 శాతానికి చేరొచ్చని ఆర్‌బీఐ అర్ధ సంవత్సర 'రిజర్వ్ ఫైనాన్షియల్ స్టెబిలిటీ' నివేదికలో పేర్కొంది. గత దశాబ్దంలో బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు అత్యంత తీవ్రమైన సవాలుగా ఉన్నాయి. కార్పొరేట్ రంగంలో ఒత్తిడి వల్ల మొండి బకాయిల సమస్య తీవ్రంగా మారింది. అనంతరం బ్యాంకులు చేపట్టిన చర్యలతో మొండి బకాయిలు క్రమంగా మెరుగుపడ్డాయి. గత అయిదేళ్లలో స్థూల ఎన్‌పీఏలు తగ్గడానికి సాంకేతిక రైటాఫ్‌లతో పాటు రుణ రైటాఫ్‌లు ప్రధాన కారణమని, భవిష్యత్‌లో వీటిని వసూలు చేసుకోవచ్చని నివేదిక వివరించింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల రైటాఫ్‌లు, స్థూల ఎన్‌పీఏల మధ్య నిష్పత్తి 2023-24లో 29.5 శాతం నుంచి 2024-25లో 31.8 శాతానికి పెరిగింది. ప్రైవేట్ రంగ బ్యాంకులు, విదేశీ బ్యాంకుల రైటాఫ్‌లు పెరగ్గా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల రైటాఫ్‌లు స్వల్పంగా తగ్గాయి. స్థూల ఎన్‌పీఏల్లో వ్యవసాయ రంగ వాటా అత్యధికంగా 6.1 శాతంగా ఉంది. వ్యక్తిగత రుణాలు 1.2 శాతంగా ఉన్నాయి. అగ్రగామి-100 రుణగ్రహీతల్లో ఒక్కటి కూడా ఎన్‌పీఏగా మారలేదు.

2025 మార్చికి క్రెడిట్ కార్డు రుణాల్లో ప్రభుత్వ బ్యాంకుల స్థూల ఎన్‌పీఏలు 14.3 శాతానికి పెరిగాయి. 2024 సెప్టెంబరుకు ఇవి 12.7 శాతంగా ఉన్నాయి. క్రెడిట్ కార్డు విభాగంలో ప్రైవేటు బ్యాంకుల ఎన్‌పీఏలు 2.1% వద్ద స్థిరంగా ఉన్నాయి.

అంతర్జాతీయ వృద్ధిలో భారత్ కీలకం: అంతర్జాతీయ వృద్ధిలో కీలక చోదకంగా భారత ఆర్థిక వ్యవస్థ కొనసాగుతోందని ఆర్‌బీఐ తెలిపింది. బలమైన స్థూల ఆర్థిక మూలాలు, అనుకూలమైన విధానాలు ఇందుకు దోహదపడుతున్నాయని వెల్లడించింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ బలాలను ప్రపంచ వాణిజ్య అనిశ్చితులు పరీక్షిస్తున్నాయని అభిప్రాయపడింది. 'స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకుల్లో ఉన్నాయి. భౌగోళిక పరిస్థితులు, విధానాల్లో మార్పులు ఇందుకు కారణమవుతున్నాయి. దేశీయ ఆర్థిక వ్యవస్థ మాత్రం మెరుగ్గా ఉంది. బ్యాంకులు, ఇతర బ్యాంకింగ్ సంస్థల బ్యాలెన్స్ షీట్లు మెరుగ్గా ఉన్నాయి. ఫలితంగా రేట్ల కోతలకు అవకాశం ఇస్తున్నాయి' అని ఆర్‌బీఐ నివేదికలో పేర్కొంది.

ఆర్థిక స్థిరత్వమే కీలకం: సంజయ్ మల్హోత్రా

వృద్ధికి ధరలను అదుపు చేయడంతో పాటు ఆర్థిక స్థిరత్వం చాలా కీలకమని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పుల వల్ల విధానపరమైన జోక్యాలు సవాళ్లుగా మారాయని అన్నారు. 'వినియోగదారుల భద్రతకు ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు కట్టుబడి ఉన్నాయి. సామర్థ్యాలు, వృద్ధి మెరుగుపరచడానికి వినూత్నతను ముందుకు తీసుకెళ్లడం చాలా అవసరం' అని మల్హోత్రా పేర్కొన్నారు.






# 'ఓవర్ టైమ్ వద్దు'.. ఉద్యోగులకు ఇన్ఫీ మెయిల్స్.. తెర పైకి 70 గంటల వ్యాఖ్యలు

ప్రముఖ ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ తమ ఉద్యోగుల వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై కీలక సూచనలు చేసింది. పని గంటలకు మించి పని చేయొద్దని సూచించింది. అదనపు గంటలు పనిచేస్తున్న వారికి వ్యక్తిగతంగా ఇ-మెయిల్స్ పంపిస్తోంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచిస్తోంది. ఈనేపథ్యంలో పలువురు ఇన్ఫీ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తి వ్యాఖ్యలను ప్రస్తావిస్తున్నారు.

దేశంలో అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన ఇన్ఫోసిస్‌లో దాదాపు 3.23 లక్షల మంది పని చేస్తున్నారు. 2023 నవంబర్ నుంచి ఈ సంస్థ హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అవలంబిస్తోంది. నెలలో కనీసం 10 రోజుల పాటు ఆఫీసుకొచ్చి పని చేయాలని ఉద్యోగులకు సూచించింది. అయితే, ఐటీ ఉద్యోగులు అదనపు పని గంటలు, నిద్రలేమి, టైమ్‌కి తినకపోవడం వంటి కారణాలతో అనారోగ్యం బారిన పడుతున్నట్లు గుర్తించింది. ముఖ్యంగా గుండె సంబంధిత అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయని గ్రహించిన సంస్థ హెచ్‌ఆర్ విభాగం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ ఉద్యోగులకు సూచనలు చేస్తోంది.

ఇన్ఫోసిస్‌లో వారంలో ఐదు రోజుల చొప్పున రోజుకు సగటున 9.15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. నెలలో సగటున అంతకుమించిన గంటలు పని చేస్తున్న వారికి వ్యక్తిగతంగా ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. ముఖ్యంగా రిమోట్‌గా పనిచేస్తున్న వారికి ఏ రోజు ఎన్నెన్ని గంటలు పనిచేసిందీ ఇ-మెయిల్‌లో పేర్కొంటున్నారు. వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ ఉండాలని, పని సమయంలో ఎప్పటికప్పుడు బ్రేక్ తీసుకోవాలని అందులో ప్రస్తావిస్తున్నారు. పని గంటలు పూర్తి కాగానే వెంటనే విశ్రాంతి తీసుకోవాలని, అవసరమైతే తప్ప పని గంటల అనంతరం ఉద్యోగ జీవితానికి సంబంధించి పనులకు వీలైనంత దూరంగా ఉండాలని సూచిస్తోంది.

నారాయణమూర్తి అలా..

భారతీయులు వారంలో 70 గంటల పాటు పని చేయాలంటూ వ్యాఖ్యానించి పెద్ద చర్చకే దారితీశారు ఆ సంస్థ వ్యవస్థాపకులు నారాయణమూర్తి. ఆయన అభిప్రాయంపై బహిరంగంగా విమర్శలు వ్యక్తమైనప్పటికీ.. మరో సందర్భంలో దాన్ని సమర్థించుకున్నారు. 1986లో తీసుకొచ్చిన ఐదు రోజుల పని దినాలనూ ఆయన బహిరంగంగానే విమర్శించారు. వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు తాను వ్యతిరేకమంటూ కుండబద్దలు కొట్టారు. ఈనేపథ్యంలో ఇన్ఫోసిస్ తమ ఉద్యోగుల వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ చూపించడంతో కొత్త చర్చ మొదలైంది. ఇన్ఫోసిస్ నిర్ణయానికి నారాయణమూర్తికి వ్యాఖ్యలకు ముడిపెడుతున్నారు.



# చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం

దిల్లీ: సుకన్య సమృద్ధి యోజన, పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ వంటి చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్రం యథాతథంగా ఉంచింది. 2025 జులై 1 నుంచి సెప్టెంబరు 30 వరకు అందించబోయే వడ్డీ రేట్లను తొలి త్రైమాసికం(ఏప్రిల్ 1-జూన్ 30)లోనివే కొనసాగించనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. చిన్న మొత్తాల పొదుపు పథకాలను పోస్టాఫీసులు, బ్యాంకులు నిర్వహిస్తుంటాయి. వడ్డీ రేట్లను వరుసగా 6 త్రైమాసికాల నుంచి ప్రభుత్వం మార్చలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (జనవరి-మార్చి)లో చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ప్రతి 3 నెలలకొకసారి చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను ప్రభుత్వం నోటిఫై చేస్తుంటుందన్న సంగతి తెలిసిందే.

# 9 నెలల కనిష్ఠానికి పారిశ్రామికోత్పత్తి మేలో 1.2 శాతం వృద్ధికి పరిమితం

దిల్లీ: భారత పారిశ్రామికోత్పత్తి వృద్ధి(ఐఐపీ) మే నెలలో నెమ్మదించి 9 నెలల కనిష్ఠ స్థాయి అయిన 1.2 శాతానికి పరిమితమైంది. రుతుపవనాలు ముందస్తుగానే రావడంతో తయారీ, గనుల తవ్వకం, విద్యుత్తు రంగాల్లో పేలవ ప్రదర్శన వల్ల ఐఐపీ తగ్గిందని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వెల్లడించింది. 2024 మే నెలలో ఐఐపీ 6.3 శాతం వృద్ధి నమోదు చేసిన సంగతి విదితమే. 2025 ఏప్రిల్‌లో ఐఐపీ ముందస్తు అంచనా 2.7 శాతం కాగా, దాన్ని 2.6 శాతానికి ఎన్ఎస్ఓ సవరించింది. 2024 ఆగస్టులో ఐఐపీలో ఎలాంటి వృద్ధి నమోదు కాలేదు. దీని తర్వాత మే నెలలో నమోదైన 1.2 శాతమే కనిష్ఠ స్థాయి.

తయారీ రంగ ఉత్పత్తి వృద్ధి ఏడాది క్రితం మే నెలతో (5.1 శాతం) పోలిస్తే 2.6 శాతానికి తగ్గింది. గనుల తవ్వకం రంగంలో ఉత్పత్తి వృద్ధి 0.1 శాతం క్షీణించింది. ఏడాది క్రితం ఇది 6.6 శాతం వృద్ధి నమోదు చేసింది. విద్యుత్తు ఉత్పత్తి మే నెలలో 5.8 శాతానికి తగ్గింది. 2024 మేలో ఇది 13.7 శాతంగా నమోదైంది.

2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో కలిపి పారిశ్రామికోత్పత్తి వృద్ధి 1.8 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే సమయంలో ఇది 5.7 శాతంగా ఉంది.

రుతుపవనాలు ముందస్తుగా రావడంతో కొన్ని రంగాల్లో ఉత్పత్తి కార్యకలాపాలు తగ్గడం వల్లే మే నెలలో పారిశ్రామికోత్పత్తి వృద్ధి నెమ్మదించిందని ఇక్రా ముఖ్య ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్లడించారు.

ఏప్రిల్-మే నెలల్లో ద్రవ్య లోటు 0.8 శాతం: దేశ ద్రవ్య లోటు 2025-26 ఏప్రిల్, మే నెలల్లో బడ్జెట్ అంచనాల్లో 0.8 శాతానికి (రూ.13,163 కోట్లు) చేరిందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) వెల్లడించింది. ప్రభుత్వ వ్యయం, ఆదాయం మధ్య వ్యత్యాసాన్ని ద్రవ్య లోటుగా పరిగణిస్తారు. 2024-25 ఏప్రిల్, మే నెలల్లో ఇది 3.1 శాతంగా నమోదైంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 4.4 శాతానికి (రూ.15.69 లక్షల కోట్లు) చేరుతుందని ప్రభుత్వం బడ్జెట్ అంచనాల్లో (బీఈ) వెల్లడించిన సంగతి తెలిసిందే.

# 'డార్క్' మోసాలకు చెక్.. డార్క్ పాటర్న్స్‌పై కేంద్రం నజర్

ఇ-కామర్స్ సైట్‌లో రూ.150కు ఓ వస్తువు కనిపించింది. దానిపై రూ.100 కూపన్. తీరా కొనుగోలు పూర్తి చేసేటప్పటికి అది ఏ రూ.80, 90 అయిపోతుంది. అదేంటి! రూ.100 తగ్గింపు అంటే వస్తువు ధర రూ.50 కదా కావాలి? సర్లే! రూ.150 వస్తువు రూ.100కైనా కొన్నాం కదా అని సంబరపడిపోతుంటాం. ఇంతకీ ఆ వస్తువు అవసరమా? అనే ప్రశ్న వేసుకుంటే దానికి 'నో' అనే సమాధానం వస్తుంది. మరి మనకు అవసరం లేకుండా ఆ వస్తువును కొన్నట్లే కదా. అదే ఇ-కామర్స్ సైట్‌ల మాయాజాలం. మనకే తెలియకుండా మన చేత అవసరం లేని వస్తువులను కొనిపించడం లేదా అధికంగా కొనిపించడమే ఆయా సంస్థల 'డార్క్'స్టైల్. వీటినే డార్క్‌పాటర్న్స్‌గా వ్యవహరిస్తారు. వీటివల్ల మన జేబులకు చిల్లు పడుతోంది. ఇలాంటి వాటికి చెల్లుచీటి పాడేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇ-కామర్స్ సంస్థలకు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది.

కేంద్రం ఏం చెప్పింది?

వినియోగదార్లను తప్పుదోవ పట్టించేలా తమ వెబ్‌సైట్‌ల్లో ఏవైనా ప్రకటనలు ఉంటే వాటిని గుర్తించి, తొలగించేందుకు స్వీయ ఆడిట్‌ను నిర్వహించుకోవాలని ఇ-కామర్స్ సంస్థలను సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (%జజుూా%) ఆదేశించింది. మూడు నెలల్లోగా ఈ ప్రక్రియ అమలుచేయాలని తెలిపింది. ఈ చర్యల వల్ల ఇ-కామర్స్ సంస్థలపై వినియోగదారుల్లో విశ్వాసం మరింత బలపడుతుందని తెలిపింది. అనైతిక వాణిజ్య మార్గాలు పాటించడం లేదా వినియోగదార్ల ఎంపిక నిర్ణయాన్ని ప్రభావం చూపించే విధానాలకు తమ ప్లాట్‌ఫామ్‌లు వేదికగా ఉన్నాయా? అనే విషయాన్ని కూడా ఇ-కామర్స్ సంస్థలు తప్పక పరిశీలించుకోవాలని వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.

# జైస్వాల్ దేశవాళీల్లో ముంబయి తరఫునే ఆడనున్నాడు




టీమ్ఇండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ ( దేశవాళీల్లో ముంబయి తరఫునే ఆడనున్నాడు. గోవా తరఫున ఆడేందుకు గతంలో జారీ చేసిన ఎన్ఓసీని రద్దు చేయమని జైస్వాల్ చేసిన అభ్యర్థనను ముంబయి క్రికెట్ అసోసియేషన్ ) జూన్ 30న సమ్మతించింది. దీంతో జైస్వాల్ ఇంతకుముందులానే ఇకపైనా ముంబయి జట్టు తరఫునే బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని ముంబయి క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడు అజింక్య నాయక్ ధ్రువీకరించాడు. 'యశస్వి జైస్వాల్ ముంబయి క్రికెట్‌కు ఎంతో గర్వకారణం. మేం అతనికి గతంలో జారీ చేసిన ఎన్ఓసీని అతడి అభ్యర్థన మేరకు రద్దు చేశాం. రానున్న సీజన్ నుంచి అతడు ముంబయి తరఫునే బరిలోకి దిగనున్నాడు' అని అజింక్య నాయక్ అన్నాడు.

ఏప్రిల్‌లో జైస్వాల్ ముంబయి నుంచి గోవా జట్టుకు వెళ్దామనుకున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయి క్రికెట్ అసోషియేషన్‌ను ఎన్ఓసీ కోసం అభ్యర్థించాడు. అతడి విన్నపాన్ని గౌరవించి ఎంసీఏ అతడికి ఎన్ఓసీ జారీ చేసింది. కానీ తర్వాత మనసు మార్చుకున్న యశస్వి జైస్వాల్.. ముంబయి జట్టు తరఫునే ఆడదామని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన ఎన్ఓసీని రద్దు చేయమని ఎంసీఏకు విన్నవించాడు. అతడి అభ్యర్థనను మన్నించిన ఎంసీఏ గతంలో తాను జారీ చేసిన ఎన్ఓసీని రద్దు చేసింది. తమ కుటుంబం గోవాలో స్థిరపడాలన్న ఆలోచనను ప్రస్తుతానికి విరమించుకుందని, అందుకే ఎన్ఓసీని రద్దు చేయాలని తన విజ్ఞాపనలో జైస్వాల్ పేర్కొన్నాడు. అలాగే ఈ ఎన్ఓసీని ఇంతవరకు తాను గోవా క్రికెట్ అసోసియేషన్‌కు కానీ, బీసీసీఐకు ( కానీ సమర్పించలేదని తెలిపాడు.

యశస్వి పూర్వీకులు నిజానికి ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు. తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. జైస్వాల్ 2019లో ఇక్కడినుంచే ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. టీమ్ఇండియా తరఫున అండర్ -19 వరల్డ్ కప్‌లో ఆడి, తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ( తరఫున మెరిశాడు. 2023లో టీమ్ఇండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటివరకు 20 టెస్టులు, 23 టీ20లు, ఒక వన్డే మ్యాచ్ ఆడాడు.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్.. అగ్రస్థానానికి చేరువలో స్మృతి మంధాన




దుబాయ్: టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ( ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో శతకం (112) బాదింది. దీంతో టీ20 కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్ల (771)ను సాధించి అగ్రస్థానానికి చేరువైంది. మంధాన ఒక స్థానం మెరుగై మూడో ప్లేస్‌లో నిలవగా.. ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ (794), విండీస్ క్రికెటర్ హేలీ మాథ్యూస్ (774) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. షెఫాలీ వర్మ ఒక స్థానం మెరుగై 13వ స్థానంలో నిలవగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 12వ స్థానంలో కొనసాగుతోంది. బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే దీప్తి శర్మ, రేణుకా సింగ్ ఒక్కో స్థానం దిగజారి వరుసగా మూడు, ఆరు స్థానాల్లో నిలిచారు. రాధా యాదవ్ 16వ స్థానంలో కొనసాగుతోంది.

ఇంగ్లాండ్‌తో మిగిలిన నాలుగు టీ20ల్లో రాణిస్తే మంధాన టాప్‌లోకి దూసుకెళ్లడం ఖాయం. ఇప్పటికే స్మృతి వన్డేల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఇక, నాటింగ్‌హామ్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో స్మృతి మంధాన శతకంతో చెలరేగింది. దీంతో భారత్ 210 పరుగుల భారీ స్కోరు చేయగా.. ఇంగ్లాండ్ 113 పరుగులకే కుప్పకూలింది. ఈ సెంచరీతో మూడు ఫార్మాట్లలో శతకాలు చేసిన తొలి భారత మహిళా బ్యాటర్‌గా మంధాన రికార్డు సృష్టించింది. ఇవాళ (జులై 1) బ్రిస్టల్‌లో ఇంగ్లాండ్, భారత్ మధ్య రెండో టీ20 జరగనుంది.






# టీమ్ ఇండియా క్రికెట్: వైట్‌బాల్‌తో అదుర్స్.. రెడ్ బాల్‌తో మాత్రం..

లక్స్: టీమ్ఇండియా ( గత ఆరు నెలల్లో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, అయిదు టీ20లు, 8 వన్డే మ్యాచ్‌లు ఆడింది. వైట్ బాల్ క్రికెట్‌లో భారత జట్టుకు తిరుగులేనప్పటికీ, సుదీర్ఘ ఫార్మాట్‌లోనే కాస్త తడబడుతోంది. టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ (విరాట్ కోహ్లీ ) తమ రిటైర్మెంట్లను ప్రకటించడంతో ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వన్డే జట్టుకు రోహిత్ శర్మ, టీ 20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ () సారథులుగా కొనసాగుతున్నారు. ఈనేపథ్యంలో గత ఆరు నెల్లల్లో ఈ మూడు ఫార్మాట్లలో టీమ్ఇండియా ప్రదర్శన ఎలా ఉందంటే...

టీ20ల్లో సూపర్బ్!

ఇంగ్లాండ్ జట్టు.. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకు భారత్‌లో పర్యటించింది. అందులోభాగంగా అయిదు టీ20 మ్యాచ్‌లు జరిగితే టీమ్ఇండియా నాలుగు మ్యాచుల్లో విజయం సాధించింది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమ్ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చెన్నై వేదికగా రెండో టీ20లో భారత జట్టు రెండు వికెట్ల తేడాతో విజయ కేతనం ఎగుర వేసింది.

రాజ్‌కోట్‌లో నిర్వహించిన మూడో టీ20లో ఇంగ్లాండ్ 26 పరుగుల తేడాతో గెలుపొందింది. పుణెలో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 15 పరుగులతో విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన ఆఖరి, అయిదో టీ20లో 150 పరుగుల భారీ తేడాతో టీమ్ఇండియా ఘనవిజయం సాధించింది. ఇలా మొత్తంగా అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత జట్టు 4-1 తేడాతో కైవసం చేసుకుంది.

వన్డేల్లో ఇలా..

నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కటక్‌లో నిర్వహించిన రెండో వన్డేలో భారత జట్టు 4 వికెట్ల తేడాతో, అహ్మదాబాద్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొత్తంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో..

దుబాయి, పాకిస్థాన్ వేదికగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ సత్తా చాటింది. ఈ టోర్నీలో టీమ్ఇండియా తన మ్యాచ్‌లన్నీ దుబాయి వేదికగా ఆడింది. ఫిబ్రవరి 20న జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఫిబ్రవరి 23న భారత్ తన చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లోనూ టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

న్యూజిలాండ్‌తో మార్చి 02న జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 44 పరుగుల తేడాతో విజయం సాధించింది.

మార్చి 04న జరిగిన మొదటి సెమీఫైనల్‌లో భారత్, ఆసీస్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

మార్చి 09న జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ న్యూజిలాండ్, టీమ్ఇండియాల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐసీసీ ఛాంఫియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో టీమ్ ఇండియా అయిదు మ్యాచ్‌లు ఆడితే అయిదింట్లోనూ విజయం సాధించింది.

ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో..

తర్వాత భారత జట్టు జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. అందులోభాగంగా అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌లో మరో నాలుగు మ్యాచ్‌లు మిగిలిఉన్నాయి. జులై 02న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది.

అంటే గత ఆరు నెలల్లో ఇప్పటివరకు టీమ్ఇండియా 8 వన్డేలు ఆడితే అన్నింట్లోనూ విజయం సాధించింది. అయిదు టీ20 లు ఆడితే నాలుగింట్లో గెలుపొందింది. ఒక మ్యాచ్‌లో మాత్రం పరాజయం పాలైంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్‌లో, అలాగే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా జనవరి 03 జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్‌లోనూ టీమ్ ఇండియా ఓడిపోయింది. అంటే (ఆరు నెలల కాలంలో) రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే రెండింట్లోనూ భారత జట్టు ఓడిపోయింది.

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా మొత్తంగా.. అయిదు టెస్ట్ మ్యాచ్‌లు జరిగితే అందులో భారత్ ఒక మ్యాచ్ గెలిచి, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

టీమిండియా మహిళల జట్టు విజయకేతనం!

జనవరిలో ఐర్లాండ్ జట్టు భారత్‌లో పర్యటించింది. ఇందులోభాగంగా జనవరి 10 నుంచి 15 మధ్య మూడు వన్డే మ్యాచ్‌లు జరిగితే ఈ మూడింట్లోనూ టీమిండియా మహిళల జట్టు విజయకేతనం ఎగుర వేసింది. తర్వాత శ్రీలంకలో జరిగిన ముక్కోణపు ట్రోఫీలో (శ్రీలంక, దక్షిణాఫ్రికా, భారత్) భారత జట్టు అయిదు వన్డే మ్యాచ్‌లు ఆడితే నాలుగింట్లో గెలుపొందింది. ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది.

# తనపై వచ్చిన మీమ్స్‌పై మౌనం వీడిన కావ్య మారన్

: అభిమానులు ఎక్కువగా ఫాలో అయ్యే జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ( ఒకటి. ఈ టీమ్‌లో ట్రావిస్ హెడ్ , పాట్ కమ్మిన్స్ హెన్రిచ్ క్లాసెన్ ( వంటి మేటి ఆటగాళ్లున్నారు. ఈ ఫ్రాంఛైజీ సహ యజమాని కావ్యమారన్ ( ) ఐపీఎల్‌లో ( తమ జట్టు ఆడినప్పుడల్లా ఆటగాళ్లను ఉత్సాహపరుస్తూ తరచుగా స్టాండ్లలో కనిపిస్తారు. కొన్ని సందర్భాల్లో, ఆమె డ్రెస్సింగ్ రూమ్‌లో ఉత్సాహభరితమైన ప్రసంగాలు కూడా ఇస్తుంటారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో కూడా ఆమెపై ఎక్కువగా మీమ్స్ వస్తూ ఉంటాయి.

క్రికెట్ మీద తనకున్న మక్కువ వల్లే తాను ఎక్కువగా కెమెరామెన్ దృష్టిలో పడుతుంటానని కావ్య మారన్ అంటున్నారు. ఇదే తనపై మీమ్స్ ఎక్కువగా రావడానికి కారణమై ఉంటుందని వివరించారు. 'సన్‌రైజర్స్ జట్టు హైదరాబాద్‌లో ఆడినప్పుడే కాదు, అహ్మదాబాద్, చెన్నై లాంటి ప్రాంతాలకు కూడా నేను టీమ్‌ను ఉత్సాహపరచడానికి వెళుతుంటాను. నేను ఎక్కడో చాలా దూరంలో కూర్చున్నా.. కెమెరామెన్ నా హావభావాలను బంధిస్తాడు. అందుకే అవి మీమ్స్‌గా మారుతున్నాయి' అని ఆమె ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు చివరిసారిగా 2016లో ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోగలిగింది. 2018, 2024లో రెండుసార్లు మాత్రమే ఫైనల్‌కు చేరుకుంది. 2025 సీజన్‌లో ఆ జట్టు పేలవ ప్రదర్శన చేసింది.

# సచిన్ సూపర్ పవర్ నాకు కావాలి



దిల్లీ: సచిన్ తెందుల్కర్ సూపర్ పవర్ తనకు కావాలని కోరుకుంటున్నానని స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా అన్నాడు. ఎంతో మంది గొప్ప బౌలర్ల సవాళ్లను సచిన్ సమర్థంగా ఎదుర్కొన్నాడని నీరజ్ చెప్పాడు. ఏ క్రికెటర్ సూపర్ పవర్‌ను సొంతం చేసుకోవడానికి ఇష్టపడతారన్న ప్రశ్నకు నీరజ్ స్పందిస్తూ.. "సచిన్ తెందుల్కర్ సూపర్ పవర్ కావాలి. దేశానికి ఎన్నో ఏళ్లు ప్రాతినిధ్యం వహించిన అతడు.. అనేక రికార్డులు నెలకొల్పాడు. మేటి బౌలర్ల నుంచి సవాళ్లను అద్భుతంగా ఎదుర్కొన్నాడు. అసాధారణ ప్రదర్శన చేశాడు. ఆ సూపర్ పవర్ నాకు కావాలి. దాంతో నేనూ సచిన్ లాగే రాణించడానికి ప్రయత్నిస్తా. సవాళ్లను ప్రశాంతంగా ఎదుర్కోవడానికి ఆ పవర్ నాకు ఉపయోగపడుతుంది" అని అన్నాడు. ఏ క్రికెటర్ జావెలిన్ విసరగలడని భావిస్తున్నారన్న ప్రశ్నకు.. బ్రెట్‌లీ అని బదులిచ్చాడు నీరజ్. "బ్రెట్‌లీ జావెలిన్ త్రోయర్ అని విన్నా. అతడు బాగా విసరగలడు. బుమ్రా విసిరితే చూడాలనుంది.

# అందుకే చాలా ఆఫర్స్ వదులుకున్నాను: సప్తమి గౌడ

'తమ్ముడు'లో తాను పవన్ కల్యాణ్ అభిమానినని.. తన పాత్రకు మహిళా ప్రేక్షకులంతా ఫిదా అవుతారంటున్నారు నటి సప్తమి గౌడ నితిన్ ప్రధానపాత్రలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ఆమె ఓ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సప్తమి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇందులో తాను రత్న అనే పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. 'తమ్ముడు' గురించి సప్తమి చెప్పిన విశేషాలు తన మాటల్లోనే..



హార్స్ రైడింగ్ నేర్చుకున్నా..

'కాంతార' సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి "తమ్ముడు" కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. అది ఓకే అయ్యాక.. డైలాగ్ వెర్షన్ చెప్పారు. హార్స్ రైడింగ్ నేర్చుకోమన్నారు. అరకులో షూటింగ్ చేశారు. నితిన్ భుజానికి గాయం కావడంతో షూటింగ్ కొంత ఆలస్యమైంది. ఈ సినిమాలో వర్క్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. కొండలు, గుట్టల్లో హార్స్ రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఎంతో ఆనందాన్నిచ్చింది.

పవన్ కల్యాణ్ అభిమానిని..

అంబరగొడుగు అనే ఊర్లో ఉండే రత్న అనే అమ్మాయి పాత్రనాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్‌కు ఒక భిన్నమైన లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 'కాంతార' లుక్‌లా ఉన్నా.. క్యారెక్టర్ మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది. "తమ్ముడు" సీరియస్ సబ్జెక్ట్.. ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ అంబరగొడుగు వచ్చినప్పుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. వీళ్లిద్దరూ ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. రత్న రేడియో జాకీ కాదు. ఈ సినిమా రిలీజ్ అయ్యేలోగా పవన్ కల్యాణ్ నటించిన 'తమ్ముడు' కచ్చితంగా చూస్తాను.

నిడివి తక్కువ ప్రభావం ఎక్కువ..

"తమ్ముడు" సినిమా నటిగా నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర కాదు.. కానీ ప్రభావవంతమైన పాత్ర. దాన్ని రాసేటప్పుడు బాగా ఎంజాయ్ చేసినట్లు డైరెక్టర్ చెప్పారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే.

మహిళా ప్రేక్షకులు ఫిదా అవుతారు..

"తమ్ముడు"లో నాతో పాటు లయ, దిత్య, వర్ష, స్వసిక.. అందరివీ కీలకమైన పాత్రలే. డిఫరెంట్‌గా, పవర్ ఫుల్‌గా ఉంటాయి. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. నేను, వర్ష ఫైట్ సీక్వెన్స్‌లోనూ నటించాం. సినిమాల్లో హీరోతో డ్యాన్స్ వేసే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్‌ను చూస్తారు. మహిళా పాత్రలను ఇంత బలంగా తెరకెక్కించినందుకు మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు.

లవ్‌ట్రాక్ బాగుంటుంది..

ఈ మూవీలో నితిన్‌తో నాకు లవ్ ట్రాక్ ఉంటుంది. మూవీలో రత్న, నితిన్ క్యారెక్టర్ కలవాలని ప్రేక్షకులు కోరుకుంటారు. దిల్ రాజు బ్యానర్‌లో చేయడం ఎంతో ఆనందంగా ఉంది. డైరెక్టర్ శ్రీరామ్ వేణు ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. మంచి అవుట్‌పుట్ కోసం టీమ్ ఎంతో శ్రమించింది. ఈ సినిమాను థియేటర్‌లో చూస్తేనే బాగా ఎంజాయ్ చేయగలరు.

ఆ తరహా పాత్రలంటే ఇష్టం..

నాకు కమర్షియల్ మూవీస్ చేయడం ఇష్టం. "తమ్ముడు" ఆ తరహా సినిమానే. 'పుష్ప'లో రష్మిక చేసిన పాత్ర నాకు చాలా నచ్చింది. అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. 'కాంతార' సక్సెస్ తర్వాత నాకు అదే తరహా పాత్రలు వచ్చాయి. అందుకే చాలా మూవీస్ వదులుకున్నాను. ఎక్కువ చిత్రాల్లో మీకు నేను కనిపించకపోవడానికి కారణమదే. డిఫరెంట్ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తా. ప్రస్తుతం తెలుగులో మరో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో మూవీస్ చేస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా. భాషతో సంబంధం లేకుండా అన్ని చిత్రాల్లో నటించాలని కోరుకుంటున్నా.

# అభిమానులకు క్షమాపణలు చెప్పి.. ప్రామిస్ చేసిన నితిన్..

నితిన్, సప్తమిగౌడ జంటగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తమ్ముడు' . లయ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రాన్ని దిల్‌రాజు ( నిర్మించారు. జులై 4న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మూవీ టీమ్ పాల్గొంది. అందులో నితిన్ (మాట్లాడుతూ ఇకపై మంచి సినిమాలు మాత్రమే చేస్తానని ప్రామిస్ చేశారు.



''చాలా తక్కువ మాట్లాడాలని అనుకుంటున్నా. ఈ సినిమా హిట్ కావాలని ముగ్గురి కోసం కోరుకుంటున్నాను. మొదట మా దర్శకుడు వేణు శ్రీరామ్.. 'తమ్ముడు' కోసం రెండేళ్లు చాలా కష్టపడ్డారు. అలాగే నన్ను ఇష్టపడే వాళ్ల కోసం ఈ సినిమా విజయం సాధించాలి. నాకు హిట్ వస్తే ఆనందపడేవాళ్లు.. ఫ్లాప్ వస్తే బాధపడేవాళ్ల కోసం ఇది విజయం సాధించాలి. నేను ఇటీవల నటించిన సినిమాలు మిమ్మల్ని సంతోషపెట్టలేకపోయాయి. దానికి మీ అందరినీ క్షమాపణలు కోరుతున్నాను. ఇక నుంచి మంచి సినిమాలతోనే మీ ముందుకువస్తానని ప్రామిస్ చేస్తున్నాను. 'తమ్ముడు' సినిమా మీ అందరినీ సంతోషపెడుతుందని అనుకుంటున్నాను. ఈ సినిమా పూర్తికావడానికి టీమ్ ఎంతో కష్టపడింది" అని నితిన్ చెప్పారు.

రామ్‌చరణ్‌తో త్వరలోనే సినిమా: దిల్‌రాజు

"ఈ సినిమాకు సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. వేణు శ్రీరామ్ చాలా కష్టపడ్డారు. ఆయనతో నాకు 21 ఏళ్ల స్నేహం ఉంది. కుటుంబసభ్యుడితో సమానం. నితిన్ విషయానికొస్తే.. తన గత సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోయాయని బాధలో ఉన్నాడు. ఈ సినిమాతో మంచి కమ్‌బ్యాక్ ఇస్తాడు. ఎంత స్పీడ్‌గా కిందపడ్డాడో అంతేస్థాయిలో పైకి లేస్తాడు. ఫెయిల్యూర్‌లు లేకపోతే విజయాన్ని ఆస్వాదించలేం. ఇక ఈ సంవత్సరం మాకు 'గేమ్ ఛేంజర్'తో చిన్న లోటు వచ్చింది. రామ్‌చరణ్‌తో సూపర్‌హిట్ తీయలేకపోయామనే లోటు ఉంది. త్వరలోనే ఆయనతో మంచి సినిమా చేస్తాం. దీనికి సంబంధించిన ప్రయత్నాలు మొదలయ్యాయి. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వస్తుంది" అని దిల్ రాజు అన్నారు. జులై 3న 'తమ్ముడు' ప్రీమియర్ షోలు ఉండనున్నట్లు చెప్పారు.

లయ రెండేళ్ల నుంచి ఇండియాలోనే: వేణు శ్రీరామ్

''దిల్ రాజు – శిరీష్‌లు నాకు కుటుంబసభ్యులతో సమానం. వారు నాపై ఎంతో నమ్మకంతో ఉన్నారు. నితిన్ ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమా తర్వాత కొత్త నితిన్‌ను చూస్తారు. లయ (%ఝఖఝ%) ఈ సినిమా కోసం రెండేళ్ల నుంచి ఇండియాలోనే ఉన్నారు. వారి కుటుంబసభ్యులకు ఈ విషయంలో ధన్యవాదాలు చెప్పాలి'' అని దర్శకుడు అన్నారు

రెండేళ్లు కాదు.. పదేళ్లైనా ఉంటా: లయ

"ఈ సినిమా కథ వినగానే భిన్నంగా అనిపించింది. ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి. నిజ జీవితంలో నాకు తోబుట్టువులు లేరు. ఈ సినిమాలో మాత్రం చాలామంది ఉన్నారు. సినిమా కోసం రెండేళ్లు కాదు.. పదేళ్లు అయినా ఇక్కడే ఉంటాను. అంత గొప్ప సినిమా ఇది. సినిమా మొత్తం చెప్పులు లేకుండా పరిగెత్తాను. ఆ నొప్పికి ఒక్కోసారి టీమ్ మీద అరిచేశాను. వారందరికీ సారీ. నా పాత సినిమాలను ఆదరించినట్లే 'తమ్ముడు'ను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాను'' అని లయ తెలిపారు.

# భారీ స్థాయిలో 'రామాయణ'.. టైటిల్ గ్లింప్స్ ఎప్పుడంటే

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'రామాయణ'గా ఇది రానుంది. ప్రస్తుతం ఈ సినిమా పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దీని షూటింగ్ పూర్తయినట్లు కొన్ని వీడియోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. అలాగే దీని గ్లింప్స్ ఈవెంట్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను కూడా అభిమానులు పంచుకుంటున్నారు.





ఈ భారీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించి ఏ అప్‌డేట్ వచ్చినా అది క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ ఈవెంట్‌ను జులై 3న ఏర్పాటుచేసినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది ). ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు ఎక్స్‌లో వైరల్‌గా మారాయి.


పార్ట్ వన్ షూటింగ్ పూర్తి!

మరోవైపు రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ఈమేరకు చిత్రబృందం సంబరాలు చేసుకుంటోన్న వీడియోలు కూడా ఎక్స్‌లో కనిపిస్తున్నాయి . వాటిలో టీమ్ అందరికీ రణ్‌బీర్ కపూర్, నితేశ్ తివారీలు ధన్యవాదాలు చెబుతూ కనిపిస్తున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం ప్రేక్షకుల ముందుకురానున్నాయి.

ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ సీతగా సాయి పల్లవి (), రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ షూటింగ్ జరిగినన్ని రోజులు రణ్‌బీర్ 'రామాయణ' కోసం తన అలవాట్లను మార్చుకున్నారు. కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. ''రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారీ దీన్ని అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు" అని ఇటీవల రణ్‌బీర్ తెలిపారు.

# పెళ్లి కుదరడంతో అమితాబ్ సినిమాను తిరస్కరించా: నటి మధుబాల

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా సూపర్‌హిట్ సినిమాలతో అలరించారు నటి మధుబాల. 1999లో వివాహం చేసుకున్న తర్వాత వెండితెరకు దూరమైన ఆమె.. మళ్లీ సహాయ నటి పాత్రలతో పలకరిస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నటనకు విరామం తీసుకోవడం గురించి మాట్లాడారు. దక్షిణాదిలో నటించిన తర్వాత బాలీవుడ్ సినిమాల్లో చేయడం సౌకర్యంగా ఉండేది కాదన్నారు.



"1997 తర్వాత నేను చేసే పాత్రలు ఆసక్తికరంగా అనిపించలేదు. ఉత్సాహంగా సెట్స్‌కు వెళ్లాలనిపించేది కాదు. దక్షిణాదిలో గొప్పగొప్ప దర్శకులతో పనిచేశాను. ఆ తర్వాత బాలీవుడ్‌లో నటించాను. ఇక్కడ కొన్ని చిత్రాల్లో వర్క్ చేశాక నాకు వింత అనుభవాలు ఎదురయ్యాయి. ఒక నటిగా నాకు సెట్స్‌కు వెళ్లడం బాధగా అనిపించేది. ఒకప్పుడు ఎప్పుడూ సెట్స్‌లో ఉండాలని కోరుకున్న నేను.. కొంతకాలానికి సెట్స్‌లో ఉండాలంటేనే చిరాకు అనిపించడం ప్రారంభించింది. అందుకే విరామం తీసుకుందామనుకున్నాను" అని చెప్పారు.

ఇక అమితాబ్ సినిమాను తిరస్కరించడం గురించి మాట్లాడుతూ.. "సినిమాలకు కొన్ని రోజులు విరామం తీసుకుందామని నిర్ణయించుకున్నప్పుడే ప్రేమ నా జీవితంలోకి ప్రవేశించింది. వివాహం నిశ్చయమైంది. ఆ సమయంలోనే అమితాబ్ సినిమాలో అవకాశం వచ్చింది. అప్పటికే పెళ్లి తేదీ ఫిక్స్ కావడంతో ఆ సినిమాను తిరస్కరించాను. నా మేనేజర్ కూడా ఒకసారి నా ఆలోచనను పునఃపరిశీలించుకోవాలని కోరారు. నేను అదే మాట మీద ఉండడంతో ఆ అవకాశం సౌందర్యను వరించింది" అని చెప్పారు. అదే 'సూర్యవంశం' మూవీ. తెలుగులో ఈ మూవీని వెంకటేశ్‌తో తీసిన సంగతి తెలిసిందే. 1991లో తమిళ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు మధుబాల. ఆ తర్వాత హిందీ, మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస సినిమాలు చేసి ఆకట్టుకున్నారు. 1999లో వివాహం అనంతరం ముంబయిలో స్థిరపడిన మధు నటనకు విరామం తీసుకున్నారు.

# అలా జరిగితే హీరోలతో సమాన పారితోషికం ఇవ్వొచ్చు

'కొత్తగా ప్రత్యేకంగా ఉండే పాత్రలు చేయడమే నా కల' అంటోంది అందాల భామ కీర్తి సురేశ్ పాత్రలో పరకాయ ప్రవేశం చేసి మెప్పించే అతికొద్ది మంది నాయికల్లో కీర్తి ఒకరు. కమర్షియల్ చిత్రాలతో పాటు నాయికా ప్రాధాన్య చిత్రాల్లో నటిస్తూ కెరీర్‌లో ముందుకెళుతోందామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె పారితోషికం గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది."నా విషయంలో పారితోషికానికి చివరి ప్రాధాన్యత. మొదట కథే నాకు చాలా ముఖ్యం. వైవిధ్యమైన పాత్రలు పోషించడమే నా లక్ష్యం. హీరోహీరోయిన్లకు సమాన రెమ్యూనరేషన్ విషయంపై చర్చలు జరుగుతున్నాయి. ఒక కథానాయకుడి కోసం ప్రేక్షకులు ఎలా అయితే థియేటర్‌కు వస్తున్నారో అదే స్థాయిలో ఓ హీరోయిన్ సినిమాకి ప్రేక్షకులు వస్తుంటే కచ్చితంగా ఆ నాయికకు హీరోతో సమానంగా రెమ్యూనరేషన్ ఇవ్వొచ్చు"అని చెప్పింది.జానర్‌తో సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఉండే పాత్రలు చేయాలనుకుంటున్నానని తెలిపింది. ప్రస్తుతం ఆమె హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఉప్పు కప్పురంబు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. ఇప్పటికే వచ్చిన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ సినిమాలో సుహాస్ ) కాటి కాపరి పాత్రలో కనిపించగా కీర్తి గ్రామాధికారిగా కనిపిస్తోంది. ఈ సినిమా జులై4న విడుదల కానుంది.

# కంతులకు కంగారొద్దు

పిల్లలు ఆరోగ్యంగానే ఉంటారు. ఆడుతూ పాడుతూ హాయిగానే తిరుగుతుంటారు. కానీ శరీరం మీద ఎక్కడో గడ్డ, కంతి. అది చిన్నదే కావొచ్చు. ఎలాంటి హానీ కలిగించకపోవచ్చు. అయినా తల్లిదండ్రుల మనసులో లెక్కలేనని భయాలు, సందేహాలు, అనుమానాలు. మెత్తగా ఉండే గడ్డలు, కణితులు చాలావరకూ మామూలువే. కొన్నింటికి అసలు చికిత్స అవసరమే ఉండకపోవచ్చు. కొన్నింటిని తేలికైన శస్త్రచికిత్సతో తొలగించాల్సి రావొచ్చు. కాబట్టి వీటికి గల కారణాలను తెలుసుకుంటే నిశ్చింతంగా ఉండొచ్చు.



కొవ్వు గడ్డలు

కొందరికి చర్మం కింద మెత్తటి గడ్డలు ఏర్పడుతుంటాయి. కొవ్వు కణాల నుంచి పుట్టుకొచ్చే వీటిని లైపోమాలని అంటారు. ఇవి క్రమంగా సైజు పెరుగుతాయి. కొందరికి చాలా పెద్దగానూ అవ్వచ్చు. ఇవి ఎలాంటి హాని కలిగించవు. ముట్టుకుంటే మృదువుగా అనిపిస్తాయి. నొక్కితే అటూఇటూ కదులుతాయి. కొన్నిసార్లు ఒకటి కన్నా ఎక్కువ సంఖ్యలోనూ ఉండొచ్చు. కొవ్వు గడ్డలు ఎందుకు ఏర్పడతాయో కచ్చితంగా తెలియదు. కొన్ని కుటుంబాల్లో వంశపారంపర్యంగా వస్తుంటాయి. ఇవి మగపిల్లల్లో.. అదీ ఊబకాయులు, బొద్దుగా ఉండే పిల్లల్లో ఎక్కువ.

అల్ట్రాసౌండ్ పరీక్షతో లైపోమాను నిర్ధరిస్తారు. విడిగా ఉన్న, సైజు పెరుగుతున్న గడ్డలను తొలగించాల్సి ఉంటుంది. చిన్న కోతతో చేసే చికిత్సతో గాటు అంతగా కనిపించదు.

లింఫ్ గ్రంథుల వాపు

మన శరీరం అంతటా 500 నుంచి 600 లింఫు గ్రంథులుంటాయి. మెడ, చంకలు, గజ్జల వంటి భాగాల్లో మరింత ఎక్కువగా కేంద్రీకృతమై ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తికి చెందిన లింఫు వ్యవస్థలో ఒక భాగం. పోలీసు బలగంగా పనిచేసే ఇవి ఏదైనా ఇన్‌ఫెక్షన్ వస్తే ఉబ్బుతాయి. ఇన్‌ఫెక్షన్‌తో పోరాడతాయి. సాధారణంగా లింఫు గ్రంథులు చేతికి తగలవు. కానీ ఉబ్బినప్పుడు పెద్దగా అవుతాయి.

పిల్లల్లో ఇన్‌ఫెక్షన్ తగ్గిన తర్వాత లింఫు గ్రంథులు తిరిగి మామూలు స్థితికి చేరుకుంటాయి. వీటికి ప్రత్యేకించి చికిత్స అవసరం లేదు. అయితే ఒకవేళ వీటి సైజు 2.5 సెం.మీ. కన్నా పెద్దగా అయినా, ఒకటి కన్నా ఎక్కువ రకం గ్రంథులు ఉబ్బినా, కొత్తగా మరిన్ని గ్రంథులు ఉబ్బుతున్నట్టు అనిపించినా, కాలేయం ఉబ్బినా, చాలా గట్టిగా రాయిలా మారినా, జ్వరం, బరువు తగ్గటం వంటి లక్షణాలున్నా పరీక్షలు అవసరం. అవసరమైతే చిన్నముక్కను బయటకు తీసి పరీక్షించాల్సి ఉంటుంది.

తైలగ్రంథి తిత్తులు

కొందరికి చర్మంలోని నూనె గ్రంథులకు దెబ్బతగలటం లేదా వీటి మార్గంలో అడ్డంకులు తలెత్తటం వల్ల తిత్తులు (సెబాషియస్ సిస్ట్స్) ఏర్పడుతుంటాయి. ఇవి మెత్తగా ఉంటాయి. నొక్కితే ఆకారం మారుతుంటాయి. వీటి మీద కెరటిన్ అనే పదార్థంతో కూడిన తెల్లటి పొలుసులుగా కనిపిస్తుంటాయి. ఇవి నెమ్మదిగా పెరుగుతుంటాయి. పెద్దగా ఇబ్బంది కలిగించవు. అరుదుగా నొప్పి వంటి లక్షణాలు తలెత్తొచ్చు. ముఖం, మెడ, మాడు, వృషణాలు, వీపు వంటి భాగాల్లో ఎక్కువగా వస్తుంటాయి.

తైలగ్రంథి తిత్తులు చిన్నగా ఉంటే ఎలాంటి చికిత్సా అవసరం లేదు. ఒకవేళ సైజు పెరుగుతున్నా, ఇన్‌ఫెక్షన్ తలెత్తినా, నొప్పి పుడుతున్నా, చూడటానికి ఇబ్బందిగా అనిపిస్తున్నా తొలగించాల్సి ఉంటుంది.

కంటి కొస వద్ద తిత్తి

ఇది పుట్టుకతో వచ్చే సమస్య. పిండస్థ దశలో చర్మం ఏర్పడేటప్పుడే దీనికి బీజం పడుతుంది. కొన్ని పైచర్మ కణాలు చర్మం కింది కొవ్వులోకి చేరటంతో డెర్మాయిడ్స్ అనే తిత్తులు ఏర్పడుతుంటాయి. ఇవి వయసుతో పాటు పెరుగుతూ ఉంటాయి. సాధారణంగా శరీరం మధ్య భాగాల్లో తలెత్తుతుంటాయి. కొన్నిసార్లు కంటి కొస వద్ద ఏర్పడొచ్చు (ఎక్స్‌టర్నల్ యాంగ్యులర్ డెర్మాయిడ్). ఈ తిత్తులు కదులుతుంటాయి. నొప్పి కలిగించవు గానీ చికిత్స తీసుకోకపోతే సైజు పెరుగుతుంటాయి. చివరికి చూపునకు అడ్డంకిగా మారొచ్చు.

సైజు పెరుగుతుంటే తిత్తులను శస్త్రచికిత్సతో తొలగిస్తారు.

ఎముక కణాలు నియంత్రణ లేకుండా విభజన చెందటం మూలంగానూ కణితులు (ఆస్టియోమాన్) ఏర్పడొచ్చు. ఇవి చాలావరకూ మామూలువే. ప్రాణాపాయం కలిగించవు, ఇతర భాగాలకు విస్తరించవు. నెమ్మదిగా పెరిగే ఇవి పుర్రె, పొడవైన ఎముకల మీద తరచూ కనిపిస్తుంటాయి. చిన్న పిల్లల్లో, యుక్తవయసు పిల్లల్లో ఎక్కువ. ముక్కు, కళ్ల వంటి భాగాల్లో ఏర్పడే గడ్డలతో తలనొప్పి, ముక్కుగడుల ఇన్‌ఫెక్షన్, వినికిడి, చూపు సమస్యలు తలెత్తొచ్చు.

వీటికి చాలావరకూ చికిత్స అవసరం లేదు. చిన్న గడ్డలు కొద్ది సంవత్సరాల తర్వాత వాటంతటవే పోతాయి. ఒకవేళ అవసరమైతే శస్త్రచికిత్స చేసి తొలగిస్తారు.

రక్తం గడ్డలు

ఇవి రక్తనాళాల కణాల నుంచి పుట్టుకొస్తాయి. ఎర్రగా, రక్తం గడ్డల మాదిరిగా కనిపించే వీటిని హెమాంజియోమాస్ అంటారు. ముఖం, ఛాతీ, వీపు మీద ఎక్కువగా వస్తుంటాయి. ముట్టుకుంటే చేతికి వేడిగా తగులుతాయి. కొన్నిసార్లు వీటి నుంచి రక్తం రావొచ్చు, పుండు పడొచ్చు, ఇన్‌ఫెక్షన్‌కు గురికావొచ్చు. పైపైన ఏర్పడే గడ్డలు చాలావరకూ వాటంతటవే పోతాయి. పదేళ్ల వయసుకు వచ్చేసరికి కొందరిలో ఆనవాళ్లయినా ఉండవు.

గడ్డలు పెద్దగా ఉంటే శస్త్రచికిత్సతో తొలగించాలి. శస్త్రచికిత్స చేయటం కుదరని చోట్ల ఉండే గడ్డలకు ప్రొప్రనోలాల్ మందు బాగా ఉపయోగపడుతుంది.

రొమ్ము గడ్డలు

పిల్లల్లో రొమ్ముల్లో ఏర్పడే గడ్డలు చాలావరకూ మామూలువే. ఫైబ్రోఎడినోమా రకం గడ్డలు ఎక్కువ. ఇవి మెత్తగా, గట్టిగా, రబ్బరులా, గుండ్రంగా ఉంటాయి, అటూఇటూ కదులుతుంటాయి. రొమ్ములో బటానీ గింజల్లా కనిపిస్తుంటాయి. ఇవి వేర్వేరు సైజుల్లో ఉండొచ్చు. గడ్డ ఉన్న చోట నొప్పి కలగొచ్చు. సైజు పెరిగితే రొమ్ము ఆకారం పెద్దగా అనిపించొచ్చు. వీరిలో గడ్డల సైజు, తీరుతెన్నులను గమనిస్తూ ఉండాలి.


చిన్న గడ్డలను నిశితంగా పరిశీలిస్తూ ఉంటే చాలు. పెద్ద గడ్డలైతే కోత పెట్టి తొలగించాల్సి ఉంటుంది.

నాడుల మీద

కొందరికి నాడీకణాల పొర మీద గడ్డలు (న్యూరోఫైబ్రోమా) ఏర్పడుతుంటాయి. ఇవి శరీరంలో ఎక్కడైనా తలెత్తొచ్చు. చర్మం రంగులో బుడిపెల మాదిరిగా కనిపిస్తాయి. చాలావరకూ విడిగా, గట్టిగా, నొప్పిలేకుండానే ఉంటాయి. పెద్దగా ఇబ్బందేమీ కలిగించవు. కానీ తీవ్రమైన గడ్డలు నాడులు, అవయవాల మీద ఒత్తిడి కలగజేయొచ్చు. ప్లెక్సిఫామ్ న్యూరోఫైబ్రోమా అనే తీవ్రమైన రకానికి చెందిన గడ్డలు క్యాన్సర్‌గా మారే ప్రమాదమూ ఉంది.


# మగ ఎముకలూ గుల్లబారతాయి

ఎముకలు గుల్లబారటం (ఆస్టియోపోరోసిస్) మహిళల్లో ఎక్కువ. అందుకే దీన్ని స్త్రీల సమస్యగా భావిస్తుంటారు. అలాగని మగవారు మినహాయింపు కాదు. ముఖ్యంగా వృద్ధులు, 65 ఏళ్లు పైబడ్డవారు దీని బారినపడుతుంటారు. ఎముకలు గుల్లబారటం చాపకింద నీరులా దాడి చేస్తుంది. సమస్య తీవ్రమై, ఎముకలు విరిగేంతవరకూ ఎలాంటి లక్షణాలూ కనిపించవు. వృద్ధుల్లో ఎముకలు విరగటానికి అతి పెద్ద కారణం ఇదే. శరీరంలో ఎక్కడైనా ఎముకలు విరగొచ్చు గానీ తుంటి, వెన్నెముక, మణికట్టు వంటి భాగాల్లో తరచూ విరుగుతుంటాయి. యాభై ఏళ్ల తర్వాత ఫ్రాక్చర్ అయినట్టయితే ఎముక గుల్లబారిందనటానికి ముఖ్యమైన సంకేతంగా భావించొచ్చు. దురదృష్టవశాత్తూ మహిళల కన్నా మగవారిలో ఈ సమస్యను విశ్లేషించటం తక్కువ. ఎముక గుల్లబారటానికి చికిత్స తీసుకోవటమూ అంతంతే. నిజానికి ఆడవారికైనా, మగవారికైనా చికిత్స ఒక్కటే. మందులతో పాటు జీవనశైలినీ మార్చుకోవాల్సి ఉంటుంది. ఆస్టియోపోరోసిస్ ముప్పు కారకాలు సైతం ఇద్దరిలో సమానమే. మధుమేహం, కీళ్లవాతం వంటి దీర్ఘకాల సమస్యలతో బాధపడేవారికి దీని ముప్పు ఎక్కువ. పొగతాగే అలవాటు, మద్యం మితిమీరి తాగటమూ ముప్పు కారకాలే. ఎముక గుల్లబారటాన్ని నివారించుకునే మార్గాలు లేకపోలేదు. భూ గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకమైన వ్యాయామాలు.. అంటే నడక, పరుగు, డ్యాన్స్, మెట్లు ఎక్కటం వంటివి కాళ్లు, తుంటి, వెన్నెముక కింది భాగంలోని ఎముకల మీద నేరుగా ప్రభావం చూపుతాయి. ఎముక క్షీణతను నివారిస్తాయి. వీటిని చిన్న వయసులో ఆరంభిస్తే మరింత ఎక్కువ ఫలితముంటుంది. వ్యాయామంతో కింద పడటమూ తగ్గుతుంది. ఫలితంగా ఎముకలు విరిగే ముప్పూ తగ్గుతుంది. క్యాల్షియం, విటమిన్ డితో కూడిన సమతులాహారం తినటమూ మేలు చేస్తుంది.



# నడకలో జబ్బు ఆనవాళ్లు

మనం అలవోకగా నడిచేస్తుంటాం గానీ నిజానికిదో అత్యంత సంక్లిష్ట ప్రక్రియ. కాళ్లు, చేతులు, కడుపు, వీపు, కటి భాగంలోని కండరాలు మెదడు మధ్య ప్రసారమయ్యే సంకేతాలు ఇందులో పాలు పంచుకుంటాయి. సాఫీగా నడవటం, నడక వేగం మన ఆరోగ్యాన్నీ పట్టి చూపుతాయి. వృద్ధాప్యం ముంచుకొస్తున్న తీరునూ వివరిస్తాయి.



ఆరోగ్య రహస్యం జాగ్రత్త అవసరం

వృద్ధాప్యం ముంచుకొస్తున్నకొద్దీ నడకలో మార్పులు సహజమే. అరవై ఏళ్లు వచ్చేసరికి నడక వేగం గణనీయంగా తగ్గటం తెలిసిందే. అయితే అదేపనిగా ముందుకు పడిపోవటం, తూలటం వంటివి గమనిస్తే జాగ్రత్త పడటం మంచిది. ఇటీవలి కాలంలో నడవటం కష్టంగా అనిపిస్తున్నా తాత్సారం చేయరాదు. డాక్టర్‌ను సంప్రదించి కారణమేంటో గుర్తిస్తే, తగు చికిత్సతో కుదురుకోవచ్చు.

వయసు మీద పడుతున్నకొద్దీ కండర మోతాదు, బలం, నాణ్యత తగ్గుతూ వస్తుంటాయి. దీన్నే సార్కోపీనియా అంటారు. ఇది నలభయ్యో పడిలో మొదలవుతుంది. మరోవైపు నాడీ వ్యవస్థ కూడా క్షీణిస్తూ వస్తుంటుంది. శరీరం మొత్తమంతా విస్తరించి ఉన్న నాడుల సామర్థ్యం, నాడీ కణాల సంఖ్య తగ్గుతుంటాయి. 20–60 ఏళ్ల మధ్యలో ఏటా 0.1% చొప్పున నాడీకణాలు తగ్గుతాయని అంచనా. అరవై ఏళ్లు దాటాక వీటి క్షీణత వేగం మరింత పెరుగుతుంది. ఎవరైనా 90 ఏళ్ల వరకూ బతికారనుకోండి. వీరిలో 50 ఏళ్ల వయసు నాటితో పోలిస్తే 90 ఏళ్ల వయసులో మెదడు కణజాలం బరువు 150 గ్రాముల తక్కువగా ఉంటుంది. అందుకే నడకను శారీరక, మానసిక ఆరోగ్యానికి సూచికగా భావిస్తుంటారు. ఈ విషయం అధ్యయనాల్లోనూ బయటపడింది.

నాడీ క్షీణత సమస్యలతో: నడక వేగం తగ్గటం, సాఫీగా నడవకపోవటం పార్కిన్సన్స్ వంటి నాడీ క్షీణత సమస్యలకు తొలిదశ సంకేతమని చెప్పుకోవచ్చు. పార్కిన్సన్స్‌లో మెదడు నుంచి ఎముకలకు అంటుకొనే కండరాలకు సంకేతాలు అందటం అస్తవ్యస్తమవుతాయి. దీంతో నడిచే తీరు నెమ్మదిస్తుంది. ఒక తీరుగా నడక సాగదు. తడబడటం ఎక్కువవుతుంది. పార్కిన్సన్స్ తొలిదశలో ఇలాంటి లక్షణాలు సూక్ష్మంగా కనిపిస్తుంటాయి. నాడులు క్షీణించటం వల్ల అంగల మధ్య దూరమూ తగ్గుతుంది. ఒకో అంగ వేయటానికి ఎక్కువ సమయమూ పడుతుంది.

పాదం ముందుకు వాలటంతో: కాలు ముందు భాగాన మోకాలు నుంచి మడమ వరకూ ఉండే కండరాలు పాదాన్ని పైకి లాగి ఉంచుతాయి. దీని మూలంగానే మనం ముందుకు అడుగులు వేస్తున్నప్పుడు పాదం పైకి లేస్తుంది. కానీ కొందరిలో పాదం ముందుకు వంగిపోతుంటుంది (ఫుట్ డ్రాప్). దీంతో వేళ్లు నేలకు తాకి, కింద పడుతుంటారు. మధుమేహం మూలంగా నాడులు దెబ్బతిన్నవారిలో దీన్ని చూస్తుంటాం. కాలు మీద కాలు వేసి కూర్చోవటం లేదా ఎక్కువసేపు కొన్నిరకాల యోగాసనాలు వేయటమూ కారణం కావొచ్చు.

రక్తనాళాలు కుంచించటంతో: కొందరికి నడుస్తున్నప్పుడు పిరుదు కండరాల్లో నొప్పి మొదలై, అది కాలి వెనక నుంచి కిందికి పాకుతుంటుంది. పిక్క వరకూ నొప్పి విస్తరించొచ్చు. నడవటం ఆపేస్తే నొప్పీ తగ్గుతుంది. దీనికి మూలం కాళ్లలో రక్తనాళాల లోపలి మార్గం సన్నబడటం. నడిచినప్పుడు నొప్పి పుట్టటం లేదా ఆగినప్పుడు నొప్పి తగ్గటాన్ని క్లాడికేషన్ అంటారు. రక్తనాళాల లోపలి మార్గం కుంచించుకుపోయినప్పుడు కాళ్లకు రక్త సరఫరా తగ్గుతుంది. నడుస్తున్నప్పుడు కాలి కండరాలకు ఎక్కువ ఆక్సిజన్ కావాలి. తగినంత రక్తం సరఫరా కాకపోతే ఆక్సిజన్ అంతగా అందదు. కండరాల్లో ఆక్సిజన్ లేకపోవటంతో లాక్టిక్ ఆమ్లం విడుదలవుతుంది. ఇది కండరాలు పట్టేసిన భావన కలిగిస్తుంది. నడక ఆపేసినప్పుడు కండరాలకు అంత ఆక్సిజన్ అవసరముండదు కాబట్టి నొప్పీ తగ్గుతుంది. పొగ తాగటం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, మధుమేహం, కుటుంబంలో ఎవరికైనా రక్తనాళాల సమస్యలు ఉండటం వంటివి కాలి రక్తనాళాల లోపలి మార్గం కుచించటానికి కారణమవుతుంటాయి.

విటమిన్ల లోపంతో: విటమిన్ బి12 లోపంతోనూ నడుస్తున్నప్పుడు తడబడొచ్చు. పెద్దవారిలో బి12 లోపం లక్షణాలు బయట పడటానికి నెలలు, సంవత్సరాలు పట్టొచ్చు.

# వయసుతో ఢీ

వృద్ధాప్యంలో జీవక్రియల వేగం (మెటబాలిజమ్) నెమ్మదిస్తుంది. మరోవైపు శారీరక శ్రమ చేయటమూ తగ్గుతుంది. ఫలితంగా కండర మోతాదు క్షీణిస్తుంది. కాబట్టి పోషణ విషయంలో జాగ్రత్త అవసరం. క్యాల్షియం, విటమిన్ డి మీద ప్రత్యేక దృష్టి అవసరం. ఇవి కండరాలు, గుండె, హార్మోన్లు సక్రమంగా పనిచేయటానికి తోడ్పడతాయి. ఎముకలు బలంగా ఉండటానికీ దోహదం చేస్తాయి. వయసు మీద పడుతున్నకొద్దీ విటమిన్ డితో కూడిన పదార్థాలు తినటం తగ్గుతుంది. ఆరు బయట ఎండకు వెళ్లటమూ తక్కువే. పైగా 65 ఏళ్లు పైబడ్డాక చర్మంలో విటమిన్ డిని తయారుచేసుకునే సామర్థ్యమూ పడిపోతుంది. కాబట్టి ఇంకాస్త ఎక్కువ విటమిన్ డి అవసరం. 70 ఏళ్ల వయసులో మగవారికి రోజుకు 1,000 ఐయూ నుంచి 1,200 ఐయూ కావాలి. అదే మహిళలకైతే 50 ఏళ్ల వయసు నుంచే ఈ అధిక మోతాదులు అవసరం.



**ఆరు బయట ఎండకు వెళ్లటమూ తక్కువే. పైగా 65 ఏళ్లు పైబడ్డాక చర్మంలో విటమిన్ డిని తయారుచేసుకునే సామర్థ్యమూ పడిపోతుంది. కాబట్టి ఇంకాస్త ఎక్కువ విటమిన్ డి అవసరం.**

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy